సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER
Read / Share / Follow
www.leaderepaper.com
www.facebook.com
/leaderramanamurthy/
మంగళవారం • 6 ఫిబ్రవరి 2018 । సంపుటి : 20 సంచిక : 190 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad



ఎన్నారై బంధం ఎన్నాళ్లు ?

• పెటాకులవుతున్న విదేశీ పెళ్లిళ్లు • భర్త వేధిస్తున్నాడంటూ ఫిర్యాదులు
• సగటున రోజుకి మూడు కంటే ఎక్కువ ఫిర్యాదులు
• పెద్దవాళ్లకి దూరంగా.. అపార్థాలకు దగ్గరగా



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: మనదేశంలో ఆడపిల్లలకి పెళ్ళి సంబంధాలు వెతికే తల్లిదండ్రులు పెళ్ళికొడుకు ఉద్యోగం, ఆస్తి, వంటి అంశాలకు ఇచ్చే ప్రాధాన్యత మిగిలిన వాటికి ఇవ్వడం లేదు.అదే ఆడ పిల్లల పాలిట శాపంగా మారుతోంది. ఓ సంబంధం మంచిదని చెప్పాలంటే మంచి ఉద్యోగం, లక్షల్లో సంపాదన, ఇంకా వీలైతే వారసత్వంగా వచ్చిన అస్తి వీటినే ప్రాతిపదికగా తీసుకుంటున్నారు. ఇంకొంచెం లోతుగా ఆలోచించేవారు అబ్బాయికి దురలవాట్లు లేకపోడాన్ని కూడా పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఈ కాలం అమ్మాయిలు కూడా సమాజంలో గొప్ప పొజిషన్‌లో ఉండడాన్ని ఎక్కువగా కోరుకుంటున్నారు. వీటితో పాటుగా ఈ కాలం అమ్మాయిలకు విదేశీ మోజు ఎక్కువగా ఉంటోంది. విదేశాల్లో ఉద్యోగాలు చేస్తూ, డాలర్లు సంపాదిస్తున్న ఎన్నారై సంబంధాల పట్ల నేటి యువతులు ఆసక్తి చూపుతున్నారు. తల్లిదండ్రులు కూడా ఇటువంటి సంబంధాలే చూస్తూ తమ కుమార్తెలకు గొప్ప సంబంధాలు చేసి విదేశాలకు పంపించి, అక్కడ వాళ్ళ భోగాన్ని చూసి ఆనందించాలనే చూస్తున్నారు.

పెళ్ళయ్యాక సమస్యలు మొదలు:
ఇంతవరకు బాగానే ఉన్నా, అక్కడకు వెళ్ళాక పరిస్థితులు వేరేగా ఉంటున్నాయి. భార్యాభర్తల మధ్య మిగతా 2లో ▶

హోదా కోసం పోరాటం..



సవతి ప్రేమను సహించం
ఏపీకి ఇచ్చిన హామీలు నెరవేర్చాల్సిందే
ఏయూ వద్ద ఆందోళనలో చెలసాని

ఏయూ, న్యూస్‌లీడర్: ఆంధ్ర ప్రదేశ్ విభజన హామీలను కేంద్రం పెడచెవిన పెట్టిందని ఆంధ్రుల హక్కుల ఆత్మగౌరవ పోరాట సమితి సభ్యులు చెలసాని శ్రీనివాస్ అన్నారు. ఆయన నేడు ఆంధ్రయూనివర్సిటి లోని గ్రంధాలయ ప్రాంగణంలో విద్యార్ధులు,సామాజిక కార్యకర్తలతో ఆయన విభజన హామిలకై పోరాట స్ఫూర్తి రిలే కార్యక్రమాన్నిచేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ పోలవరం నిధుల విషయాన్ని బడ్జెట్ లో ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. నవ్యాంధ్ర రాజధాని నిర్మాణానికి నిధులు, ద్రవ్య లోటు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు, రైల్వే జోన్ ప్రకటన.. ఇలా పలు హామీలపై బడ్జెట్ సాయాన్ని ఆశించినా.. ఫలితం దక్కలేదన్నారు. బడ్జెట్ లో రాష్టానికి అన్యాయం జరుగుతున్నా రాష్ట్ర మంత్రులు, పార్టమెంట్ సభ్యులకు ఏమాత్రం దిగులేదన్నారు. ప్రధానమంత్రి తిరుపతి, గుంటూరు పర్యటనలో రాష్టానికి అన్ని విధాలుగా సహాయపడతామని ఆంధ్ర ప్రజలను నట్టేట ముంచారన్నారు. కర్ణాటకలోని ముందస్తు ఎన్నికలను దృష్టిల్లో పెట్టుకుని వారికి భారిగా నిధులు సమకూర్చంపై నిప్పులు చెరిగారు. వ్యాపార నగరాలైన బాంబే,అహ్మదాబాద్ వంటి నగరాలను మాత్రమే బి.జె.పి దృష్టిలో ఉన్నాయన్నారు. దక్షిణాది రాష్టాలపై వారిది సవతి తల్లి ప్రేమ వంటిదన్నారు. త్వరలో వారు చేపట్టబోవు డిల్లీ లో చలో జంతర్ మంతర్ కు విద్యార్ధులు భారిగా తరలిరావాలని విద్యార్ధులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా భాస్కర్,మోహన్, ఆనందరావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

మళ్లీ రూ.80 దాటిన పెట్రోల్



న్యూఢిల్లీ : పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డుల మోత మోగిస్తూనే ఉన్నాయి. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి గరిష్ట స్థాయిల్లో ఈ ధరలు సోమవారం నమోదయ్యాయి. సోమవారం లీటరు పెట్రోల్ ధర 15 పైసలు, లీటరు డీజిల్ ధర 7 పైసలు పెరిగింది. దీంతో ముంబైలో మరోసారి రూ.80 మార్కును పెట్రోల్ ధర అధిగమించి, రూ.81.17గా నమోదవుతోంది. డీజిల్ రూ.68.30గా ఉంది. ముంబైలో స్థానిక పన్ను లేదా వ్యాట్ రేట్లు అత్యధికంగా ఉండటంతో, అక్కడ ధరలు మోత మోగుతున్నాయి. ఇక ఢిల్లీలో 2014 మార్చి నుంచి అత్యంత గరిష్ట స్థాయిల్లోకి పెట్రోల్ ధర ఎగిసింది. లీటరు పెట్రోల్ ధర ఢిల్లీలో రూ.73.31గా, డీజిల్ ధర రూ.64.14గా రికార్డయ్యాయి. డిసెంబర్ మధ్య నుంచి లీటరు పెట్రోల్ ధర కనీసం రూ.4, డీజిల్ ధర రూ.5.77 మేర పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలు భారీగా పెరుగుతుండటంతో, ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ బడ్జెట్‌లో వీటిపై రెండు రూపాయల ఎక్సైజ్ డ్యూటీ తగ్గించారు. కానీ స్థానిక పన్నుల్లో ఎలాంటి మార్పు లేకపోవడంతో, ధరలు పైకి ఎగుస్తూనే ఉన్నాయి. రెండు రూపాయల మేర ఎక్సైజ్ డ్యూటీని తగ్గించిన ప్రభుత్వం, కొత్తగా పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు 8 రూపాయల రోడ్డు, మౌలిక సదుపాయాల సెస్‌ను విధిస్తున్నట్టు తెలిపింది. మరోవైపు దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైన అంతర్జాతీయ ఆయిల్ ధరలు ప్రస్తుతం తగ్గుతున్నాయి. కానీ దేశీయంగా మాత్రం ఆ ప్రభావం కనుబడుట లేదు.

మాటలే...చేతల్లేవ్

• జిల్లాలో నిస్తేజంగా వైసీపీ • ప్రెస్‌మీట్‌లతోనే సరి... సమస్యలపై లేని గురి
• విజయనగరాన్ని వెంటాడుతున్న శాపం

విజయనగరం, న్యూస్‌లీడర్ : సాధారణంగా అధికారంలో ఉన్న ప్రభుత్వం జిల్లాను అభివృద్ధి చేయడంలో విఫలమైతే ప్రతిపక్షాలు ఏమి చేయాలి? ప్రభుత్వాన్ని నిలదీయాలి, దీంతో పాటు ప్రజల పక్షాన పోరాటాలు చేయాలి కానీ విజయనగరం జిల్లాలో మాత్రం ప్రధాన ప్రతిపక్షం ప్రెస్‌మీట్‌లకే పరిమితమౌతుందన్న విమర్శలను మూటగట్టు కుంటోంది. ప్రజల పక్షాన పోరాటం చేసి బలోపేతం కావాల్సిన వైఎస్ఆర్ సీపీ కేవలం సమావేశాలతోనే సరిపెడుతూ సమస్యల సాధనపై దృష్టి సారించలేకపోతోంది. మండలస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు నాయకుల సంఖ్యకు కొదవ లేనప్పటికీ సమస్యలపై పోరాడే వారే కరువయ్యారు. రాష్ట్ర పార్టీ నుండి వైఎస్సార్ సీపీకి వస్తున్న ఆదేశాల ప్రకారం.. ఇక్కడ కార్యక్రమాలు జరుగుతున్నాయి తప్ప ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టే నేతలే కరువయ్యారు. మీడియాను, మిగతా 2లో ▶

ఏపీకి న్యాయం చేయాల్సిందే

పార్లమెంటు బయటా.. లోపలా ఆందోళనలు



ఢిల్లీ: కేంద్రం బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై సోమవారం పార్లమెంటు బయటా.. లోపలా ఆందోళనలు కొనసాగాయి. విభజన చట్టం ప్రకారం తమ రాష్ట్రానికి దక్కాల్సిన హామీలు, ప్రయోజనాలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ తెలుగుదేశం ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద ఆందోళన చేపట్టారు. ప్లకార్డులు చేతబట్టి 'మాకు న్యాయం చేయండి.. ప్రధాని దీనిపై స్పందించాలి' అంటూ నినాదాలు చేశారు. ఈ ఆందోళనలో తోట నరసింహం, టీజీ వెంకటేశ్, శివప్రసాద్, రామ్మోహన్‌నాయుడు, నిమ్మల కిష్టప్ప, గల్లా జయదేవ్ సహా తెదేపా మిగతా 2లో ▶

గీతం ఖాతాలో అప్పుడు ప్రాణం... ఇప్పుడు చెయ్యి

- విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న యజమాన్యం
- అడుగడుగునా నిర్లక్ష్యం
- నష్టం జరిగాక కూడా బాధ్యతారాహిత్యం
- అప్పుడు రిషిని చంపేశారు.. ఇప్పుడు శివ చెయ్యిపోయేలా చేశారు
- గీతం ఆస్పత్రి ముందు పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గీతం యాజమాన్యానికి విద్యార్థుల జీవితాలతో ఆటలాడడం అలవాటుగా మారిపోయింది. గత కొద్ది రోజుల క్రితం తీవ్రమైన మందలింపు, నిర్లక్ష్యం కారణంగా గీతం వర్సిటీ రిషి అనే విద్యార్థి జీవితాన్ని పొట్టన పెట్టుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా గీతం ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం ఒక విద్యార్థి చెయ్యి పోగొట్టుకునేలా చేసింది. ఇలా నష్టపోయిన విద్యార్థుల తల్లిదండ్రులు,బంధువులు వర్సిటీ ముందు ధర్నా చేయడం తప్పితే అటు నుంచి మాత్రం ఎప్పుడూ సానుకూల స్పందన లభించడం లేదు. తమకు జరిగిన అన్యాయానికి తగిన న్యాయం జరుగుతుందనే భరోసా కనిపించడం లేదు. తాజా ఘటనకు సంబంధించిన వివరాలు పరిశీలిస్తే నగరానికి చెందిన పలమశెట్టి శివ వరప్రసాద్ పెదనరవలోని బెహరా పాలిటెక్నిక్ కాలేజిలో మూడో సంవత్సరం చదువుతున్నాడు.అయితే విద్యాభ్యాసనకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో వాటిని అధిగమించేందుకు నిత్యం స్కూలు పిల్లలను ఆటోలో తీసుకెళ్లి తీసుకొస్తూ డబ్బు సంపాదిస్తుంటాడు. ఈ క్రమంలోనే గత నెల 29వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు ఆటోలో వెళ్తుండగా కుక్క అడ్డురావడంతో సడన్‌బ్రేక్ వేసి ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు శివ ప్రసాద్‌ను సమీపంలో ఉన్న గీతం ఆస్పత్రిలో చేర్పించారు. రెండు రోజుల పాటు నానా పరీక్షలు చేసి ఏదో వైద్యం అందించిన గీతం వైద్యులు పరిస్థితి విషయమించిందని వేరే ఆస్పత్రికి తీసుకెళ్లిపోవాలని చెబుతూ 31వ తేదీన డిస్చార్జి చేశారు. దాంతో శివ బంధువులు అతడిని కేజీహెచ్‌కు మిగతా 2లో ▶

జగమే మాయ!



సార్ అన్ని సార్లు ఢిల్లీ వెళ్లి ఒక్కసారి గట్టిగా గళం విప్పింది లేదు.. మనల్ని రెచ్చిపోమంటున్నారు..!

ఉక్కు పీఠంపై సిటు ?

పోలింగ్ సరళి దృష్ట్యా అంతటా అవే అంచనాలు

ఊహలకు బలాన్నిస్తున్న ఇంటక్‌పై వ్యతిరేకత



గాజువాక, న్యూస్‌లీడర్ : ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు కార్మిక సంఘం గుర్తింపు కోసం నిర్వహిస్తున్న ఎన్నికల్లో సిటు విజయం వైపు దూసుకు పోతుంది. గత ఎన్నికల్లో ఎఐటి యుసితో కలిసి పోటీకి దిగిన సిటు ఈ ఎన్నికల్లో ఎఐటియుసితో విజయ ధీమాతో తలపడతోంది. నిన్నటి వరకూ గుర్తింపులో ఉన్న ఇంటక్ హెచ్ఆర్ఎ, పెన్షన్ సాధనలో కార్మిక వ్యతిరేకతను మూటగటుట్టకొంది. దీంతో సిటు విజయావకాశాలు పెరిగాయి. మెండుగా ఉండటంతో దూసుకు పోతుంది. పోలింగ్ ప్రక్రియం సోమవారం ఉదయం 5గంటల నుంచి ప్రారంభమైంది. అయితే పోలింగ్ సరళి పరిశీలిస్తే సిటుకే విజయావకాశాలు ప్రస్ఫుటంగా కన్పిస్తున్నాయంటున్నారు. నిన్న మొన్నటి వరకూ గెలుపు ధీమాతో ఉన్న ఇంటక్ ఎందుకనో కొంత వెనుకబాటును ప్రదర్శిస్తుందంటున్నారు. కార్మిక సంఘం ఎన్నికల్లో అత్యధికంగా ఖర్చుచేసిన జాబితాలో ఇంటక్ ముందున్నప్పటకీ విజయ పథంలో కొంత మందకొడిగా నడుస్తున్నట్టు చెబుతున్నారు. సిటు విజయపథంలో దూసుకు పోతుండటాన్ని జీర్ణించు కోలేని ఇంటక్ కులరాజకీయాలను తెరమీదుకు మిగతా 3లో ▶

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

Minimum 1 week | రోజుకి రూ.40/- మాత్రమే Size : 1x3

CONTACT : 92466 21490 / 92982 05388 | 5% GST EXTRA

SELL & BUY
Old & Used Home / Office Furniture, Sofas, Dining / Office Tables, Cots, Alamirah, Racks, TV, Fridge, Fans, Curious... and more on your behalf..
KKM'S TRANSMIT SERVICES
Opp: Sampat Vinayaka Temple, Asilmetta Up Vizag-3.
Ph: 0891-2755866, 2701716
(BY AN EDUCATED SELF EMPLOYED)

లోకేష్ గోల్డ్ లోన్స్
మీ బంగారం బ్యాంక్ / ప్రైవేట్ సంస్థల్లో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటుకు కొనబడును.
7799 22 3300




కావలెను
I.T.I చదివిన ఎలక్ట్రీషియన్స్ కావలెను
సిటీ లిమిట్స్ వారు మాత్రమే సంప్రదించగలరు
0891 2711900
94947 81212

వంటమనిషి & టెలికాలర్స్ కావలెను
ఏ బాధర బంది లేని, ఇంటిలో వుండిపోయి వంట చేయుటకు వంట మనిషి మరియు టెలికాలర్స్ (F) కావలెను.
97035 39999
74165 82345



కావలెను
కూర్మన్నపాలెం, ఎం.వి.పి కాలనీ, పెదగంట్యాడ, గాజువాక ఏరియాలలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీకి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గంటల డ్యూటీ, మరియు లేడీ సెక్యూరిటీ కావలెను.
9441283936, 8522095122



HOUSE FOR SALE
100Sq. Yards.
South East Facing
HB Petrol Bunk Back Side, Marripalem Vsp.
93928 43246
93479 09062

TO-LET
Long Lease On NH-5 Near THAGARAPUVALASA For any Dhaba and Restaurant suitable with 20 Car parkings, Play Space, Rest Rooms
80086 83456
0891-2725187

HOME LOANS
ఆదాయంతో సంబంధం లేకుండా Home/Mortgage/ Business/ Loans (మీ ఆస్తి పై) అతి తక్కువ వడ్డీకి 5 రోజులలో లోను ఇవ్వబడును
SVL HOME LOANS
8886155155

కావలెను
మెడికల్ షాపులో పనిచేయుటకు సేల్స్ బోయ్స్, సేల్స్ గర్ల్స్ కావలెను. అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలవారికి ప్రాధాన్యత.
94419 92345

కావలెను
ఇంటర్ నెట్ / జెరాక్స్ షాపులో పనిచేయుటకు స్టాఫ్(పార్ట్ టైం)కావలెను టైమింగ్స్ 6pm to10pm
SAI SREE INTERNET
Maddilapalem, Visakhapatnam
7036022778, 9247180040

కావలెను
ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు లేడీ ఏజెంట్స్ డోర్ టు డోర్ ఉద్యోగస్తులు, గృహిణులు, డ్వాక్రా మహిళలు, బ్యూటీషియన్స్ కావలెను. జీతం + అలవెన్స్
91773 88289

WANTED
CAR DRIVER above 35 years,
COLECTION ASST
Office Asst with basic Computer Knowledge
Mr.V.N.MURTHY
43-16-12, Uma Nilayam, TSN Colony, VSP
9246621652/42

10th/INTER/DEGREE ONE SITTING ADMISSIONS
ALL DEGREE/DIPLOMA ADMISSIONS IN DISTANCE AND REGULAR MODE AVAILABLE FROM GOVT UNIVERSITIES
TEAMS 9885847768 8121527999



Ph:9849400823

PLOT FOR SALE
పైడి భీమవరం దగ్గర హైవే ఫేసింగ్ అప్రూవ్డ్ లేఅవుట్ 25 ఎకరాల వెంచర్‌లో గేటెడ్ కమ్యూనిటీ గజం రూ.3900/- డైరెక్ట్ రిజిస్ట్రేషన్‌తో అమ్మబడును.
83328 23999

బిజినెస్ ఆఫర్
మేము ముడుకుల నొప్పులకు, వృద్ధాప్యానికి ఎటువంటి నొప్పులకైయినా POWER STRONG OIL & JEL తయారు చేస్తాం. దానికి కంపెనీ ఫ్రాంచైజ్ గాని/ మార్కెటర్స్ గాని/ RMP డాక్టర్స్ గాని/ డిస్ట్రిబ్యూటర్స్ గాని సంప్రదించండి.
70954 26820

వెంటనే కావలెను
ప్రముఖ బ్యాంక్ సెక్టార్‌లో ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటు చేయుటకు ఆధార్ కిట్ మరియు ఆధార్ సూపర్‌వైజర్ సర్టిఫికేట్ కలిగిన ఆపరేటర్స్ జిల్లాలవారిగా విజయనగరం, శ్రీకాకుళం, వైజాగ్ (విశాఖపట్నం) వారు వెంటనే సంప్రదించగలరు.
Contact No:
93988 40690
08654226690
89193 67021

కావలెను
రక్షణ్ బ్రాండ్ మసాల దినుసులు, మసాల పొడులు, కారం, పసుపు, కుంకుమ మొ॥వి రూ॥ 5/-, రూ. 10/-, 25 గ్రా., 50 గ్రా., 100 గ్రా., 200 గ్రా., 500 గ్రా., 1 కేజీ పేకింగ్‌లలో మార్కెటింగ్ చేయకలిగిన అనుభవం గల వారు మరియు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో డిస్ట్రిబ్యూటర్లను నియమించి మార్కెటింగ్ చేయగలిగిన వారు సంప్రదించండి.
What's up Please.
ప్రసాద్- 96401 94777
కుమార్- 99485 45788
విశాఖపట్నం

కావలెను
విక్రాంత్ సెక్యూరిటీ
అచ్యుతాపురం బ్రాండెక్స్ నందు సెక్యూరిటీ గార్డులుగా పనిచేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. అనుభవం మరియు ఇంగ్లీషులో మాట్లాడగలిగిన సూపర్ వైజర్ కావలెను. 8గం॥ డ్యూటీ, యలమంచిలి, పరవాడ, అనకాపల్లి వారికి ప్రాధాన్యత.
91001 03012
86391 77096

కావలెను
పరవాడలో ప్రముఖ ఫార్మా కంపెనీ నందు పనిచేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ (M) వయస్సు : 35 సం॥లోపు వారు కావలెను.
జీతం : 9000/-
PF+ESI+WEEKLY OFF
80966 50333
94941 35502

లక్ష్యరెడ్డి శిక్షణా సంస్థ
ఐఐటి-జెఇఇ-అడ్వాన్స్/మెయిన్స్ & నీట్ లక్ష్యరెడ్డి ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ & బోటనీ & జువాలజీ లందు కంటెంట్ శిక్షణ + ఆన్‌లైన్ ఇంగ్లీష్ + ఆన్‌లైన్ హిందీ + స్పీడ్ మ్యాథ్స్ 75 రోజులు, 700 గంటల ప్రాక్టికల్ ట్రైనింగ్ (హైదరాబాద్) బలరాం
94402 79283
98855 26890

Harika కారం పొడులు
కరివేపాకు కారం, ఇడ్లీ కారం, కాకరకాయ కారం అవిశల కారం నల్లకారం, కూరకారం, వెల్లుల్లి కారం, మునగాకు కారం etc
Kasyap, Vijetha Super Marketsలలో లభించును.
INTERESTED BUSINESS PEOPLE PLEASE CONTACT
92465 35111

BUY & SELL
Old House Hold/ Office/Shop/Hotel/ Furniture
{T.V., FANS, Zym Exercise Cycles, SOFAs, Cots Alamaras, Tabels & Chairs Frig.}
MASETTY & CO.
AUCTIONERS
Nehru Bazar, Dwarakanagar, Visakhapatnam -16.
Ph: 2798616, 2563759

FOR SALE
మారుతి ఆల్టో 2007 మోడల్ 70,000 కి.మీ సింగిల్ హేండ్ పై నడిచిన బ్లాక్ కలర్ కారు, మంచి రన్నింగ్ కండిషన్‌లో అమ్మకమునకు కలదు.
బ్రాండెడ్ సోఫాసెట్ (3 పీసెస్) అమ్మకమునకు కలదు.
98484 56997

K. MANI KIRAN
MS-OFFICE+DTP RS.1500/-
MS-OFFICE RS. 750/-
C LANGUAGE RS.1250/-
CORE JAVA RS. 999/-
J2EE+CORE RS. 2500/-
WEB DESIGNING RS. 1200/-
WEB DEV+ DESIGN RS. 2000/-
HARDWARE RS. 999/-
IEEE PROJECTS STARTS FROM RS. 1500/-
90000 66689
94919 83555

వెంటనే కావలెను
ఎటువంటి బాదరబంది లేనివారు సీతమ్మధార ఏరియా లోని ఇంట్లో వుండి వంట చేసి ఇల్లు చూసుకొనుటకు వంటమనిషి కావలెను
98663 19393

కావలెను
SPR PROJECTS నందు వైజాగ్, విజయనగరం, శ్రీకాకుళం ఏరియాల్లో ఫుల్ / పార్ట్‌టైమ్ పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ సేల్స్ మేనేజర్స్ కావలెను.
నిరుద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఇన్సూరెన్స్, చిట్‌ఫండ్ కంపెనీల ఏజెంట్లకు, గృహిణులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆకర్షణీయమైన ఇన్సెంటివ్, మరియు అలవెన్సులు ఇవ్వబడును.
95426 02288
98853 17228


BUILDING FOR SALE
250 Sq.Yds.
4 Portions
BUILDING FOR SALE
at D.No. 57-7-16/2 Gokul Nagar, Opp. Parameswari Theatre, Kancharapalem, Visakhapatnam-08.
Cont : G. Srinivasarao
House Owner
98482 12904

ఎన్నాళ్లీ సమస్యలు
ఎన్నాళ్లీ సమస్యలు డబ్బు, మనశ్శాంతి, సౌఖ్యం, ఆరోగ్యం అన్నీ చిక్కులే.. అని విసుగుపోయారా! సత్వర పరిష్కారం కోసం సంప్రదించండి..
శ్రీ రుద్రా జ్యోతిష్యాలయం
అక్కయ్యపాలెం, విశాఖ-16
98481 84660

శివరాత్రి యాత్రలు

10-2-18 : 15 రోజులు	9 జ్యోతిర్లింగాలు టిక్కెట్టు : రూ.18,500
10-2-18 : 9 రోజులు	9 దక్షిణ శక్తిపీఠాలు టిక్కెట్టు : రూ.12,500
10-2-18 : 9 రోజులు	కాశీ, గయ, ప్రయాగ, టిక్కెట్టు : రూ.9,500
28-3-18 : 10 రోజులు	నేపాల్, ముక్తినాథ్, టిక్కెట్టు : రూ.23,500
5-5-18 : 18 రోజులు	టిక్కెట్టు : రూ.22,500 బదరీ, కేదార్, గంగోత్రి, యమునోత్రి.
11-5-18 : 12 రోజులు	బదరీ, కేదార్, నైనితాల్

త్వరలో అమర్‌నాథ్, సింగపూర్, మలేషియా యాత్ర


ఏ యాత్రకైనా మమ్మలను సంప్రదించండి
కొణితాల నూకేశ్వరరావు
అయ్యప్ప టూర్స్ & ట్రావెల్స్
93931 29281
98480 11028

ఏపీకి న్యాయం చేయాల్సిందే

(మొదటిపేజీ తరువాయి)

ఎంపీలందరూ పాల్గొన్నారు. విభజనతో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌లో అరకొర నిధులతో అభివృద్ధి సాధ్యపడదని.. అందుచేత కేంద్రం విరివిగా నిధులిచ్చి ఆదుకోవాలని ఎంపీలు కోరారు. విభజన హామీలు నెరవేర్చకపోతారా అని చూస్తుంటే.. నాలుగేళ్లుగా నిరాశే ఎదురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై పార్లమెంటు బయటా లోపలా తెలిసేలా నిరసన చేపట్టాలని తెదేపా అధినేత చంద్రబాబు పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. దిల్లీలో ఉన్న ఎంపీలతో ఆయన అమరావతి నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. 'రాష్ట్రానికి రావాల్సినవన్నీ సాధించుకునే విషయంలో రాజీలేదు. ఇస్తామన్నవి ఇవ్వడం లేదు, బడ్జెట్‌లోనూ పొందుపరచడం లేదు. నిధుల కేటాయింపు పూర్తిగా ఉండట్లేదు. ఇవన్నీ పార్లమెంటు, కేంద్రం దృష్టికి తీసుకెళ్లండి' అని ఎంపీలకు సూచించారు. అన్ని హామీలు నెరవేర్చేవరకు పోరాటాన్ని కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు. మనకు రాష్ట్ర ప్రయోజనాలే ముఖ్యమని తెలిసేలా చేయాలని సూచించారు. విభజన చట్టంలో పేర్కొన్న హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ సభ్యులు రాజ్యసభలో ఆందోళన చేపట్టారు. కేవీపీ రామచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎంపీలు వెల్‌లోకి వెళ్లి నినాదాలు చేశారు. సభ కార్యకలాపాలకు అడ్డుతగలొద్దని, సభ నిర్వహణకు సహకరించాలని రాజ్యసభ ఛైర్మన్ వెంకయ్యనాయుడు కాంగ్రెస్ సభ్యులను కోరినా ఫలితం లేకపోయింది.

ఎన్నారై బంధం ఎన్నాళ్లు ?

(మొదటిపేజీ తరువాయి)

పెళ్ళినాటి సత్సంబంధాలు కొనసాగడంలేదు. పెళ్ళయిన కొన్ని నెలలకే ఇరువురి మధ్య మనస్పర్థలు ఏర్పడుతున్నాయి. వివిధ కారణాలతో ఒకరిపట్ల ఒకరికి ప్రేమ, అభిమానాలు సన్నగిల్లుతున్నాయి. తల్లిదండ్రులతో ఉంటే ఇద్దరి ప్రవర్తనను గమనించి హితంచెప్పే అవకాశం ఉంటుంది. కాని వాళ్ళు ఎక్కడో దూరంగా ఉండడంతో సర్దిచెప్పే వారుకూడా లేని పరిస్థితి. దీంతో అంతకంతకు ఇద్దరి మధ్యా అంతరాలు పెరిగిపోతున్నాయి. ఒకరి పట్ల ఒకరికి ద్వేషం, అయిష్టం పెరుగుతూ చివరికి ఒకరోజు కలిసి ఉండలేని స్థితికి దారితీస్తోంది. ఇటీవల కాలంలో భర్త తనను హింసిస్తున్నాడని, ఎలాగైనా తిరిగి వెనక్కి వచ్చేలా చేయమని కోరుతూ భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు విదేశాల్లో ఉంటున్న భారతీయ మహిళల నుంచి అనేక అభ్యర్థనలు వస్తున్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మనదేశంలో ఈ తరహా ఫిర్యాదులు పంజాబ్, ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాలనుంచి ఎక్కువగా వస్తున్నట్టు తెలుస్తోంది. 2015 సంవత్సరం నుండి గత సంవత్సరం నవంబరు వరకు 3 వేల 3 వందల ఫిర్యాదులు అందాయంటే బాధితుల సంఖ్య ఎంత ఎక్కువగా ఉందో వెల్లడవుతోంది. ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల నుంచి వరకట్నం కోసం హింసించిన సంఘటనలకు సంబంధించి ఫిర్యాదులు కూడా అందుతున్నాయి. ఇటువంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 2007 లో ఒక పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ప్రకారం విదేశాలలో ఉంటూ హింసకు, అనాదరణకు గురౌతున్న భారతీయ మహిళలకు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆర్థికంగా, న్యాయపరంగా సహాయ సహకారాలను అందిస్తుంది. దీనిద్వారా నిస్సహాయ స్థితిలో ఉన్న బాధితులకు ఆసరా దొరుకుతుంది.

భవిష్యత్తు ప్రశ్నార్థకమే: అయితే వీటివల్ల బాధిత మహిళలకు కొంత ఉపశమనం దొరుకుతుంది కాని వారి జీవితాలు మాత్రం మునుపటి వైభవాన్ని తిరిగి పొందలేవు. నమ్ముకుని వచ్చిన భర్త ఆదరించక, కన్నవాళ్ళు దగ్గరలేక, ఏంచేయాలో తెలియని స్థితిలోంచి బయట పడడం వరకు సహాయం అందుతుందే కాని భవిష్యత్తుకు భరోసా ఏమిటో అంతుబట్టదు. తన జీవితం, పిల్లలు ఉంటే వారికి ఆదరణ ఇవన్నీ ప్రశ్నార్థకాలే. వీటన్నిటికీ కారణాలు వెతుక్కుంట వెనక్కి వెళితే చాలా వరకు స్వయంకృత అపరాధాలు బయటపడతాయి. అందరి విషయం లోను అని చెప్పలేకపోయినా చాలా మంది విషయంలో కొన్ని పొరపాట్లు తరువాతి కాలంలో తీవ్ర పరిణామాలకు దారితీస్తాయి.

ఆదినుంచే జాగ్రత్త పడాలి: సంబంధాలు చూసేపట్టప్పుడు అబ్బాయి ఎంత గొప్పవాడో ఎంత సంపాదిస్తున్నాడో చూస్తాం కాని అతని మానసిక స్థితి ఎటువంటిదో తెలుసుకొనే ప్రయత్నం చాలా మంది చేయరు. ఇలా చేయకపోవడానికి వివిధ కారణాలు ఉంటాయి. దీంతో మనం చూసినప్పటికీ ఆ తరువాతకి పరిస్థితుల్లో చాలా మార్పులు వస్తాయి. మరో ముఖ్య విషయం ఏమిటంటే అబ్బాయి మంచివాడని పెళ్ళి చేస్తాం కాని మన అమ్మాయి ఎంతవరకు కరెక్టో ఎంతమంది ఆలోచిస్తున్నారు? అన్ని సందర్భాల్లోనూ అబ్బాయిదే తప్పని అనుకోవడానికి వీల్లేదు. భార్యాబాధితుల సంఖ్య కూడా అధికంగానే ఉందనేది నిర్వివాదం. మరో అంశం ఏమిటంటే ఇద్దరూ మంచి వారే అయినా ఈ ఇద్దరి జోడి మంచిది కాకపోవచ్చు. అంటే ఈ ఇద్దరు మంచి వ్యక్తులు మంచి భార్యాభర్తలు అవుతారనే గ్యారంటీ ఏమీలేదని అధ్యయనాలు చెబుతున్నాయి. భార్యాభర్తల మధ్య వివాదాలకు ఇవే ప్రధాన కారణాలు అవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని సంబంధాలు చూడ్డం నేటి కాలంలో అవసరం. మరో విషయం ఏమిటంటే భార్యాభర్తల మధ్య చిన్నచిన్న పొరపొచ్చాలు తలెత్తినప్పుడు తొలిదశలోనే వాటిని నివారించేందుకు చర్యలు తీసుకోవాలి. దీనికోసం కూర్చుని మాట్లాడుకోవడం ఎంతైనా అవసరం. ఎందుకంటే చాలా సమస్యలు పెద్దవి కావడానికి కారణం వాటి గురించి చర్చించుకోకపోవడమే. దీనిని దృష్టిలోపెట్టుకొని సమస్యలు ఏర్పడినప్పుడు భార్యాభర్తలు మాట్లాడుకుంటే అవి ముదరకుండా ఉంటాయి.

అహంకారమే అసలు సమస్య: అన్నిటికంటే అతి ముఖ్యమైనది ఈగో. భార్యాభర్తల మధ్య వివాదాలకు సంబంధించి వంద కేసులు పరిశీలిస్తే 90 కి పైగా కేసులకు వారి వారి ఈగోయే కారణం అవుతోంది. మగాడికి బయట సవాలక్ష సమస్యలు ఉంటాయి - ఆడది సర్దుకుపోవాలి. మొగుడు ఓ మాటంటే పడకూడదా అంటూ మగవారు, నేను భార్యను - పనిమనిషిని కాను - నా సమస్యలు నాకూ ఉన్నాయి, మగాడైనంత మాత్రాన తప్పు చేస్తే చెప్పకూడదా, అతను తప్పు చేస్తే కూడా ఊరుకోవాలా, తప్పు తను చేసినా నేనే సారీ చెప్పాలా అంటూ ఆడవారు అనుకుంటూ పోతే సమస్యలు ఎప్పటికీ సద్దుమణగవు. ఘర్షణ పడే సమయంలో అహంకారాన్ని అదుపులో ఉంచుకోవడం ఇద్దరికీ చాలా అవసరంఎంతపెద్ద సమస్యనైనా శాంతంగా మాట్లాడుకొని పరిష్కరించుకోవాలే కాని వాదోపవాదాలతో సమస్యలు సమసిపోవు. ఆవేశంలో తీసుకున్న నిర్ణయాలు తమతో పాటు తల్లిదండ్రుల, తమ పిల్లల భవిష్యత్తుకి శాపాలుగా మారకూడదని గుర్తుంచుకోవాలి. మొదటి నుంచి ఈ విషయం బాగా అర్థం చేసుకొని మెలిగితే సమస్యలు రావు ఒకవేళ వచ్చినా త్వరలోనే పరిష్కారమవుతాయి.

గీతం ఖాతాలో అప్పుడు ప్రాణం... ఇప్పుడు చెయ్యి

(మొదటిపేజీ తరువాయి)

సమీపంలోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించేందుకు ప్రయత్నించగా పరిస్థితి విషయమంగా ఉన్నందున కేజీహెచ్‌లో చేర్పించాలని చెప్పడంతో అతడిని కేజీహెచ్‌లో చేర్పించారు. పూర్తి స్థాయి పరీక్షలు నిర్వహించిన వైద్యులు అతడి కుడి చేతిని తొలగించాలని చెప్పి, బంధువుల అనుమతితో చెయ్యి తొలగించారు. ఆ తర్వాత బాధిత కుటుంబం కేజీహెచ్‌లో ఆందోళనకు దిగగా అక్కడ ధర్నా చేయడం సమంజసం కాదని వైద్యాధికారులు నచ్చజెప్పడంతో విరమించుకున్నారు. సోమవారం ఉదయం బాధితుడు శివ, అతడి సహ విద్యార్థులు, బంధువులు గీతం ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. గంటల తరబడి వారు ఆందోళన కొనసాగించినా యాజమాన్యం వైపు నుంచి పీసమెత్తు స్పందన లేదు. పైగా భారీగా పోలీసు బలగాలను మోహరించి బాధితులను భయభ్రాంతులకు గురి చేశారు.

రిషి విషయంలో మరీ దారుణం...

కొద్ది రోజుల క్రితం గీతం వర్సిటీ ఇంజనీరింగ్ విద్యార్థి రిషి మరణానంతరం కూడా యాజమాన్యం అత్యంత దారుణంగా వ్యవహరించింది. రిషి మరణం గురించి తెలుసుకుని విశాఖ వచ్చిన అతడి తండ్రిని గీతం సిబ్బంది ఒక హెటల్‌లో నిర్బంధించి ఇబ్బంది పెట్టారు.తర్వాత కూడా అతడిని నోరు మెదపనివ్వలేదు. ఎట్టకేలకు న్యాయం కోసం గీతం వర్సిటీ ముందు ఆందోళనకు దిగగా చర్చల పేరుతో లోనికి తీసుకెళ్లి గంటల తరబడి నిర్బంధించారు. ఆ తర్వాత కూడా రేపు రండి మాట్లాడుకుందాం, యెల్లుండి రండి చర్చించుకుందాం అంటూ కాలయాపన చేశారే తప్ప నేటికీ ఆ సమస్యకు ఒక పరిష్కారం చూపించి రిషి కుటుంబానికి న్యాయం చేయ లేదు. ఇలా ఇష్టానుసారం విద్యార్థుల జీవితాలతో ఆటలాడి, తర్వాత కూడా ఏం పట్టనట్టు వ్యవహరిస్తున్న గీతం యాజమాన్యంపై విమర్శలు ఎగిసి పడుతున్నాయి. తక్షణం గీతం వర్సిటీపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

బిజినెస్ ఆఫర్
నిత్యజీవితంలో మనం వాడే నిత్యావసర వస్తువులు బ్రాండెడ్ ఉదా. టూటుపేస్ట్, కోల్గేట్ పేస్ట్, సంతూర్, రిన్‌సోప్స్, 5 to 30% డిస్కౌంట్ పొందుతూ ప్రతినెలా అధిక ఆదాయాన్ని సంపాదించే అద్భుత బిజినెస్ ప్లాన్. ఆసక్తి గల మిత్రులకు, మహిళలకు మా ఆహ్వానం.
వివరాలకు సంప్రదించండి
95819 87456

TODAY CLASSIFIEDS

కావలెను
INSTANT SAMBAR POWDER డోర్ టు డోర్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను.
వయస్సు : 18 సం॥ - 40సం॥
జీతం : 7000/- to 10,000/-
70361 92719

(మొదటిపేజీ తరువాయి)

సోషల్ మీడియాను విపరీతంగా వాడుకుంటున్న జగన్ పార్టీ నేతలు ప్రజాభిమానాన్ని పొందడంలో మాత్రం విఫలమవుతున్నారనడంలో సందేహమే లేదు. అధికార పార్టీ సరిగ్గా పనిచేయలేకపోవడం విజయనగరం జిల్లాలో వైఎస్సార్ సీపీకి అదృష్టంగానే చెప్పుకోవచ్చు. తెలుగుదేశం నేతలు జిల్లా అభివృద్ధిపై కాకుండా తమ 'అభివృద్ధి'పైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారన్న విషయం పార్టీ అధినేత చంద్రబాబు దృష్టిలో కూడా ఉంది. దీనికి ప్రత్యేకమైన కారణాలు కూడా ఉన్నాయి. పార్టీ సీనియర్ నేత అశోక్ గజపతిరాజు జాతీయ రాజకీయాల్లో తలమునకలై ఉండటం, జిల్లా మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు వైఎస్సార్ సీపీ నుండి రావడం, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు తన ముద్ర కోసం తాపత్రయపడుతున్నారు. దీని వలన అధికారులకు ప్రభుత్వ నేతలంటే లెక్కలేకుండా పోయింది. అందువల్ల వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. బాధకలిగినప్పుడు కలెక్టర్ వివేక్ యాదవ్ గొంతు చించుకోవడం మినహా అధికారుల్లో మాత్రం మార్పు రాలేదు. అధికారుల ముందు ప్రభుత్వ నేతలు చులకన కావడమే దీనికి ప్రధాన కారణం. అయితే ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడంలో కూడా జగన్ పార్టీ నూటికి నూరు శాతం విఫలమవుతోంది. దీనికి ఉదాహరణగా రెండు, మూడు అంశాలను ప్రధానంగా ప్రస్తావించుకోవచ్చు. విజయనగరం జిల్లా

మాటలే...చేతల్లేవ్

వ్యవసాయాధారిత ప్రాంతం. ఇక్కడ సాగునీటి రంగమే ప్రధాన ఆధారం. ఈ రంగాన్ని తెలుగుదేశం పార్టీ పూర్తిగా గాలికి వదిలేసింది. సాక్షాత్తు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు జిల్లాకు వచ్చి పరిస్థితులను చూసి అవాక్కయ్యారు. సాగునీటి రంగాన్ని గాడిలో పెట్టే బాధ్యతను జగన్ పార్టీ తీసుకోలేకపోయింది. పల్లెనిద్ర పేరుతో సమస్యలను గుర్తించడమే తప్ప వాటి పరిష్కారం కోసం ప్రణాళికలను రూపొందించుకోవడంలో ఆ పార్టీ వైఫల్యం స్పష్టమవుతోంది. జిల్లాలో పదివేల కుటుంబాలకు పైగా నాలుగు జూట్‌మిల్లులపై ఆధారపడి కార్మికులు బతికేవారు. అకారణంగా ఈ నాలుగు మిల్లులు మూతపడిపోయాయి. దీనివల్ల కార్మికుల బతుకు లు రోడ్డున పడ్డాయి. కేంద్ర, రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గాల్లో ఈ మిల్లులు ఉన్నాయి. ఈ మిల్లులను మూసివేసిన యాజమాన్యాలు అటు అధికార పక్షం వల్ల భయంలేకుండా, ఇటు ప్రతిపక్షం వలన కూడా భయం లేకపోవడంతో యాజమాన్యాలు దర్జాగా తిరగగలుగుతున్నాయి. ఈ సమస్యపై ప్రతిపక్షంగా వైసీపీ కనీస బాధ్యతను కూడా నిర్వహించలేకపోయిందన్న అపవాదుని మూటగట్టుకుంది. జిల్లాలో అసంఘటిత రంగ కార్మికుల సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయి. పంట రుణమాఫీని ప్రభుత్వం పూర్తిగా అమలు చేయలేకపోయింది. గృహ నిర్మాణం పడకేసింది. ఎన్నికల హామీలు నెరవేరనే లేదు. భోగాపురం విమానాశ్రయానికి ఈ సారి ప్రభుత్వం బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదు. విజయనగరం జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను ప్రోత్సహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గిరిజన విశ్వ విద్యాలయానికి కేవలం పది కోట్లే మంజూరయ్యాయి. ఈ సమస్యలపై పోరాటం చేయాల్సిన బాధ్యత గల ప్రతిపక్ష పార్టీ వైసీపీ ప్రెస్‌మీట్‌లకే పరిమితమవుతోంది. వర్ధంతులు, జయంతుల నిర్వహణపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేకపోవడం విడ్డూరంగా ఉంది. దీనికి తోడు వైసీపీ కేడర్‌లో ఒక విధమైన అభద్రతా భావం కూడా నెలకొని ఉంది. పార్టీ పరంగా ఎంత కష్టపడినప్పటికీ టిక్కెట్లు కేటాయించే సమయానికి మాత్రం బొత్స కుటుంబానిదే పైచేయిగా నిలుస్తున్నందున కష్ట పడితే మాత్రం ప్రయోజనం ఏముందని వైసీపీ నేతలు పెదవి విరుస్తున్నారు. మొత్తం మీద సాధారణ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న కొద్దీ ప్రజలకు చేరువయ్యే అవకాశాలను మెరుగు పర్చుకోవాల్సిన వైసీపీ తన బాధ్యతా రాహిత్యంతో మరోసారి తెలుగుదేశం పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు మార్గం సుగమం చేస్తున్నట్లే చెప్పుకోవచ్చు.

కావలెను
ఎం.వి.పి కోలనీ లో గల ప్రముఖ లేడీస్ హాస్టల్ లో ఉండి పనిచేయుటకు లేడీ వంట మాస్టర్ కావలెను.
ఉచిత వసతి+భోజనం +జీతం
96526 28160
95731 00288

మద్యపానం మానేయడం ఎలా?
బరువు పెరగడానికి / తగ్గడానికి
షుగర్, ఆస్తమా, గ్యాస్, జాయింట్ పెయిన్స్‌కు మందులు
• విశాఖపట్నం : హోటల్ బాబాయ్స్, చావులమదుం జంక్షన్, రైల్వే స్టేషన్ రోడ్, ప్రతినెల 5,19 తేదీలలో
• రాజమండ్రి : మెట్రో లాడ్జ్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 3,17 తేదీల్లో
• కాకినాడ : శ్రీ రామస్వ లాడ్జ్, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రతినెల 4,18 తేదీల్లో

సంచలన వార్తాపత్రిక
లీడర్ విశాఖపట్నం సిటీ
విశాఖపట్నం
మంగళవారం 6-2-2018

దివ్యాంగులకు మెట్రోబస్సుల్లో అనుమతి కల్పించాలి

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నిత్యం విద్యార్థులు, ఉద్యోగస్తులతో రద్దీగా వుండే ఆర్డినరీ సిటీ బస్సుల్లో సామాన్య ప్రయాణికులే ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. దివ్యాంగులు, వృద్ధులు ఎలా ఆర్డినరీ సిటీ బస్సుల్లో ఎలా ప్రయాణించడం కష్టంగా వుందని పలువురు దివ్యాంగులు వాపోతున్నారు. ఈ విషయాన్ని గ్రహించి ఆర్టీసీ యాజమాన్యం దివ్యాంగులకు మెట్రో సిటీ బస్సుల్లో పీహెచ్‌సీ పాస్‌లపై ప్రయాణించేందుకు అవకాశం కల్పించాలని పలువురు దివ్యాంగులు కోరుతున్నారు.

విద్యుత్‌ను పొదుపుగా వాడాలి

ఏపీ విద్యుత్ నియంత్రణమండలి చైర్మన్ భవానీ ప్రసాద్



వివరిస్తున్న సీఎండీ దొర

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: విద్యుత్‌ను పొదుపుగా వాడుకుని కొర తను నివారించడానికి సహకరించాలని ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ భవానీ ప్రసాద్ తెలిపారు. సోమవారం ఏపీఈపీడీసీఎల్ కార్యాలయంలో ప్రజాభి ప్రాయసేకరణ నిర్వహించారు. పలువురి వినతులు అభిప్రా యాలు తెలుసు కున్నారు. తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ ద్వారా డిస్కింల ద్వారా సరఫరా చేసే విద్యుత్ వివరాలు, రాబడి, సౌరవిద్యుత్ తదితర అంశాలను అధికారుల ద్వారా తెలుసుకు న్నారు. ఆర్థి సంవత్సరం 2018-19కి సమర్పించిన వార్షిక ఆదాయ అవస రాలపై విశ్లేషించారు. విద్యుత్ పొదుపు పథకా లను వివరిం చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీఈపీడీ 'సిఎల్ ఆధ్వర్యంలో వున్న అయిదు జిల్లాల్లోని బయో మెట్రిక్ విధానం అమలుచేశామన్నారు. స్మార్ట్ మీటర్ పైలెట్ ప్రాజెక్టు ప్రారంభిం చామన్నారు. నగరమంతా భూగర్భ విద్యుత్ కు చర్యలు తీసుకున్నామన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించుటకు సాంకేతిక పద్ధతిని వినుయోగిస్తు న్నామన్నారు. కేం ద్రప్రభుత్వసహకారంతో ఇప్పటికి 80 40 సౌరవిద్యుత్ వ్యవసాయమోటార్లు విడుదలచేశామన్నారు. నియంత్రణమండలి సభ్యులు పి.రఘు, పి. రాంమోహన్ లు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయసేకరణలో అసమ్మతిసెగలు :
విద్యుత్ విభాగంలో ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విదానాలను వ్యతిరేకిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ సంస్కరణలు వ్యతిరేకించండి. విద్యుత్ చార్జీలు తగ్గించండి అని నినాదాలు చేస్తూ ర్యాలీగా వచ్చి వారి నిరసనను తెలియజేశారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ డిస్కింల ద్వారా వచ్చే ఆదాయానికి అయ్యేఖర్చులకు మధ్య రూ.7893కోట్ల వ్యత్యాసం వుందన్నారు. పీపీఎల్ విదానం వలన విద్యుత్ వాడకపోయినా కనీస చార్జీలు వసూలుచేసే విదానాన్ని రద్దు చేయాలన్నారు. డిస్కింల వలన నష్టాన్ని తగ్గించామని ప్రభుత్వం చెబుతు న్నప్పటికీ మిగులు విద్యుత్ చూపడంలేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బొగ్గు, డీజిల్, పెట్రోల్ వంటి ఇంధన ధరలు తగ్గినప్పటికీ మన రాష్ట్రంలో విద్యుత్ చార్జీలు పెంచడం దారుణమన్నారు. ఈ ర్యాలీలో సీపీఎం నాయకులు పాల్గొన్నా రు.జిల్లావినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ 12013 మిలియన్ యూనిట్ల మిగులు విద్యుత్ వుందని చెబుతూ అధికధరలకు బయటినుంచి విద్యుత్ ను కొనుగోలు చేయడం వెనుక రాజకీయకుట్ర దాగివుం దన్నారు .ఇతర రాష్ట్రాలలో మిగులు విద్యుత్‌ను రూ.2-75 పైసలకు విక్రయిస్తుంటే హిందుజా నుంచి రూ. 3.83పైసలకు కొనడందారుణమన్నారు. విద్యుత్ ఉత్పత్తి వ్యయాలు తగ్గాయని స్వల్పకాలిక ఒప్పందాలు చాలని విద్యుత్ నియంత్ర ణమండలి చెప్పినప్పటికీ పవన విద్యుత్ సంస్థకి ఏకంగా 25సంవత్సరాలు దీర్ఘకాలిక కొనుగోలు ఒప్పందం చేయడం దారుణమన్నారు. ప్రజలు ప్రజాభి ప్రాయ సేకరణలో పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న సిటూ నాయకులు

మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలి

ఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు అప్పారావు



నిర్మాణుష్యంగా వున్న హార్బర్ చేపల మార్కెట్

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: మత్స్యకారులను ఎస్టీ ల్లో చేరుస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చి అధికారం వచ్చిన తరువాత మత్స్యకారులకు మొండిచెయ్యి చూపుతున్నారని తక్షణమే మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చాలనిఏపీ మరపడవల ఆపరేటర్ల సంఘం అధ్యక్షుడు పి.సి. అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మరపడవల ఆపరేటర్ల సంఘం ఆధ్వర్యంలో చేపలరేవులో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారుల ఎస్టీ సాదన సమితి ఆధ్వర్యంలో గత 40రోజులుగా రిలే నిరా హార దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందిచ లేద న్నారు. బంద్ కారణంగా చిరువ్యాపారులు కూడా వర్తకాలు నిలిపి సహకరించడం అభినంద నీయమన్నా రు. ప్రభు త్వం దిగివచ్చి ఇచ్చిన హామీలు నిలబెట్టుకుని మత్స్యకా రులను ఎస్టీల్లో చేర్చేవరకూ వివిదరూపాల్లో నిరసనలు తెలుపుతామన్నారు. ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న తాతారావు

రూ. 200కోట్లు దోచేశారు

- సంక్షేమ శాఖల్లో ఫీజు రాయితీ గోల్‌మాల్
- సిట్‌తో విచారణ జరిపించాలి
- జనజాగరణ సమితి రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర



నిరసన తెలుపుతున్న జనజాగరణ సమితి సభ్యులు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ప్రభుత్వం విద్యార్థులకు ఇస్తున్న ఫీజురీయిం బర్స్‌మెంటు రాయితీలను కార్పొరేట్ కళాశాలలు, సంక్షేమశాఖ డీడీలు కుమ్మక్కై రూ.200కోట్లు తినేశారని జనజాగరణ సమితి రాష్ట్ర కార్యదర్శి నరేంద్ర ఆరోపించారు. సోమవారం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద జనజాగరణ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులంతా ధర్నా నిర్వహించారు.గంటా డౌన్ డౌన్, డీడీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వున్న ప్రధాన కార్పొరేట్ కళాశాలు శ్రీచైతన్య, ఎన్ఆర్ఐ, శ్రీగాయత్రి వంటి కళాశాలల యాజమాన్యాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, సంక్షేశాఖ అధికారులు ఏకమై విద్యార్థుల సొమ్మును దోచేశారన్నారు. ఈ విషయమై సిట్ విచారణ జరిపించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ కాలేజీలలో విద్యార్థి లక్షలు పోసి చదువుకుంటుంటే వారికి వచ్చే రాయితీని గత ఏడు సంవత్సరాలలో రాష్ట్రవ్యాప్తంగా వున్న కాలేజీలు రూ.200కోట్లు విద్యార్థుల సొమ్మెదోచేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వరూప్,అనుదీప్, మూర్తి, అఖిల్, నరేంద్ర, మ దు, రామకృష్ణ ,తేజ, భాస్కర్, జగదీష్, బంగార్రాజు, తదితరుల పాల్గొన్నారు.

ఉబర్ డ్రైవర్లకు న్యాయం చెయ్యాలి

యూనియన్ కార్యదర్శి జగన్




ర్యాలీ చేస్తున్న ఉబర్ డ్రైవర్లు

విశాఖసిటీ,న్యూస్‌లీడర్: ఊబర్ సంస్థ యాజమాన్యం డ్రైవర్లకు చేస్తున్న అన్యాయాన్ని తక్షణమే ఆపేయాలని నిబంధనల ప్రకారం నిర్ణీత ధరలు చెల్లించి తగు న్యాయం చేయాలనివిశాఖ మోటార్ ట్రాన్సుపోర్టు వర్కర్ల యూనియన్ కార్యధర్శి జగన్ డిమాండ్ చేశారు. సోమవారం సిఐటియూ ఆధ్వర్యంలో ఊబర్ వర్కర్లంతా కలిసి యాజమాన్య పోకడలను వ్యతిరేకిస్తూ నగరంలో సరస్వతీపార్కు జంక్షన్ నుంచి జీవీఎంసీ గాంధీ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించి అనంతరం ధర్నా ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో నాలుగువేలమంది ఊబర్‌లో పనిచేస్తున్నా మని నెలకు రూ.60వేలు ఆర్జించేవిదంగా చేస్తామని ఒప్పందపత్రం కుదుర్చుకుని ఇప్పుడు నిబందనలు ఉల్లంఘిస్తున్నారు. లీటర్ రూ.49 వున్నప్పుడు కి.మీకి ఆరు రూపాయిలు చెల్లిస్తూ రూ.80 వరకూ ఇన్‌సెంటివ్‌గా ఇస్తూ,కేవలం బిల్లుపై 15శాతం మాత్రమే కమీషన్ గాతీసుకునేవారన్నారు. ఇప్పుడు డీజిల్ రూ.71లుగా పెరిగాక కూడా లీటర్‌కు ఆరు రూపాయిలు ఇస్తూ ఇన్‌సెంటివ్‌ను రూ.30గా తగ్గించి, కమీషన్ 26శాతం తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే యాజమాన్యం సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో కోటి, మురళి, గణపతి, పాత్రుడుతో పాటు అధిక సంఖ్యలో డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రయోగశాలలే దేశాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానం

ఎన్‌పీటీఐ సంచాలకులు ఆచార్య ఆర్.కె.పాండే



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న పాండే

ఏయూ,న్యూస్‌లీడర్ విద్యా సంస్థల్లో ప్రయోగశాలలే దేశాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానమని ఎన్‌పీటీఐ సంచాలకులు ఆచార్య ఆర్.కె.పాండే అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో ఎలక్ట్రా నిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో 5 రోజుల పాటు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంకు ముఖ్య అతిధిగా ఆయన విచ్చేశారు ఇంజనీరింగ్ కళాశాలలోని డాక్టర్ వైవీఎస్ మూర్తి ఆడిటోరియంలో జరిగిన కార్యక్ర మంలో పాల్గొన్న ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారం భించారు. ఆయన బెనారస్ హిందు విశ్వ విద్యాలయం లోని ఐఐటీ ప్రాంగణంలో సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగా నికి సంచాలకులుగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ దేశ అభివృద్ధి కోసం పవర్ ప్లానింగ్ జరగా లన్నారు. గ్రామీణ ప్రాంతాలకు విద్యుత్ అందించడం కోసం ప్రభుత్వాలు ఒక ప్రణాళిక ఏర్పాటు చేయాల్సి వుందన్నారు. వివిధ దేశాల్లో ఉన్న సిస్టమ్‌ను అనుసరించి మన దేశంలో కూడా పరిశోధన చేయాలని సూచించారు. అభివృద్ధి చెందుతున్న దేశమైన భారతదేశం లాంటి దేశాలలో ప్రతి గ్రామం లో స్మృతి వనం ఏర్పాటు చేయాలన్నారు. అలాగే పరిశోధకులు ప్రతీ గ్రామానికి వెళ్లి ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులను లోతుగా తెలుసుకోవాలన్నారు.అనంతరం డా.బి. ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.రామ్ జి మాట్లాడుతూ చైనా ఎలక్ట్రానిక్స్ తయరీలో ముందుందని అలాంటి దేశాలతో మన దేశ కంపెనీలు ఎంఓయూ ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. ఐఈసీ సంస్థ చైనా దేశంలో స్టాక్ మార్కెట్‌లో లిస్ట్ అయిన ఒక ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థగా పేరుగాంచిందన్నారు. మన దేశంలో ఉన్నత విద్యావంతులు, ఐటీఉద్యోగులు ఇతర దేశాలకు ఉద్యోగరిత్యా వలసలు తరలిపోవడం వలన అభివృద్ధి కుంటు పడుతుందన్నారు.దేశంలో పేరొందిన ప్రముఖ విద్యాసంస్థలైన ఐఐటీ, ఎన్ఐటీ వంటి విద్యాసంస్థల్లో చదివిన 12000 విద్యార్థులు గ్రామ స్థాయిలో ప్రజల స్థితి గతులను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కర్యాక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ప్రసాద్ బాబు, ఎలక్ట్రానిక్స్ విభాగాదిపతి ఆచార్య జి.వి.యస్. కృష్ణారావు, పరిశోధకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

12,16తేదీలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం

ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్



కరపత్రం విడుదల చేస్తున్న కలెక్టర్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నులి పురుగులు రకరకాలుగా మన శరీరాల్లోకి ప్రవేశించి ఆరోగ్య వ్యవస్థకు హాని కల్గిస్తుంటాయని, వ్యక్తిగత పరిశుభ్రత చాలా ముఖ్యమని జిల్లా కలెక్టరు ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో ఆయన జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం ప్రచార కర పత్రాలను విడుదల చేసి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు నులిపురుగుల బారిన పడే అవకాశం ఉన్నందున వారికి 1 సం. నుండి 18 సం.లోపు వయస్సు గల వారికి అల్బెండజోల్ మాత్రలు తగిన మోతాదులో వేయాలని అన్నారు. ఈ మాత్రలు జిల్లాలోని అంగన్ వాడి కేంద్రాలలోను, అన్ని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో, కాలేజీలల్లో ఈ నెల12,16తేదీలోఉచితంగా అందచేస్తామ న్నారు. ఎప్పుడు, ఎలా వేసుకోవాలో అంగన్‌వాడి కార్యకర్తలు, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అధ్యాపకులు తెలియచేయాలన్నారు. జిల్లాలోని శాఖాధిపతులు వారి క్షేత్ర సిబ్బందికి నులిపురుగుల దినాల అవశ్యకతను తెలియజేసి విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రమేష్, జాయింట్ కలెక్టరు -2 డా.సిరి, ఇతర అధికార్లు పాల్గొన్నారు.

ఉక్కు పీఠంపై సిటు ?

(మొదటిపేజీ తరువాయి)

తెస్తుందనే ఆరోపణలు కూడా మధ్యలో వినిపించాయి. సిటు అధ్యక్షునిగా జె అయోధ్యారాం, ప్రధాన కార్యదర్శిగా వైటి దాసులను ఎన్నికల బరిలో నిలిపింది. ఇప్పటివరకూ సిటు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎన్ రామారావును తప్పించడాన్ని సయితం ఇంటక్ రాజకీయం చేసేందుకు యత్నించింది. అలాగే రామారావు సామాజిక వర్గాన్ని తమ వైపు తిప్పుకొనేందుకు చేసిన ప్రయత్నాలను సిటు తిప్పికొట్టింది. సోమవారం నాటి ఓటింగ్ ప్రక్రియలో ఎన్ రామారావుకు అత్యధిక ప్రాధాన్యతివ్వడంతో పాటు ఆయన ఓటింగ్‌ను సిటు ప్రత్యేకంగా పేర్కొంది. అలాగే రామారావు కూడా సిటు విజయావకాశాల పట్ల ధీమాను వ్యక్తం చేయడం ఇంటక్‌కు మింగుడ పడలేదు. రాత్రికి రాత్రి చౌదరి సమాజిక వర్గాన్ని తెరమీదకు తెచ్చి సిటు విజయావకాశాలను దెబ్బతీయాలని తలంచిన ఇంటక్‌కు పెద్ద ఎదురు దెబ్బ తగిలే అవకాశముందంటున్నారు. వైజాగ్ ప్రొఫైల్స్‌తో సంబంధాలు తెరమీదకు తెచ్చి ఇంటక్‌కు సిటు ధీటైన సమాధానమిచ్చింది. ఉక్కు కార్మికులకు మెరుగైన హెచ్ఆర్ఏ సాధిస్తామని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని పక్కనబెట్టి ఎన్నికల ముందు రెండు నెలల కాలంలో హెచ్ఆర్ఏ సాధించినట్లు ప్రకటన వెలువరించారు. అయితే హెచ్ఆర్ఏ అమల్లో కొన్ని షరతలు యాజమాన్యం పెట్టడంతో అధికశాతం కార్మికులు నష్టపోయే పరిస్థితి నెలకొంది. హెచ్ఆర్ఏ ప్రకటన వెలువడిన తర్వాత క్వార్టర్ ఖాళీ చేసే కార్మికునికి హెచ్ఆర్ఏ వర్తించదు. అలాగే క్వార్టర్ తీసుకొనే కార్మికునికి హెచ్ఆర్ఏ మంజూరు కాదు. షరతులతో కూడిన హెచ్ఆర్ఏ ఇంటక్‌కు పెద్ద ఎదురుదెబ్బగా ఈ ఎన్నికల్లో దాపురించనుంది. అలాగే మెరుగైన పెన్షన్ విధానం సాధించామని చెబుతున్న ఇంటక్ అసత్య ప్రకటనలు గుప్పిస్తుందని సిటు పెన్షన్ గుట్టు రట్టు చెసింది. సిటు ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎన్ రామారావు పెన్షన్‌ను ఒక సారి పరిశీలిస్తే ఇంటక్ ప్రకటన ప్రకారం 3400రూపాయల వరకూ పెన్షన్ రావల్సి ఉంది. నిజానికి పెన్షన్ 2780గా నిర్ణయం కావడం కార్మికులను డైలామాలో పడేసింది. కార్మికుల ప్రవేశాన్ని సయితం గేట్‌ల వద్ద నియంత్రించే కాలాన్ని మార్పుచేయడం పెద్ద ఇబ్బందిగా మారింది. ఇంటక్ తన పదవీకాలమంతా కాలయాపన చేసి ఎన్నికల ముందు అరకొర హెచ్ఆర్ఏ ప్రకటన చేయించడం కార్మికులను వంచనకు గురిచేయడమేనంటున్నారు. కార్మికులను వంచనకు గురిచేసి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్న ఇంటక్‌కు ఈ ఎన్నికల్లో కార్మికులు గట్టిగా బుద్ధి చెబుతారంటున్నారు. గంట గుర్తుపై పోటీకి దిగిన సిటు ఏడు యూనియన్‌లతో జతకట్టింది. వివిఎస్ఆయు, హెచ్ఎంఎస్, డివిఆర్ఎస్ఐయు, వివిఎస్ఎంఎస్, డిఐటియు, టిఎన్‌టియుసి, ఎఐటియుసిల ఓటర్లు సయితం సిటు విజయానికి దోహదం చేస్తారంటున్నారు. ఇక తెలుగునాడు శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి బొడ్డు పైడిరాజును సస్పెండ్ చేయడంతో టిఎన్‌టియుసి ఓటర్లు సిటుకు అండగా నిలుస్తారంటున్నారు. టిఎన్‌టియుసి గతంలో ఇంటక్‌తో టిఎన్‌టియుసి జతగట్టడానికి గాజువాక ఎమ్మెల్యే పల్లా దోహదం చేశారంటున్నారు. అయితే ఇప్పుడు ఒంటరిగా పోటీ చేసే అవకాశం లేకున్నా టిఎన్‌టియుసిని బరిలోకి దింపి టిడిపికి చిరకాల రాజకీయ శత్రువుగా ఉంటున్న కాంగ్రెస్ అనుబంధ ఇంటక్‌కు సహకరించడాన్ని తప్పుబడ్తున్నారు. ఎమ్మెల్సీ ఎంవివిఎస్ మూర్తి, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావులు సిటుకు మద్దతుగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. తెలుగునాడు శ్రామిక సంఘం కార్మికులు కట్టగట్టుకొని సిటు విజయానికి ఓటు వేయాలని నిర్ణయానికి రావడంతో సిటు విజయావకాశాలు మరింత మెరుగవుతాయంటున్నారు. ఏది ఏమైనా ఇంటక్‌తో గట్టిగా తలపడ్తూ విజయం వైపు దూసుకు పోతున్న సిటు వైపు ఉక్కు కార్మికులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

ప్రశాంతంగా ఓటింగ్-రాత్రికే ఫలితాలు
విశాఖ ఉక్కు కర్మాగారం కార్మిక సంఘం గుర్తింపు కోసం సోమవారం ఉదయం నుంచి మధ్యాహ్నాం వరకూ నిర్వహించిన ఓటింగ్‌లో 11,542మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సాయంత్రం ఆరు గంటల నుంచి ఓట్లు లెక్కింపు ప్రక్రియ ప్రారంభమై సోమవారం రాత్రికే ఫలితాలు వెలువడనున్నాయి. సిటు పూర్వపు ప్రధాన కార్యదర్శి ఎన్ రామారావు తన ఓటుహక్కును సిటు నేతలతో కలిసి వినియోగించు కున్నారు. ఎన్నికల ప్రచారం సాధారణ ఎన్నికలను తలదన్నే రీతులో సాగినప్పటికీ ప్రశాంతంగా ఓటింగ్ ప్రక్రియ ముగిసింది. కాగా, పోలింగ్ జరిగే ఉక్కునగరం కేంద్రాల వద్ద 144వ సెక్షన్ విధించారు. పోలింగ్ కేంద్రాలకు దూరంగా కార్మికులు కోలాహలం కన్పించినప్పటికీ ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయి. ఉదయం కొద్దిగా మందకొడిగా ప్రారంభమైన పోలింగ్ మధ్యాహ్నానికి ఊపందుకొంది.



డయల్ యువర్ కలెక్టర్‌కు 10 ఫోన్‌కాల్స్

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లా కలెక్టరు కార్యాలయంలో సోమవారం ఉదయం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 10ఫోన్ కాల్స్ అందాయి. వీటిలో రెవెన్యూ, జీవీఎంసీ, వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖకు సంబంధించిన ఫోన్ కాల్స్ రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జాయింట్ కలెక్టర్ -2 డాక్టర్ సిరి, ప్రత్యేక ఉపకలెక్టర్ గోవిందరాజులు, పరిపాలనాధికారి ప్రకాశరావుతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సాయి దుర్గా గణపతి ఆలయ 4వ వార్షికోత్సవం


విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : అల్లిపురం వెంకటేశ్వర మెట్టపై వెంచేసియున్న శ్రీ సాయి దుర్గ గణపతి ఆలయంలో చతుర్థ వార్షికోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. ఆలయ అర్చకులు ఎం.గణేష్ శాస్త్రి సాంప్రదాయ రీతిలో మూలవిరాట్లకు పంచామృతా భిషేకాలు, ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించినారు. తదుపరి నివేదన, నీరాజన, మంత్రపుష్పములు సమర్పించారు. ఆలయానికి విచ్చేసిన మహిళలు సామూహికంగా శ్రీ లలితా సహస్ర నామం, శ్రీ విష్ణు సహస్త్ర నామం పారాయణ చేసి భక్తి గీతాలను ఆలపించారు. వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన అన్న ప్రసాద వితరణ (నారాయణ సేవ)ను మట్టపల్లి హనుమంతరావు, వంకాయల సన్యాసిరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్‌లు ప్రారంభించారు. మూడు వేల మంది భక్తులు విచ్చేసి స్వామి వారి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కారుకొండ చిన్న, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి. రాజశేఖర్, ఉత్సవ సమితి సభ్యురాళ్లు ఎస్. సుజాత, వి. పద్మ, పరిసర ప్రాంతవాసులు అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. .



అన్నదానం చేస్తున్న సన్యాసిరాజు

ఇదెక్కడి న్యాయం

జమ్ముకశ్మీర్ ప్రభుత్వం విచిత్రమైన న్యాయ ప్రక్రియను ఆరంభించడం ద్వారా భారత జాతీయ రాజ్యాంగ వ్యవస్థను వెక్కిరించింది, కేంద్రప్రభుత్వ సార్వభౌమ అధికారాన్ని ధిక్కరించింది. విధి నిర్వహణలో కాల్పులు జరిపిన సైనికులపై 'నేరారోపణ పత్రం' - ఎఫ్ఐఆర్ - దాఖలు చేయడం ఈ విచిత్రమైన న్యాయప్రక్రియ. ఈ 'న్యాయ ప్రక్రియ'ను ఆరంభించడం ద్వారా జమ్ముకశ్మీర్ ప్రభుత్వం తాను స్వయంగా నేరప్రక్రియకు పాల్పడినట్టయింది! తమకు లేని అధికారాలను రాష్ట్ర ప్రభుత్వం చెలాయించడానికి పూనుకొనడం చట్ట వ్యతిరేకం, రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధం.. భారతీయ రక్షణ బలాలు కేంద్రప్రభుత్వం అధికార పరిధిలో పనిచేస్తున్నాయి. అందువల్ల విధి నిర్వహణలో సైనికులు తప్పులు చేసినట్టయితే చర్య తీసుకోవలసింది కేంద్రం మాత్రమే! విధి నిర్వహణలోకాక వ్యక్తిగత కార్యకలాపాల సందర్భంగా సెలవులో ఉన్న సైనికులు నేరాలు చేసినట్టయితే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవచ్చు, ఈ చర్యలను గురించి కేంద్రప్రభుత్వానికి నివేదించాలి! విధి నిర్వహణలో ఉన్న సైనికులు నేరానికి పాల్పడినట్టు ఆరోపణలు వచ్చినట్టయితే వాటిని విచారించవలసింది సైనిక న్యాయస్థానం - కోర్ట్ మార్షల్ -, కేంద్రప్రభుత్వం, ఉన్నత సర్వోన్నత న్యాయస్థానాలు! అంతేకాని విధి నిర్వహణలో ఉన్న సైనికులు హత్య చేసినట్టు, హత్య చేయడానికి యత్నించినట్టు రాష్ట్ర పోలీసు విభాగాలు 'ఎఫ్ఐఆర్' రూపొందించడం అభ్యంతరకర చర్య. ఈ చర్యకు జమ్ముకశ్మీర్ ప్రభుత్వం ఇప్పుడు ఒడిగట్టింది. జమ్ముకశ్మీర్‌లో సైనిక దళాల ప్రత్యేక అధికారాల చట్టం - ఆర్మ్‌డ్ ఫోర్సెస్ స్పెషల్ పవర్స్ యాక్ట్ - ఏఎఫ్ఎస్‌పిఏ - అమలులో ఉంది. బీభత్సకారులతోను, దేశవిద్రోహులతోను, అక్రమంగా మనదేశపు సరిహద్దులను దాటి చొరబడే సాయుధులతోను, తమపై దాడులకు పాల్పడేవారితోను తలపడే సమయంలో సైనికదళాలవారు కాల్పులను జరపక తప్పదు. దాడి చేసేవారు తమను హత్య చేయకుండా రక్షించుకునేందుకు ఎదురు దాడులు చేసే హక్కు సామాన్య ప్రజలకు కూడా ఉంది! అయితే ఇలా ఎదురుకాల్పులు జరిపే హక్కు సైనిక దళాలకు లేదని జమ్ముకశ్మీర్ ప్రభుత్వం భావించడం అంతుపట్టని వ్యవహారం. సైనిక వాహనాలను నిరోధించి సైనికులపై రాళ్లు రువ్విన విద్రోహులు ఒక సైనిక అధికారిని హత్య చేయడానికి యత్నించారు. జనవరి 27వ తేదీన జరిగిన ఈ 'రాళ్లదాడి' ఘటనలో ఏడుగురు జవానులు గాయపడ్డారు. రాళ్లు రువ్విన బీభత్సమూకలను నిరోధించడానికి సైనికులు జరిపిన కాల్పులలో ఇద్దరు దుండగులు హతులయ్యారట! ఇలాంటి ఘటనలు ఏళ్ల తరబడి జరుగుతూనే ఉన్నాయి. కానీ ఇప్పుడు కాల్పులు జరిపిన సైనిక అధికారికి సైనికులకు వ్యతిరేకంగా జమ్ముకశ్మీర్ ప్రభుత్వం హత్యాభియోగాన్ని నమోదు చేసింది. ఈ అభియోగాన్ని న్యాయస్థానాలు విచారణకు స్వీకరిస్తాయా అన్నది వేచిచూడదగిన అంశం.. దక్షిణ కశ్మీర్‌లోని 'సోపియా'లోని గణపురా చౌక్ గుండా వెడుతుండిన సైనికదళాల వాహనశ్రేణిని కొన్ని మూకలు అటకాయించి రాళ్ల వర్షం కురిపించినట్టు రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది! ఆ తరువాత సైనికులు కాల్పులు జరుపవలసి వచ్చింది. ఈ మొత్తం వ్యవహారంపై స్థానిక 'డివిజనల్ మాజిస్ట్రేట్' విచారణకు ఆదేశించాడట! విచారణ పూర్తికావడానికి ఇరవై రోజులు పట్టవచ్చు. విచారణ నివేదికలో సైనికులు దోషులని నిర్ధారణ జరిగితే ఆ నివేదిక ఆధారంగా కేంద్రప్రభుత్వం చర్య తీసుకోవాలి, రాష్ట్ర ప్రభుత్వం చర్య తీసుకోజాలదు. కానీ 'నివేదిక' కోసం వేచి ఉండకుండా జమ్ముకశ్మీర్ పోలీసులు సైనికులపై నేరాలను నమోదు చేయడం కేంద్రప్రభుత్వం అధికార పరిధిలోనికి రాష్ట్ర ప్రభుత్వం చొరబడడం. విచారణలో సైనికులది తప్పులేదని ధ్రువపడితే వారిపై ఎలాంటి అభియోగాన్నికానీ నమోదు చేయడానికి వీలులేదు. వ్యవస్థాబద్ధమైన ఈ ప్రక్రియను జమ్ముకశ్మీర్ ప్రభుత్వం ఉల్లంఘించడానికి కారణం సైనికదళాలపట్ల అధికార 'పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ' వారికి దశాబ్దులుగా ఏర్పడి ఉన్న వ్యతిరేకత! 'పీడీపీ'తో కలసి జమ్ముకశ్మీర్ ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్న 'భారతీయ జనతా పార్టీ' మాత్రం 'సోపియా' ఘటనలో సైనికులు ఎలాంటి తప్పు చేయలేదని స్పష్టం చేసింది. భారతీయ జనతా పార్టీకి చెందిన రవీంద్ర రయినా అన్న శాసనసభ్యుడు 'డివిజనల్ మాజిస్ట్రేట్' - సబ్ కలెక్టర్ - విచారణకు ఆదేశించడం కూడా సరికాదని, చట్ట విరుద్ధమని అభిప్రాయపడ్డారు. 'ఏఎఫ్ఎస్‌పిఏ' ప్రకారం కశ్మీర్‌లో విధులను నిర్వహిస్తున్న సైనికులకు 'న్యాయరక్షణ' లభిస్తోంది. అందువల్ల సైనిక వ్యతిరేక విచారణకు ఆదేశించడం ఈ చట్టంలోని నిబంధనలకు వ్యతిరేకమన్నది రవీంద్రరయినా చెప్పిన మాట! ఈ చట్టంలోని నిబంధనలు జమ్ముకశ్మీర్ ప్రభుత్వానికి తెలుసు, ముఖ్యమంత్రి మెహబూబా ముఫ్తీకి తెలుసు. అయినప్పటికీ ఆమె సబ్‌కలెక్టర్ స్థాయి అధికారితో విచారణ జరిపించాలని నిర్ణయించడం స్థానిక 'మూకల'ను అక్రమంగా సంతృప్తిపరచడానికి జరుగుతున్న ప్రయత్నం. సైనిక దళాలపై రాళ్లను రువ్వుతున్నవారు పాకిస్తాన్ ప్రభుత్వ ప్రేరిత బీభత్సకారులు. ఈ రాళ్లరువ్విన వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పదేపదే వారిని క్షమించి వదలివేస్తుండడం వల్ల వారి చేతులకు కొత్త రాళ్లు లభిస్తున్నాయి. పాకిస్తాన్ నుంచి 'హురియత్', విచ్ఛిన్న జిహాదీ ముఠాలకు నిధులు లభిస్తున్నాయి. ఈ నిధులతో కిరాయి మూకలను సైనిక దళాలపైకి ఉసిగొల్పుతున్నారు. ఈ "యువజనుల"కు సైనికులపై రాళ్లు విసరడం 'వృత్తి'గా మారింది. కేంద్రప్రభుత్వం గత ఏడాదికిపైగా ఈ నిధుల రాకను అరికట్టడానికి చర్యలు తీసుకొంది! "నిధులు' అందుకుంటున్న 'హురియత్' ముఠాల "పెద్దల"కు వ్యతిరేకంగా అభియోగాలు నమోదయ్యాయి. న్యాయప్రక్రియ కొనసాగుతోంది!



రామతీర్థ
9849200385

లక్షలా కోట్లకు రామా హారీ!
10,00,000,00,00,000 కోట్లు పెద్దలు పౌరులకు బాకీ


ఎన్.పి.ఎ. అంటే నిరర్థక ఆస్తి - జాతి సొమ్ము దేగలకు ధార పోసి, పెద్ద ఆర్థిక కుట్రలో, దేశాన్ని ముంచేస్తున్న పలు రాజకీయ పార్టీల, ఆర్థిక విధానాలు, పెద్ద మార్పు లేకుండా సాగడం. ఏం.పి.ఏ. అంటే, ఎగిరిపోయిన జాతి సొమ్ము. ఎన్.పి.ఏ, అంటే ఏర్పాటు కాని పరిశ్రమలు. రాని ఉద్యోగాలు - దేశం పది లక్షల కోట్ల ఆర్థిక వలలో చిక్కుకుని ఉన్నది. అన్ని పార్టీలలో వ్యాపారవర్గాలు ఉన్నారు, అర్థముంది మొగముంది, బాంక్ ఉంది. అప్పు ఉంది. ఒకటి పక్కన పదమూడు సున్నాలు పెడితే, పది లక్షల కోట్లు, ఇంత సొమ్ము సున్నలు ఒకట్లు, పదులు, వందలు అంటూ లెక్కపెట్టలేకుండా మనమే చెప్పలేము - అదీ మన దేశం, బాంకుల ద్వారా, రాజకీయ ఒత్తిళ్లతో, ఎడా పెడా సంపన్నులకు అప్పులిచ్చి, వారు ఎగవేత ఉపాయలను అమలు జరిపిన నేపథ్యంలో ప్రస్తుతం మోస్తున్న బరువు. ఇదేమీ మా నిర్వాకం కాదు, కాంగ్రెస్ పరిపాలన కాలం అందరికీ తెలుసు. అయినా, జనం సొమ్ము అప్పుగా అర్పణ చేయడానికి అందరూ తమ తమ పాత్ర పోషిస్తారు. చిన్నకారు, సన్నకారు ఉపాధులకు అప్పు ఇవ్వడానికి నలభై రకాల దాక్యుమెంట్లు అడిగే వీరు, ఎక్కడో రష్యాలో ఒక కంపెనీ తమ ప్రధాన భాగస్వామి అంటే, ఇంతలా అంతర్జాతీయ వెరిఫికేషన్ చేయదగ్గ వెసులుబాటు ఉన్నా, పరిశ్రమ పెడదమంటూ వచ్చిన వారికి, వారు ఇచ్చిన కాగితాలు, వీటితో పాటు పని చేసే చార్టర్డ్ అకౌంటెంట్లూ, వారి సర్టిఫికేట్లూ, ఇలా అన్నీ చూసేశామని నిమిషాల మీద సంతృప్తి చెంది, వందల కోట్లు అప్పులు ఇచ్చేస్తున్నారు.

వ్యవసాయం పరిశ్రమ కాదు, కనుక ఏ బాంక్ లోనూ అప్పు దొరకదు. కానీ ఎక్కడ ప్రభుత్వ బాంక్ లు రైతులను నిరుత్సాహ పరిచేలా, అప్పు పుట్టడం చాలా కష్టం అని రైతే తెలుసుకుని మళ్ళీ ఆ బాంక్ గుమ్మం తొక్కకుండా ఉండేలా, తమదైన తీరులో వ్యవహరిస్తారు. అయితే, ప్రభుత్వ బ్యాంక్లు అప్పు ఇవ్వకపోయిన చోట, ఆ పక్కనే, ఉంటుంది ప్రైవేటు ఆర్థిక ఫైనాన్స్ కంపెనీ. వీరి భూమి కాగితాలు తాకట్టు పెట్టుకుని అప్పు ఇస్తారు. వారికి బాగా తెలుసు, కష్టాల్లో ఉన్న రైతు, అప్పు చెల్లించి తిరిగి భూమిని పొందగలిగే అవకాశాలు బహుతక్కువ అని. ఇలా ప్రభుత్వ యు.పి.ఎ. ప్రభుత్వాలనుంచి వచ్చిన ఋణ వారసత్వం అని చెప్పినా, అప్పట్లో ఆరు లక్షల కోట్లు ఉంటే, అది ఈ మూడేళ్లలోనూ పది లక్షల కోట్ల వరకూ పెరిగింది. గత ఏడాది ఎనిమిది లక్షల కోట్లు వద్ద ఉన్నది, నేడు పది లక్షల కోట్ల వరకూ పెరిగింది. ఇది అభివృద్ధే అందామా? పేదలు పెరుగుతున్నారు, సంపన్నులు పెరుగుతున్నారు. ఇప్పుడు ఈ ఋణ భారం తీరేలా ఏ చర్యలు తీసుకున్నా అవి పది నుంచి పదిహేనేళ్లు పడతాయి. ఆలోగా, ఈ సొమ్ము, ఈ అప్పులు మూలంలో, ఇంకా వడ్డీలు రోజూ పెరుగుతూనే ఉంటాయి.

ఉద్యోగాలు, జాతి కీలక అభివృద్ధికి అవసరమైన రంగాల పెరుగు, కొత్త తరాలకు ఆలంబన, ఇవేవీ కాకుండా, ఇవి ప్రభుత్వాల బాధ్యతగా, గోవర్నమెంట్ అంటే సంరక్షణ తప్ప పాలన కాదు అని చెప్పే వివేకం లోపించి, మనం పద్మావతి సినిమా గురించి ఆవేశ పడిపోతూ ఉంటాము. జాతీయ గీతం పాడినప్పుడు / సినిమా హాళ్లలో వేసినప్పుడు ఏం చేయాలో గొప్ప దేశ భక్తితో సామాజిక మాధ్యమాల్లో తెగ అసహన పడిపోతూ ఉంటాము, ఇంకా వినోదం చాలనట్టు బూతు వీడియోల బెల్ట్ షాపుల్లో దూరి స్వేచ్ఛా గానం చేస్తూ ఉంటాము. నూట ముప్పై కోట్ల జనాభా గల ఈ దేశం ఈ "డిజిటల్ మాయ బజార్" లో లేదు. ఈ మాయ బజార్ మనకు చూపెడుతూ, అసలు పనులు, చేసుకు పోయే వారు వేరే ఉన్నారు. వారి గురించిన విషయమే, ఈ రామా హారీ!

ఈ పది లక్షల కోట్లు, ఈ దేశంలో రకరకాల పరిశ్రమలు పెడతాము అని సంపన్నులు తీసుకుని, ఆ ప్రాజెక్టులను మధ్య లోనే వది లేసి, అసలు, వడ్డీ రెండూ కట్టడం మానేసిన బాపతు. వీటితో వారికి అంటే దేశీ, విదేశీ పారిశ్రామిక వేత్తలకు ఇచ్చిన అప్పులుయ అవగాహన మేరకు ఒక వేళ పరిశ్రమలే ఏర్పడి ఉంటే, నిజంగానే ఉద్యోగాలు వచ్చి ఉండేవి. ఇప్పుడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా, ఉద్యోగ అవకాశాలను మెరుగుపర్చలేవు, కారణం, పది లక్షల కోట్లు, పారిశ్రామిక రంగంలోకి పెట్టుబడులుగా రావాల్సినది, దారి తప్పి పోయింది. ఇలా ఎలా పెద్ద మొత్తాలు, అంటే వందల కోట్లు అప్పుగా తీసుకోవాలో, (తరువాత ఎలాగా పరిశ్రమ మొదలు పెట్టడానికి కనీసం పద్దెనిమిది నెలలు ఋణ చెల్లింపులు చేయనక్కరలేని రాయితీ ఉంటుంది) ఒకటి రెండు వాయిదాలు కట్టి తరువాత, తమ భాగ స్వాములు నష్టపోయారనో, అంతర్జాతీయ మార్కెట్లో ముడి సరుకుల ధరలు తమ అంచనాలను మించి పెరిగిపోయాయి అనో, ప్రాజెక్ట్ నిర్మాణానికి కావలసిన క్లియరెన్సులలో జాప్యం వల్ల, తమ పెట్టుబడి, ఈ ప్రాజెక్ట్ లో పెద్ద మొత్తంలో ఇరుక్కు పోయింది అనో చెప్పి, లోన్ చెల్లింపు నుంచి నెమ్మది నెమ్మదిగా తప్పుకుంటారు.

బాంక్‌లు అప్పుగా ఇస్తున్నది, కష్టపడి అగ్గిపెట్టె కొన్న దగ్గరనుంచీ, బండిలో డీజిల్, పెట్రోల్ వేసుకున్నప్పుడల్లా, ప్రతీ చోటా పన్నులు కడుతూ, ఇంకా ఆదాయపు పన్ను కడుతున్న భారతీయ ప్రజానీకం. ఈ సొమ్ము వీరిది. ప్రభుత్వం కేవలం దీని సక్రమ సంరక్షణ దారు మాత్రమే. అయినా ప్రతీ రాజకీయ పార్టీ, తమ అంతేవాసులకు కాంట్రాక్టులు, బాంక్ లోన్లను, ఆయా బాంక్ పెద్దలకు సిఫారసులు చేసి మరీ ఇప్పిస్తుంది. అవి కట్టరని నిరాదరణ, రైతులను ప్రైవేటు ఫైనాన్సుల వారి వద్దకి నెడుతుంది. ప్రవేటీకరణ మొదలు అయిన దగ్గరనుంచే, అంటే 1990ల నుంచే మెల్లి మెల్లిగా పెరిగి, ప్రస్తుతం దేశం, పది లక్షల కోట్ల నిరర్థక అప్పుల బరువు కింద ఉన్నది. ఈ అప్పులు తీసుకున్న వారిని చెల్లించేలా ఈ ప్రభుత్వాలు చేయలేవు. వారు విదేశాలకు పారి పోవచ్చు. లేదా తమ కంపెనీలు కుదేలు



అయ్యాయి అని ఇన్సాల్వెన్సీ పిటిషన్ పెట్టవచ్చు. అయితే, పరిశ్రమ ఏర్పడక, వందల కోట్లు, క్రమేపీ పెరిగి, వేలాది కోట్లుగా మారి, చివరికి లక్షల కోట్లుకు చేరి, పది లక్షల కోట్లుగా దేశం ముందర ఉన్నది. 2014 ప్రపంచ బాంక్ గణాంకాల ఆధారంగా, ఇది ప్రపంచంలో నూట పన్నెండు దేశాల స్థూల జాతీయ ఉత్పత్తి కన్నా ఎక్కువ, ప్రపంచ ధన రూపం అయిన దాలర్లలో 195 బిలియన్లు అని అంతర్జాతీయ ఆర్థిక పరిశీలకులు వివరిస్తున్నారు. ఇప్పుడు ఒక ప్రశ్న, తీవ్రవాదం అంటే ఏమిటి? దానికి వ్యతిరేకం, మేము స్వేచ్ఛా వాణిజ్యం కోరి సరళీకరణ, ప్రవేటీకరణ, ప్రపంచీకరణ, చేస్తున్నాము అని పెట్టుబడిదారీ వ్యాపార సమూనా అనుయాయులందరూ చెప్తున్నారు. లక్షలాది విద్యావంతులు ఉద్యోగాలు లేక, ఉన్న వారు ఆ కాస్తా ఉద్యోగ ఆసరా కోల్పోయి, రైతులు గ్రామాలు వదిలేసి, పట్నాలకు రోజు కూలీలుగా వలసలు వస్తున్న ఈ దేశపు అరవై తొమ్మిదో రిపబ్లిక్ లో అంతటా అలుముకున్న ఆర్థిక అవ్యవస్థ, ఏ సిద్ధాంతాల ప్రకారం వచ్చిందో, ఏ సిద్ధాంతాల ప్రకారం పోతుందో, ఇప్పుడు మనం చర్చించాల్సి ఉండగా, మనకి రాష్ట్ర ప్రభుత్వం చెప్తున్నది గణతంత్ర దినోత్సవ వేదిక పైనుంచి, 1900 ప్రాజెక్టు వచ్చాయి అని, ముప్పై లక్షల మంది ఉపాధి పొందారు అని. వీటి వివరాలు ఏమిటి?

బడ్జెట్ లో సైతం ఆకర్షక స్కీముల ప్రకటనలు తప్ప, మౌలిక అభివృద్ధి దిశగా, ఆర్థిక వనరుల ఉపయోగ ప్రణాళికలు లేవు. దేశ వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వంటి ఒక పథకం, అదీ కాష్ లెస్ గా నడుపుతాము అని కేంద్ర పాలకులు చెప్పారు. కావలసింది ఆరోగ్య శ్రీ స్కీములు కాదు, మొదట, కావాలి ఆలంబన భీమా - తరువాతే ఆరోగ్య బీమా - పని జీతం స్థిరత్వం లేని దిశగా నడుస్తున్న భారతీయ పేదలు ఎలా ఆరోగ్యంగా ఉంటారు? పోనీ వీరి ఆరోగ్యం పాడు అవడానికి, పని లేక పోవడమే కారణం. ముందు స్థిరమైన పని కల్పనా చేయడంలో ప్రభుత్వాల వరుస వైఫల్యాలు

రీడింగ్ రూమ్

మాట లేకుండా, ఆరోగ్య సహాయం అవసరమైన వారికి, డబ్బు తో నిమిత్తం లేకుండా, తిరిగి, ఈ పేదలను ప్రైవేటు ఆసుపత్రుల పరమ్ చేసి, వారికి ధన నైవేద్యాలు చేయడంలో, పేదలకు ఏమిటి మిగులుతుంది?

వచ్చే ఏడాది ఎన్నికల్లో ప్రజలు, తమ పార్టీకే ఓటు వేయాలన్న తలంపు ఉంటే, కేంద్ర పాలకులు, ఇప్పుడే, ఒక సంవత్సరం ముందుగా ప్రవేశ పెట్టిన ఆర్థిక వెసులుబాటు ఏదన్నా, ప్రజల దాకా చేరడానికి, వారికి లాభ దాయకంగా, తోచడానికి, ఈ భావనా, జానా శ్రేణుల్లో నలుగురికీ చేరడానికి, కనీసం ఈ సంవత్సర కాలం అవసర, అయినా, కాలక్షేపప బడ్జెట్ ద్వారా, రైతులకు ఆ"కర్షక" బడ్జెట్ అంటూ చెప్పడం కూడా పై పై ప్రకటనలే తప్ప, భారతీయ రైతాంగానికి పెద్దగా ఒరగదు అని, గ్రామీణ భారత జీవన విశ్లేషకులు చెప్తున్నారు. కనీస మద్దతు ధర(minimum support price) గురించి ఆర్థిక మంత్రి చెప్తున్న గణాంకాలు ఇస్తున్నమంటున్న సహాయ వాగ్దానం, నిజానికి రైతుల వద్దకు చేరేసరికి ఎలా పరిణమిస్తుంది అన్న దానిపై స్పష్టత లేదు. పల్లె బడులను మూసేస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని విద్యార్థుల కొరత అంటూ రేషనలైజ్ చేస్తున్నామని రాష్ట్రాల్లో విద్యా సౌకర్యాల, వసతుల కోటను, ఉపాధ్యాయ సిబ్బంది కోత, రద్దు, నిలుపుదల అమలు చేస్తూ, ఎలా గ్రామీణ విద్యా రంగాన్ని తాము బలోపేతం చేయగలరో కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించవలసి ఉన్నది.

ఏడాది ముందుగానే మొదలైన ఈ ఎన్నికల వేడి బడ్జెట్ ఎక్కడ ఉన్నది అక్కడే ఉన్నది. కార్పొరేటు వారికి పన్నులో రాయితీ అవసరమా - నిజానికి దేశానికి చెందిన అయిదువందల పెద్ద కార్పొరేటు వ్యాపారుల ఆర్థిక ముఖచిత్రం, ఎందుకు దేశ పాలకులు ప్రజలకు తెలియచేయరు? వీరి సంపద పెరగడానికి, ప్రజలు, శ్రమ, దేశ వనరులు, వెసులుబాటు ఇచ్చే ప్రభుత్వ విధానాలు ఇవన్నీ పరోక్ష పెట్టుబడులుగా వారి వ్యాపారాలు వికసించి, వీరు అభివృద్ధి చెందే క్రమంలో ఎంత ఆర్థిక క్రమశిక్షణ తో ఉన్నారో, నిజాయితీతో ప్రజలకు తెలియచెప్తే, ఏ పాలకులకైనా తమ పాలన వలన దేశం బాగు పడుతుంది అన్న తలంపు ప్రజల్లో కలిగి ఓట్లు వేస్తారు. కానీ ఒక నోటితో జెను అని, చేత్తో ఆ సహాయాన్ని నీరు కార్చే కుటిలత, ప్రజలు ప్రతిసారీ గ్రహిస్తూనే ఉన్నారు. అందుకే ప్రభుత్వాల జవాబు దారీ తనం అంటే, ప్రజల జీవన స్థితిగతులు బాగు పడ్డామే. ఆ మేరకు తమ సాంఘిక వర్తన, రాజకీయ నడవడిక ఈ దేశపు నేతలు మార్చుకోవలసిన అవసరం నేడు చాలా స్పష్టమవుతున్నది.

దేశం ఆర్థిక ప్రణాళికల్లో, బహుజన హితాయ, బహుజన సుఖాయ అన్నది కేవలం ఒక ప్రకటనగా మిగిలి పోగా, ఉత్పత్తి రంగ విస్తృతి తగ్గిపోయి, సేవా రంగ ఉత్పత్తులు (ఫోన్లూ, మాల్ లూ, ఎర్ పోర్ట్ లూ, హోటల్ సేవలు, అందాల సామాగ్రుల అమ్మకాలు వగైరా) పెరిగిపోగా, ప్రజలు స్థిర ఉపాధి లేక, కేవలం ఆధార్ నెంబర్లుగా మిగిలిపోతున్నారు. గుర్తే పెట్టుకోలేని పలు పథకాల లబ్ధి దారుల హోదాకు పరిమితమవుతున్నారు. చౌక బియ్యం ఇచ్చే డిపోల్లో కూడా, మనం ఏర్పాటు చేసిన కంప్యూటరీకరణలో వేలి ముద్రలను గుర్తుపట్టే ప్రోగ్రాం లు మాటిమాటికీ విఫలం అవుతూ ఉండడంతో, ఇంతకు ముందర, అదే షాపుకి ఒక సారి వెళ్తే, దొరికిన రాయితీ సరుకుల కోసం, సగటు ప్రజలు, ప్రస్తుతం రెండు మూడు సార్లు వెళ్లవలసి వస్తున్నది. ఈ సహాయ కార్యక్రమాలతోనే సరిపోతే, ఇంకా సాధికారత ఎప్పుడు? మీకు స్కీములు - మాకు స్కాములు అంటూన్న, ఇంత స్పష్టంగా ఆర్థిక నిర్లక్ష్యం చూపిస్తూ, పది లక్షల కోట్లు, మేము తీసేసుకున్నాం అనే సంపన్న వర్గాలతో నెమ్మదిగా వ్యవహరిస్తూ, పాలకులు ఎవరి పక్షాన నిలుస్తున్నదీ చెప్తున్నప్పుడు, దేశ దేశాల్లో ఇదే పరిస్థితి మనం చూస్తున్నప్పుడు, ప్రపంచానికి ఈ ప్రస్తుత ఆర్థిక నమూనా సరైనదేనా అన్నదే ప్రశ్న. ఎంతకాలం ఈ ప్రశ్న వాయిదా వేస్తామో, అంతకాలమూ, ఈ "దరిద్ర సముద్రాల్లో ఐశ్వర్య ద్వీపాల" వైరుధ్యం తప్పనిసరి.

దిన ఫలాలు

మంగళవారం -6-2-2018

మేషం: ఉద్యోగస్తులు, వృత్తుల వారికి అన్నివిధాలా కలసిరాగలదు. కొబ్బరి, పండ్ల, పూల, నిత్యావసర వస్తు వ్యాపారులకు, స్టాకిస్టులకు కలసి రాగలదు.

వృషభం: ఏజెంట్లకు, బ్రోకర్లకు, రియల్ ఎస్టేట్ రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కనిపిస్తుంది. గృహోపకరణాల వ్యాపారులకు పురోభివృద్ధి.

మిథునం: నిరుద్యోగుల ఓర్పు, నేర్పుకు పరీక్షా సమయమని గ్రహించండి. ఖర్చులు, కుటుంబ అవసరాలు పెరిగినా ఆర్థిక ఇబ్బంది అంటూ ఏదీ ఉండదు.

కర్కాటకం: విద్యార్థులు విద్యా విషయాలపట్ల ఏకాగ్రత వహించిన సత్ఫలితాలు పొందగలుగుతారు. ప్రేమాను బంధాలు, పాత మిత్రులతో సంబంధ బాంధవ్యాలు మరింత బలపడతాయి.

సింహం: స్త్రీలకు దైవ, పుణ్యకార్యాలపట్ల ఆసక్తి పెరుగుతుంది. సిమెంటు, కలప, ఇటుక వ్యాపారస్తులకు పురోభివృద్ధి. మీ చుట్టుప్రక్కల వారితో మంచి గుర్తింపు.

కన్య: నిరుద్యోగులకు చిన్న సదవకాశం లభించినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచివి కావని గమనించండి.

తుల: వ్యాపారాభివృద్ధికి చేపట్టిన పథకాలు సామాన్య ఫలితాలనే ఇస్తాయి. ధన వ్యయం అధికంగా ఉన్నా ఇబ్బందులుండవు.

వృశ్చికం: స్త్రీలకు సంఘంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. రావలసిన ఆదాయం అనుకోకుండా వసూలవుతుంది. బ్యాంకు పనుల్లో ఏకాగ్రత వహించండి.

ధనస్సు: విద్యార్థుల మితిమీరిన ఉత్సాహంవల్ల సమస్యలు తప్పవు. స్త్రీలు తమ ఏమరుపాటుతనంవల్ల విలువైన వస్తువులను జారవిడచుకునే అవకాశం ఉంది.

మకరం: స్త్రీలు అపరిచిత వ్యక్తులతో మెలకువ వహించండి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో నష్టాన్ని కొంతమేరకు పూడ్చుకుంటారు.

కుంభం: లీజు, ఏజెన్సీ వ్యవహారాలలో పెద్దల సలహాలను పాటించటం శ్రేయస్కరం. కొంతమంది మాటతీరు మీకెంతో ఆవేదన కలిగిస్తుంది.

మీనం: ఉద్యోగస్తులకు శ్రమ, పనిభారం అధికమైనా ముందు ముందు సత్ఫలితాలుంటాయి. కొబ్బరి, పండ్లు, పూల, చిరు వ్యాపారులకు లాభదాయకం.

అందం



ముఖంపై ముడతలు పోవాలంటే..?

వయస్సు పెరుగుతున్న కొద్దీ ఎవరికైనా చర్మంపై ముడతలు రావడం సహజం. ప్రధానంగా ముఖంపై నుదురూ, కళ్ల కింద, నోటికి ఇరువైపులా ముందుగా సన్నని ముడతలు రావడం మొదలై క్రమేపీ అవి పెరుగుతుంటాయి. దీంతో వయస్సు పెరుగుతున్న కొద్దీ ఈ ముడతలు ఎక్కువవుతాయి. అయితే ఇలాంటి ముడతల్ని తగ్గించుకోవాలంటే అందుకు కింద ఇచ్చిన పలు చిట్కాలను పాటిస్తే చాలు. ముడతలు పోతాయి. ముఖం మళ్లీ ఎప్పటిలా కాంతివంతంగా, మృదువుగా కనిపిస్తుంది. మరి ఆ చిట్కాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందామా..!


గుడ్డులోని తెల్లని సొనని తీసుకుని గిలకొట్టి ముఖానికి పూతలా రాసుకోవాలి. ఆరాక గోరు వెచ్చని నీటితో కడగాలి. ఇలా తరచూ చేస్తే ఎంతో మార్పు కనిపిస్తుంది. గుడ్డుకి ప్రత్యామ్నాయంగా ఆముదం కూడా వాడవచ్చు. దీన్ని వాడితే చర్మంపై కొంత సేపు మర్దనా చేయాల్సి ఉంటుంది.

టేబుల్ స్పూన్ మేర గులాబీ నీటిని తీసుకుని అందులో అంతే మోతాదులో గ్లిజరిన్‌ని కలుపుకోవాలి. ఈ రెండింటిలో కొన్ని చుక్కల నిమ్మరసం వేసి కలిపి ముఖానికి రాసుకోవాలి. 15 నుంచి 20 నిమిషాల తరువాత కడిగేయాలి. ఇది ముడతల ప్రభావాన్ని తగ్గిస్తుంది.

కొద్దిగా కొబ్బరినూనె తీసుకుని ముఖానికి రాసి సున్నితంగా మర్దనా చేయాలి. ఇలా చేయడం వల్ల ముఖంలో రక్తప్రసరణ పెరిగి చర్మం తాజాగా మారుతుంది. ముడతలు కూడా తగ్గుతాయి. ఒక అరటి పండును గుజ్జులా చేసుకుని టేబుల్ స్పూన్ చొప్పున తేనె, పెరుగూ కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పూతలా రాసి 20 నిమిషాల తరువాత కడిగేయాలి. ఈ మిశ్రమం చర్మాన్ని తాజాగా మారుస్తుంది.

చరిత్రలో ఫిబ్రవరి 6

1804 : ఆక్సిజన్ ను కనుగొన్న జోసెఫ్ ప్రీస్ట్లీ మరణం.
1911 : అమెరికా దేశ 40 వ అధ్యక్షుడు రోనాల్డ్ రీగన్ జననం.
1923 : వనపర్తి సంస్థానాధీశుడు, దౌత్యవేత్త మరియు భారత పార్లమెంటు సభ్యుడు జే.రామేశ్వర్ రావు జననం.
1925 : ప్రముఖ చిత్రకారుడు దామెర్ల రామారావు మరణించాడు (జ.1897).
1931 : భారతీయ స్వాతంత్ర సమర యోధుడు మరియు భారత జాతీయ కాంగ్రెస్ నాయకుడు మోతీలాల్ నెహ్రూ మరణం.
1956 : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ మొట్ట మొదటి మహిళా అధ్యక్షురాలు కావలి ప్రతిభా భారతి జననం.
1976 : బెంగాలీ భారతీయ చిత్రనిర్మాత మరియు స్క్రిప్టు రచయిత రిత్విక్ ఘటక్ మరణం.
2006: తెలుగు సినీ హాస్యనటి కల్పనా రాయ్ మరణం. (జ. 1950)
1932 : భరాగోగా సుప్రసిద్ధులైన ప్రముఖ రచయిత భమిడిపాటి రామగోపాలం జననం.



విజయనగరం జిల్లా పుష్పగిరిలో 1932 ఫిబ్రవరి 6 న పుట్టారు. నాన్న సూర్యనారాయణ ఎలిమెంటరీ స్కూల్ టీచర్. అమ్మ సూరమ్మ. ఇద్దరు తమ్ముళ్లు. నాన్న ఉద్యోగ రీత్యా వివిధ ఊళ్లు తిరిగారు. విజయనగరంలో స్థిరపడ్డారు. ఐదో తరగతి వరకు నాన్న ఇంటి దగ్గరే చదువు. అలమండ హయ్యర్ ఎలిమెంటరీ స్కూల్లో ఆరో తరగతి. 1951లో బీ.ఏ. భాగల్‌పూర్ యూనివర్సిటీ నుంచి ఎం.ఏ. (ఇంగ్లిషు), ఆంధ్రా యూనివర్సిటీలో ఎం.ఏ. (తెలుగు) చేశారు. విజయనగరం సత్రంలో ఉచిత భోజనం చేస్తూ, పిల్లలకు ట్యూషన్లు చెప్పి డబ్బు సంపాదించి, అది ఇంటికి ఇస్తూ చదువుకున్నారు. 1951లోనే విజయనగరంలోనే సెన్సస్ ఆఫీసులోచెకర్‌గా ఉద్యోగ జీవితం మొదలైంది. అప్పటి మద్రాసు సర్వే విభాగంలో గుమస్తాగా, సర్వేయర్‌గా, హెడ్ సర్వేయర్‌గా పనిచేశాను. వివిధ ప్రదేశాలు తిరిగారు. 1967లో సర్పరావు పేటలో ఉద్యోగం చేశారు. అప్పటికే రచనా వ్యాసంగంలో ఉండటం, రేడియో స్టేషన్‌కు వెళుతుండటం వంటి వ్యాపకాల వల్ల తరచూ విజయవాడలో ఉండేవారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు బదిలీ అయ్యారు. కాఫీ అన్నా, ఆంధ్రపత్రికన్నా, రేడియో అన్నా ప్రాణం. బోధన్‌లో అవి ఉండవని, ఉద్యోగానికి సెలవు పెట్టి బెజవాడ వీధుల్లో తిరుగుతూ నార్ల వెంకటేశ్వరరావుగారి కంటబడ్డారు. ఏప్రిల్ 7, 2010 న భమిడిపాటి రామగోపాలం (భరాగో) విశాఖ నగరంలో కృష్ణా కళాశాల సమీపంలోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందారు.

తిరుమల చరితామృతం

శరణాగతి – ముగింపు

"ఈసారి ఎటువంటి పరిస్థితులలోనూ వాయిదా వేయకూడదు. అందుకు ఈ విషయం వారందరి ఆమోదంతో చేయడం అందరికీ శ్రేయస్కరం" అనడంతో, కృష్ణారావుగారు మంత్రిగారినీ, ముఖ్యమంత్రి రోశయ్యగారినీ సంప్రదించి, వారి ఆమోదంతోనే ఒక తేదీ ఖరారు చేసి నాకు తెల్పడం, అందరికీ నేను ఆహ్వానాలు పంపడం జరిగింది. ఈ లోపల అధ్యక్షులు నాయుడుగారి పదవీకాలం పూర్తి కావడంతో ఒక సాధికారిక కమిటీ పాలక మండలిగా పనిచేయడం మొదలుపెట్టింది.

ఈ మూడవ సదస్సులో చర్చకు నేను పెట్టిన ముఖ్యాంశం - దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, ఆలయ పాలకమండళ్లు, ఇతర సిబ్బంది అందరికీ ధర్మప్రచారం ప్రధాన బాధ్యతగా చేయాలని... వీరందరూ భక్తులు ఇచ్చిన ఆలయ నిధుల నుండి వారి జీతభత్యాలు తీసుకొంటున్నప్పుడు వారు ప్రభుత్వ అధికారులు కారు. ధర్మరక్షణ వారి ముఖ్య కర్తవ్యం. ఆలయాలు ధర్మప్రచారం సక్రమంగా చేసి, ఆయా ప్రాంతాల హిందువులకు ఆధ్యాత్మిక తృప్తిని కలిగిస్తే, మత మార్పిడులు ఎందుకుంటాయి? హిందూమతం నుండి మార్పిడులు జరుగుతుంటే దానికి ఎవరు బాధ్యులు? గ్రామంలో వుండే ఆలయ పాలకులు, అధికారులు తమ తమ ఆలయ. పరిధిలోని హిందువుల సంరక్షణ బాధ్యత వహించి, మార్పిడులు జరుగుతుంటే, వాటిని అరికట్టే ప్రయత్నం వారు చేయాలి. వారికి కావల్సిన సహాయ సహకారాలు దేవాదాయ శాఖ, తిరుమల తిరుపతి దేవస్థానం, ధార్మిక సదస్సు... దాని సభ్యులు అందరూ చేయాలి. ఆలయనిధులలో సింహభాగం ధర్మప్రచారానికి, మతమార్పిడులు అరికట్టడానికి వాడాలి. ఆలయంలో ప్రతి అధికారి/అనధికారి బాధ్యతగా దీనిని గుర్తించి, ధర్మరక్షణకార్యకర్తలుగా వ్యవహరించాలన్న సారాంశంతో మూడవ సదస్సుకు ఆహ్వానాలు పంపాను. చాలా ఉత్సాహంతో మఠాధిపతులు, ఇతర సభ్యులు ఆమోదించి పెద్దసంఖ్యలో వస్తున్నామని వర్తమానాలు పంపారు.

కాని... షరా మామూలే.

సదస్సు ఇంకొక పదిరోజులు ఉందనగా, మళ్లీ



కార్యనిర్వహణాధికారి కృష్ణారావుగారు సదస్సును వాయిదా వేయమని పైనుండి ఆదేశాలు వచ్చాయని తెలపడంతో, కారణం అడిగాను. తనకు తెలియదని సమాధానం! "మనం దేవాదాయ శాఖామంత్రిగారిని, ముఖ్యమంత్రిని సంప్రదించే కదా ఆహ్వానాలు పంపాం? వారిని అడగండి" అని ఆయనకు సూచించాను. మంత్రిగారు - ముఖ్యమంత్రితో చర్చించారట. పైనుండి ఆదేశాలు వచ్చాయి, సదస్సును వాయిదా వేయించమని చెప్పారట. మా ధార్మిక కౌన్సిల్ సభ్యుడు పొత్తూరి గారిని ముఖ్యమంత్రి రోశయ్య గారితో మాట్లాడటానికి పంపాను. ముఖ్యమంత్రి నిస్సహాయంగా "పై నుంచి ఆదేశాలు వచ్చాయి" అన్నారట.

ఎవరి ఆదేశాలు?
ఎందుకు ఇచ్చారు?

ఎవరికీ తెలియదు. ఈ దేశంలో హిందూ సమాజ దౌర్భాగ్య పరిస్థితి ఎలా వుంది అంటే తిరుమల తిరుపతి దేవస్థానాల వంటి మతపరమైన సంస్థ తమ తమ పరిరక్షణకు ధార్మిక సదస్సు కూడా జరుపుకోలేని స్థితి! ఇది దేవస్థానాల బాధ్యత అన్న విషయం కూడా మరచి.. ఇటువంటి ధార్మిక విషయాల్లో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఎంత వరకూ సమంజసం? మత మార్పిడులు జరుగుతున్నాయంటే జరగవా మరి?

శరణాగతి – ముగింపు

తిరుమల చరితామృతం చదివిన వారికి కొన్ని సందర్భాలలో కొన్ని సంఘటనలు చదివినప్పుడు, మనస్సులో కొన్ని ప్రశ్నలు ఉదయించవచ్చు. కొందరికీ వచ్చాయి కూడా.

ఎంత నిజమైనా, శ్రీనివాసుని ఆలయం, ఆదాయం, వాటిని కొందరు దోచేసిన సందర్భాలు అంత వివరంగా వ్రాయాలా? భక్తుల మనోభావాలు దెబ్బతినవా? తన సొమ్ము తాము కాపాడుకోలేని అసమర్థుడా భగవంతుడు? అలా దోచేసిన వారిని ఆపలేకపోయాడా? లేదా వారిని శిక్షించలేదా? అటువంటి భగవంతుణ్ణి నమ్ముతున్నామా? ఆయనపై భారం వేస్తున్నామా? ఆయన సొమ్మునే రక్షించుకోలేని శ్రీనివాసుడు మనకేం చేయగలడు?... ఇలా కొన్ని ప్రశ్నలు - కొందరికన్నా కలిగే అవకాశం వుంది. అలానే తిరుమలలోని పరిస్థితుల గురించి చర్చించినప్పుడు, భగవంతుని సన్నిధిలో, భగవంతుని సేవకులుగా నియమింపబడినవారే భ్రష్టాచారానికి పాల్పడుతున్నారు. హుండీలోని వస్తువుల పరకామణి జరుగుతున్నప్పుడు కొంతకాలం క్రింద నోట్లనో, మర్మాయవయవంలోనో బంగారం చొప్పించి పట్టుబడిన వాళ్లున్నారు కదా? ఈ మధ్య దేవస్థానం అధికారులే 300 రూపాయల టిక్కెట్లు ఎక్కువ ఖరీదుకు అమ్మినట్లు చదివాం!

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
మంగళవారం 6-2-2018

గౌరీపరమేశ్వరుల ఉత్సవానికి ఏర్పాట్లు

రోలుగుంట, న్యూస్‌లీడర్: మండల కేంద్రం ఈ నెల 7, 8, 9 తేదీల్లో జరగనున్న శ్రీ గౌరీపరమేశ్వరుల ఉత్సవ నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో రోడ్డు పొడవునా సుమారు రూ.3లక్షల వ్యయంతో భారీ విద్యుత్ అలంకరణ చేశారు. ప్రత్యేకంగా దేవతామూర్తుల రూపంలో విద్యుత్ సెట్టింగ్‌లు రూపొందిస్తున్నారు. ఉత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో బాల, బాలికలకు కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల వారు తమ వివరాలను 8074169316, 9154534645, 9618662054 నంబర్లకు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

నూకాంబిక ఆలయంలో వేలం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

పాత బకాయిలను చెల్లించి శ్రీ నూకాంబిక దేవస్థానంలో గల వివిధ పనుల నిమిత్తం టెండర్లల్లో పాల్గొనాలని ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సుజాత తెలిపారు. సోమవారం ఉదయం స్థానిక నూకాంబిక అమ్మవారి ఆలయ కల్యాణ మండపంలో కొత్త అమావాస్య జాతరను పురస్కరించుకొని 18 పనులకు గాను బహిరంగ వేలంను ఆమె ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో శ్రీ అమ్మవారికి భక్తులచే సమర్పించబడి వదిలివేసిన చీరలు, రవికలు, దేవస్థానంచే నిర్ణయించిన ప్రదేశంలో ఫోటోలు, క్యాసెట్‌లు, యంత్రంలు విక్రయించేకునే హక్కు, కొబ్బరిచెక్కలు నిల్వ చేసుకునే హక్కు, అమ్మవారికి భక్తులు సమర్పించగా వచ్చిన తలనీలాలు తీసుకునే హక్కు, అమ్మవారికి భక్తులచే సమర్పించబడి వదిలివేసిన వప్పులు, గాజులు వగైరాలు నిల్వ చేసుకునే హక్కు, ఖాళీ డబ్బాలు, గోనె సంచిలు తీసుకునే హక్కు, జాతర స్థలం ఒక ఎకరా 10 సెంట్లు, జాతర స్థలం రెండెకరాల పది సెంట్లు , కొబ్బరిచెట్లు, ఫలసాయం హక్కు, రసవర్గములు, షాపులు ఒకటి నుంచి 22 వరకు విడివిడిగా వేలం పాట, షాపునంబరు 23, వస్త్రముల సరఫరా, ఫోటోలు సరఫరా, షామియానాలు, కుర్చీలు, వగైరా సరఫరా, పువ్వులు, పూలదండలు, పుష్పాలంకరణ, విద్యుత్ దీపాలంకరణకు సంబంధించి వేలం పాటలను సోమవారం ఆలయకల్యాణ మండపంలో నిర్వహించారు. గత ఏడాది 20లక్షల 20వేలు అమ్మవారికి భక్తులచే సమర్పించబడి వదిలివేసిన


వేలం పాటలో పాల్గొన్న అధికారులు, టీడీపీ నాయకులు

చీరలు,రవికలకు ఈ ఏడాది 24 లక్షల 20వేల రూపాయలకు శ్రీనివాసరావు అనే పాటదారుడు పాటను దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ ఎన్.సుజాత, ఆలయ అభివృద్ధి కమిటీసభ్యులు బుద్ధ నాగజగదీశ్వరరావు, కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, టీఎస్ఎంకె జోగినాయుడు, ఆడారి జగన్నాథరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, ఈవోలు కె. శ్రీనివాసరావు, పీఎల్ఎన్ రాజు, జి.వి.రమాభాయి, దేవాదాయశాఖ ఇన్‌స్పెక్టర్లు శ్రీనివాసరాజు, కె.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార ఉపకులాలను ఎస్టీలో చేర్చాలి

మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్ :

నెయ్యల కులస్థులతో పాటు మత్స్యకారులకు చెందిన 14 తెగలను ఎస్టీ జాబితాలోకి చేర్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు అన్నారు. పట్టణంలోని రింగురోడ్డులోని ఎన్టీఆర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం సాయంత్రం అనకాపల్లి నెయ్యల కుల మహాసభ జరిగింది. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా నెయ్యలకుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాండ్రంకి సోమశేఖర్‌ను ఘనంగా సత్కరించారు. అంతకుముందు నిర్వహించిన సమావేశంలో జనార్ధనరావు మాట్లాడుతూ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్న మత్స్యకార ఉప సంఘ కులాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు ఎస్టీలోకి చేర్చుతామని హామీ ఇచ్చినా అమలు చేయలేదని ఆరోపించారు. దేశంలో 18 రాష్ట్రాల్లో మత్స్యకార ఉపకులాలు ఎస్టీల్లో ఉన్నాయన్న సంగతిని గుర్తు చేశారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ, రాష్ట్రపతి సొంత రాష్ట్రాల్లో ఈ 14 ఉప కులాలు ఎస్టీ జాబితాలో ఉన్నాయనే సంగతిని కూడా గుర్తు చేశారు. సభకు అధ్యక్షత వహించిన ఉత్తరాంధ్ర నెయ్యలకుల సంఘం అధ్యక్షుడు సింగిడి సూరిబాబు మాట్లాడుతూ నెయ్యల కులస్థులు ఐక్యమత్యంగా ఉండి రాజకీయంగా ఎదగాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో మన కులం నుంచి ఒక ఎమ్మెల్యే, ఒక ఎంపీని పోటీలోకి నిలిపేందుకు మనమంతా సిద్ధంగా ఉండాలన్నారు. అనకాపల్లి రింగురోడ్డులో నిర్మిస్తున్న రామ మందిరానికి ఉత్తరాంధ్రలోని నెయ్యల కుల సంఘ సభ్యులు సహకరించేలా చొరవ చూపుతామన్నారు. శ్రీకాకుళం జిల్లా నెయ్యల కులసంఘం అధ్యక్షుడు పాండ్రంకి మురళీకృష్ణ మాట్లాడుతూ సంఘంలోని నిరుపేదలను ఆదుకునేలా చొరవ చూపుతామన్నారు. కుల వృత్తులను విడిచిపెట్టి పిల్లలను చదివించి మంచి ఉద్యోగాల్లో స్థిరపడేలా చూడాలన్నారు. సమాచార హక్కు చట్టం రాష్ట్ర అవార్డు గ్రహీత కాండ్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ అనకాపల్లిలోని నెయ్యలకుల సంఘం అభ్యున్నతికి స్వర్గీయ అప్పలరాజు ఎంతో


నెయ్యలకుల జిల్లా అధ్యక్షుడు పాండ్రంకి సోమశేఖర్‌ను సత్కరిస్తున్న మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు

శ్రమించారన్నారు. ఆయన కృషి మేరకే రామాలయం నిర్మాణం జరిగిందని వివరించారు. శ్రీరామమందిరం ట్రస్టీ కోదూరు త్రినాథరావు మాట్లాడుతూ గత 15 ఏళ్ల క్రితం శ్రీ హేమగిరి సత్యనారాయణస్వామి దేవాలయం వద్ద జరిగిన మూడు జిల్లాల నెయ్యలకుల సంఘ సమావేశంలో అప్పటి శాసనసభ్యులు దాడి వీరభద్రరావు నేతృత్వంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు నెయ్యల కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేయడం జరిగిందని సమావేశంలో ఆయన గుర్తు చేశారు. మనమంతా ఐక్యమత్యంగా ఉండి ఎస్టీ జాబితాలో చేర్చే వరకు పోరాటం కొనసాగించాలని త్రినాథరావు అన్నారు. సన్మానగ్రహీత పాండ్రంకి సోమశేఖర్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం రింగురోడ్డులో నిర్మిస్తున్న రామాలయం విగ్రహాలకు రెండు కేజీల వెండిని బహుకరిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బడే గొరేశ్వరి, శ్రీరామ మందిరం మేనేజింగ్ ట్రస్టీ ఏడువాక సూర్యనారాయణ, నెయ్యలకుల నాగభూషణం, మురుమళ్ల నాయుడు, పొట్నూరి గోవింద, సింగిడి శ్రీను, కాటా సత్యనారాయణ, జంపా వెంకటరమణ, అంబోలు సత్తిబాబు, రేబాక ఈశ్వర అప్పారావు, అనకాపల్లి జయరాం తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా ధర్మ ప్రచారం



ధర్మ ప్రచారంలో పాల్గొన్న కమిటీ సభ్యులు

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో ఈ నెల ఐదవ తేదీ నుంచి 15వ తేదీ వరకు జరుగు ఇంటింటి ధర్మ ప్రచారాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మహిళా కన్వీనర్ లలిత, మండల మహిళా కన్వీనర్ సుహాసా, కమిటీ సభ్యులు సోమయాజులు, గోపిశెట్టి రాజా, పప్పు ఈశ్వరరావు, డివిజన్ ప్రచారక్ గంగాధర్, మండల ప్రచారక్ ఆర్.సత్యనారాయణ పాల్గొన్నారు.

చెరువు పనులు ప్రారంభం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్: మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలోని మార్టూరు పంచాయతీలో సోమవారం చెరువు పనులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరణం కృష్ణ పాల్గొని చెరువులను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెరువు పనులు గ్రామంలో ఆరు నెలలు ఉంటుందని దాని వలన కూలీలకు ఉపాధి కలుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికీ దినసరి వేతనం చెల్లించే విధంగా కృషి చేస్తానన్నారు.

అనుగ్రహ పాదయాత్రకు ఆదరణ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్: బెంగుళూరుకి చెందిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఎలమంచిలి మండలంలో పలు గ్రామాలలో విదేశీయులచే అనుగ్రహ పాదయాత్ర నిర్వహించబడునని బ్యాక్ టు ద రూట్స్ డైరెక్టర్ వీరపల్లి సుధాకర్ అన్నారు. సోమవారం మండలంలో పద్మనాభరాజుపేటలో గల అన్నా చెల్లల ధార్మిక సంస్థ ప్రాంగణంలో సత్సంగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ వ్యవస్థాపకులు శ్రీరవిశంకర్ గురూజీ ఆశ్రమంలో భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలపై శిక్షణ పొందిన ఎనిమిది దేశాలకు చెందిన విదేశీయులు గ్రామాలలో మన దేశ సంస్కృతిపై తెలిపేందుకు ఈ అనుగ్రహ పాదయాత్ర నిర్వహిస్తున్నారన్నారు. ఇదే రోజు అన్నా చెల్లల అనుగ్రహ తీర్థయాత్రలు ప్రారంభోత్సవం కూడా ఆ సంస్థ ప్రతినిధి మొగ్గా సీతారామయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నారాయణరాజుపేట భక్తులు, పేట బయ్యవరం భక్తులు 150 మంది తీర్థయాత్రకు బయలు దేరారు. గంటపాటు భజన కార్యక్రమంలో పాల్గొని ధ్యానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ లివింగ్ టీచర్ ఎ.గంగాధర్, ఆర్.నర్సింహాచార్యులు పీవీ గిరి పాల్గొన్నారు.


సత్సంగ్‌లో పాల్గొన్న విదేశీయులు

డైట్‌లో వర్క్‌షాప్ ప్రారంభం

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

స్థానిక డైట్ ఇంజనీరింగ్ కాలేజీలో సోమవారం ఎంబెడైడ్ సిస్టమ్స్ - ఐఓటి పై బిటెక్ ఫైనలియర్ ఇసిఇ విద్యార్థులకు మూడు రోజుల వర్క్‌షాప్‌లో భాగంగా ఏపీఎస్ఎస్‌డీసీ వారి ఆధ్వర్యంలో మొదటిరోజు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో హెచ్ఓడి ఇసిఇ బి.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో ఐఓటిలో ఎంబెడ్డెడ్ సిస్టమ్స్ ముఖ్యపాత్ర వహిస్తుందని ఈ వర్క్‌షాప్ కోర్ కంపెనీలలో ఉద్యోగాలు పొందడానికి ఎంతో ఉపకరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రీసోర్స్ పర్సన్స్ ఈ వర్క్‌షాప్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్. ప్రభాకర్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిఎస్ ఈశ్వరరావు, రీసోర్స్‌పర్సన్స్ ఉమా మహేశ్వరరావు, డి.కళ్యాణ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం


హాజరైన విద్యార్థులు

బొగ్గు లారీల నుంచి ప్రజలను కాపాడండి

పరవాడ, న్యూస్‌లీడర్:

మండలంలో గల జీవీఎంసీ 56వ వార్డు పరిధి లంకెలపాలెం కూడలి వద్ద బొగ్గు, దుమ్ము, దూళి వంటి కాలుష్యం నుంచి కాపాడాలని సోమవారం ర్యాలీ సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు జిల్లా ఉపాధ్య క్షుడు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బొగ్గు లారీల వల్ల రోడ్లే కాకుండా ప్రజలు నివసించే ఇళ్లలో కూడా దుమ్ము దూళి చేరడంతో ప్రజలు అనారోగ్యంతో పాటు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పెద ముషి ిలివాడ నుంచి లంకెలపాలెం, పరవాడ, ఊటగెడ్డ మీదుగా హిందూజా పవర్ ప్రాజెక్టు వెళ్తున్న బొగ్గు లారీలు వందలకొద్దీ వెళుతుండడంతో రోడ్లపై దుమ్ము, దూళి రావడమే కాకుండా రోడ్లన్నీ శిథిలమవుతు న్నాయని ఆయన తెలిపారు. ఈ సమస్యలపై గతంలో లంకెపాలెం కూడలిలో నిరాహార దీక్షలు చేసినప్పటికీ స్థానిక ఎమ్మెల్యే, అధికారులు తూతూమంత్రంగా మనుషులను బట్టి తుడిపించడం దురదృష్టకరమన్నారు. అధికారులు కార్యాలయాలు మూసుకొని పనిచేసుకున్నా దుమ్ముదూళి అధికంగా కావడంతో అధికారులు కూడా తలుపులు మూసుకొని వారి విధులు నిర్వహించాల్సి వస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని శిథిలమైన రోడ్లను వెంటనే బాగుచేయాలని, కాలుష్య కోరల నుంచి ప్రజల కాపాడాలని ఆయన కోరారు. లేదంటే సీఐటీయూ, సీపీఎం, అఖిలపక్ష సంఘాలు, విద్యార్థిని, విద్యార్థులతో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోటూరు సన్యాసినా యుడు, పి.మాణిక్యం, ఆటో వర్కర్స్ యూనియన్ తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు

7న కలక్టరేట్ ముట్టడి

ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు మంగరాజు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:



గతంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు ఎస్సీ వర్గీకరణ చేసి మాదిగలకు న్యాయం చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఈ మాటను తప్పారని ఎంఆర్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు కట్టమూరి మంగరాజు ఒక ప్రకటనలో ఆరోపించారు. ఆ తరుణంలో 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీకి రాష్ట్రంలో మాదిగలందరూ చంద్రబాబు పాదయాత్రలో పాల్గొని ఆయన విజయానికి కృషి చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక చంద్రబాబునాయుడు మాదిగలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయలేదన్నారు. అందుకుగాను 7న రాష్ట్రంలో అన్ని కలక్టరేట్‌లను ముట్టడించాలని మందకృష్ణ ఇచ్చిన పిలుపు మేరకు విశాఖ కలక్టరేట్‌ను ముట్టడించేందుకు జిల్లాలోని మాదిగ కులస్థులందరూ పాల్గొవాలని మంగరాజు పిలుపునిచ్చారు.

అగ్రిగోల్డ్ బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఇ.వి. నాయుడు

అనకాపల్లి, న్యూస్‌లీడర్ :

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్‌లో నాలుగు వేల కోట్లు కేటాయించి అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఇ.వి. నాయుడు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. స్థానిక కోడుగంటి గోవిందరావు భవనంలో బాధిత సంఘం విస్తృత స్థాయి సమావేశం కరణం మాణిక్యాలరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన నాయుడు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ సంస్థకు అప్పులకన్నా ఆస్తులు విలువే ఎక్కువగా ఉన్నాయని యాజమాన్యం, సీఐడీశాఖ, కోర్టులు అభిప్రాయ పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వమే సంస్థ ఆస్తులు స్వాధీనం చేసుకొని గాని, ఆస్తులు అమ్మిన తర్వాత తిరిగి ప్రభుత్వం తీసుకొనే విధంగా నాలుగువేల కోట్ల రూపాయలు అప్పుగా ఇచ్చి బాధిత కస్టమర్లకు డిపాజిట్లు చెల్లించి ఆత్మహత్యలు నివారించాలని కోరారు. బాధిత సంఘం అనకాపల్లి గౌరవాధ్యక్షుడు వైఎస్ భద్రం మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 15 తేదీల మధ్య మండలాల్లో జీపు జాతాలు నిర్వహించనున్నామన్నారు. అలాగే 19,20,21 తేదీల్లో మండల కేంద్రాల్లో బాధిత కుటుంబాలతో సామూహిక నిరాహారదీక్షలు జరగనున్నాయన్నారు. ఈ సమావేశంలో మొల్లేటి గోపాలరమణ, పీవీఎన్ రాజు, ఎస్.అప్పారావు, జీవీఎన్ మూర్తి, నూకరత్నం, రమణమ్మ, నాగమణి, కోరిబిల్లి రామ అప్పారావు, ఆర్. మురళి, ఎన్నంశెట్టి సూరిబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్‌కు విద్యార్థులు సహకరించాలి

17న స్వచ్ఛభారత్‌ను జయప్రదం చేయండి

బీజేవైఎం జాతీయ కార్యవర్గసభ్యుడు ఆడారి కిషోర్‌కుమార్

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్ :

పట్టణంలో రఘురాంకాలనీ వద్ద గల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జూనియర్ కళాశాలలో సోమవారం ఉదయం బీజేవైఎం జాతీయ కార్యవర్గసభ్యుడు ఆడారి కిషోర్‌కుమార్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛభారత్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో పదివేల మందితో జరగనున్న స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కిషోర్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ అధ్యక్షుడు కోలపర్తి శ్రీనివాసరావు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


స్వచ్ఛభారత్‌లో పాల్గొన్న ఆడారి కిషోర్‌కుమార్

అంబేద్కర్ ఆశయం చంద్రన్న ఆచరణ: ఎమ్మెల్యే

ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

అంబేద్కర్ ఆశయం చంద్రన్న ఆచరణ అని, తెలుగు దేశం పార్టీ దళితులకు అండగా ఉంటుంది అని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఈ మేరకు స్థానిక జీవీఎంసీ 42 వార్డ్ సంజీవయ్య నగర్‌లో చంద్రన్న ముందడుగు దళిత తేజం తెలుగుదేశం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా ఆయన వార్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. తదానంతరం తెలుగు దేశం పార్టీ జెండాను స్థానిక దళితుల కరతాళుల మధ్య ఎగురవేసారు. తదనంతరం దళితులతో కలిసి వారి సమస్యలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసింది అని వాటిని ప్రతి దళిత మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. తెలుగు దేశం పార్టీ భాగస్వామిగా ఉన్న వీపీ సింగ్ ప్రభుత్వం అంబేద్కర్ చిత్రపటాన్ని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ఆవిష్కరించడం జరిగిందని గుర్తు చేసారు. రూ.16 వేల కోట్లతో లోటును నెత్తిన పెట్టి రాష్ట్రాన్ని విడదీశారన్నారు. డ్వాక్రా రుణమాఫీ ద్వారా దళిత మహిళలు లబ్ధి పొందారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దాదాపు 3లక్షల మందికి స్వయం ఉపాధి లభించిందని పేర్కొన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీం ద్వారా 19 లక్షల మందికి ఇళ్లు మంజూరు చేశారు. ఇందులో దళితులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్, ఎస్సీ కమిషన్, ఫుడ్ కమిషన్, మాలలకు ఇవ్వగా హౌసింగ్ కార్పొరేషన్ లీడ్ క్యాప్ మాదిగలకు టీడీపీ హయాంలో ఇవ్వడం జరిగిందన్నారు. మాదిగలకు రెండు ఎమ్మెల్సీలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తెలుగుదేశం మాదిగలకు అన్యాయం చేసిందని అబద్ధాలు ప్రతిపక్షాలు ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. కనుక వైసీపీ దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని దళిత ఐక్యత కాపాడుకుంటూ మరింత అభివృద్ధి సాధించాలని ముందుడి వేసేందుకు అందరూ సమన్వయంగా దళితులు చంద్రన్నకు అండగా ఉండాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. అనంతరం వార్డులో ఉన్న వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కామాకుల నాగేశ్వరావు, కార్యదర్శి బలభద్రాజు, టీడీపీ నగరకార్యదర్శి వెంకు మహంతి చంద్రశేఖర్, శరత్ చంద్రన్ బాబు, మహీపతిరావు అధికసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



6న నల్లమారమ్మతల్లి జాతర మహోత్సవం

కమిటీ గౌరవాధ్యక్షుడు మళ్ల శ్రీనివాసరావు

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:

గత 28 సంవత్సరాలుగా టీఆర్టీకాలనీ గ్రామంలో ఏక రాత్రి ఉత్సవంగా ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ నల్లమారమ్మజాతర మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడునని కమిటీ గౌరవాధ్యక్షుడు మళ్ల శ్రీనివాసరావు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు సరిసా భాస్కరరావు తెలిపారు. సోమవారం రాత్రి పది గంటలకు కశింకోట వాస్తవ్యులచే అమ్మవారి పుట్టుకపటనం ఘనంగా నిర్వహించబడునన్నారు. గ్రామకమిటీ, యువసేన యూత్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి తొమ్మిది గంటల నుంచి దమ్ము న్న డాన్స్ షో, నల్లమారమ్మ గుడి వద్ద తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు, తెలుగు యువత ఆధ్వర్యంలో జనతాగ్యాంగ్, మళ్ల శ్రీను ఇంటి వద్ద రచ్చ రంబోలా డాన్స్, ఆడారి సత్తిబాబు ఇంటి వద్ద డేర్ టు డాన్స్ ఎటాక్, గంటానగర్‌లో మీకు న్యాయం చేస్తాం జిల్‌జిల్‌జిగాజిగా అనే పలు కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగిందని వీరు తెలిపారు.

రామాలయం వద్ద రాత్రి 12 గంటలకు మందుగుండు సీతారామయ్యగారి బాణసంచా హంగా మా, అర్బన్ జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షుడు మళ్ల సురేంద్ర, క్వాలిటీ స్వీట్స్ బేకరీ హెూం ఫుడ్స్ వారి సహకారంతో కాల్చబడునన్నారు. పురప్రజలందరూ అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరిం చాలని కమిటీ నిర్వాహకులు కోరారు.

ఏపీఐఐసీలో కేంద్ర బృందం పర్యటన

అచ్యుతాపురం, న్యూస్‌లీడర్:



మండల కేంద్రంలో ఏపీఐఐసీ కార్యాలయంలో సోమవారం కేంద్ర బృందం పర్యటన జరిగింది సెజ్ కాల్నియం రాక కొరకు పరిశ్రమలతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటుచేసిన పరిశ్రమల పై విచారణ చేపట్టడానికి కేంద్ర బృందం సోమవారం స్థానిక సెజ్ లో పర్యటించారు ముందుగా సెజ్ కార్యాలయంలో అధికారుతో సమావేశమయ్యారు. కేంద్ర బృందం సెజ్ పరిశ్రమలు వాటి ఉత్పత్తులు కాలుష్యం వెదజల్లిన పరిశ్రమలు వివరాలు తెలిపే అనంతరం వివిధ పార్టీలకు చెందిన సమావేశం వారి అభిప్రాయాలు ఓపిగ్గా విని కంపెనీ ప్రతినిధులు సెజ్ పర్యటించి వాటిపై వివరాలు తెలుసుకున్నారు

ఓటరు జాబితా సవరణకు 14 వరకు గడువు



ఎన్ఏడీ, న్యూస్‌లీడర్:

(పీఎస్) స్థాయిలో ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని జోన్ 4 జోనల్ కమిషనర్ సత్యనారాయణ 61,62 బూత్‌లను పరిశీలించారు. పరిశీలించారు. ఇటీవల కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఆర్‌పీ సిసోడియా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో ఆయన వివరాలు వెల్లడించరని పేర్కొన్నారు. ఓటరు జాబితాల సవరణకు ఈ నెల 14 వరకూ గడువు ఉందని చెప్పారు. గత జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన వారి పేర్లను జాబితాలో చేరుస్తామని, బదిలీలపై ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారి పేర్ల నమోదు, ఒక కేంద్రం నుంచి మరోకేంద్రానికి, ఒక నియోజకవర్గం నుంచి మరో నియోజకవర్గానికి బదిలీలు, మార్పులు, చేర్పులు వంటివి చేయనున్నట్లు పేర్కొన్నారు. పరిశీలకుడిగా సీనియర్ ఐఏఎస్ నియామకం ఓటరు జాబితాల సవరణ ప్రక్రియను పరిశీలించేందుకు సీనియర్ ఐఏఎస్ అధికారి, సాంఘిక సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస్.రావత్‌ను ఎన్నికల సంఘం నియమించిందని చెప్పారు. ఆయన త్వరలో విశాఖకు వస్తారని చెప్పారు. జనవరి 14 నుంచి 23 వరకు జిల్లా వ్యాప్తంగా 21, 439 దరఖాస్తులొచ్చాయని, వాటి పరిశీలన జరుగుతోందని చెప్పారు. 7,766 బోగస్ ఓట్లను గుర్తించి రద్దు చేశామన్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఓటరుగా నమోదుతో పాటు మార్పులు, చేర్పుల దరఖాస్తులను చేసుకోవచ్చని, ఇంటి చిరునామాలు, తప్పిదాల దిద్దుబాటుకు దరఖాస్తులు చేయవచ్చని వివరించారు.

నెయ్యల తెగ జిల్లా కార్యవర్గం ఎన్నిక

అనకాపల్లిటౌన్, న్యూస్‌లీడర్ : స్థానిక రింగురోడ్డు నెయ్యలవీధి కల్యాణ మండపంలో ఆదివారం రాత్రి జరిగిన ఉత్తరాంధ్ర నెయ్యల కులస్థుల సమావేశంలో విశాఖజిల్లా నూతన కార్యవర్గాన్ని పాండ్రంకి సోమశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. నెయ్యల కుల విశాఖ జిల్లా అధ్యక్షుడుగా సింగిడి నూకరాజు, ప్రధానకార్యదర్శిగా నెయ్యల నాగభూషణం, ఉపాధ్యక్షుడుగా జంపా శ్రీను (పాడేరు), పాలేపు కనకరాజు (విశాఖ సిటీ), నెయ్యల జ్యోతి (కంచరపాలెం), రేబాక ఈశ్వర అప్పారావు (అనకాపల్లి), సహాయ కార్యదర్శులుగా నెయ్యల చలపతి (గాజువాక), అనకాపల్లి జయరాం (అనకాపల్లి), బేరా శ్రీను (హరిపాలెం), కోదూరు కొండలరావు (మాడుగుల), కార్యనిర్వహణ కార్యదర్శులు మురుమళ్ల శ్రీను (చిన్నాపురం), వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కోదూరు త్రినాథరావు (అనకాపల్లి), గౌరవాధ్యక్షుడుగా ఏడువాక సూర్యనారాయణ (అనకాపల్లి), సలహాదారునిగా బేరా సాంబమూర్తి (హరిపాలెం), కోశాధికారిగా పోలాకి రాజారావు (విశాఖ), సహాయ కోశాధికారిగా సిద్ధాంతపు రవి (చిట్టివలస), సింగిడి గురువులు (పద్మనాభం)లు ఎన్నికయ్యారు.

7న టెట్ నమూనా పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్) నమూనా పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు కె.సోమునాయుడు తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను విడుదల చేసారు. పరీక్ష హాజరుకాలసిన అభ్యర్థులు తమ పేర్లను 96421 94103, 94909 44049, 73822 72842 నెంబర్లను ఫోన్ చేసి సంప్రదించాల్సిందిగా కోరారు



పోస్టర్ విడుదల చేస్తున్న దృశ్యం

గాయత్రీలో ముగిసిన విద్యా, వైజ్ఞానిక లలిత కళల ప్రదర్శన



సభలో మాట్లాడుతున్న వక్తలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : గాయత్రీ విద్యాపరిషత్ ఎంఎల్‌బీటీ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యా, వైజ్ఞానిక లలిత కళల ప్రదర్శన ఘనంగా ముగిసాయి. ఈ ప్రదర్శనలో 300నమూనాలు విద్యార్థులు ప్రదర్శించినట్టు సంస్థ ఆచార్య రాజగణపతి తెలిపారు. చిన్నారుల ప్రతిభకు ఈ ప్రదర్శనకు ఓ మచ్చుతునకగా సంస్థ ఉపాధ్యక్షుడు ఆచార్య దక్షిణామూర్తి అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో గెలుపొందిన భావనా మణిజ్యోతి, కె.గాయత్రి, కె.స్వాతిక, పి.సుజాతకు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో డీవీఎస్. కామేశ్వరరావు, పాఠశాల కార్యదర్శి వేదుల శ్రీరామమూర్తి, ప్రిన్సిపాల్ కె.మధురవాణి, పి.వసుంధరతో పాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సేవతోనే జీవితం సార్థకం

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : సేవతోనే మానవ జీవతం సార్థకత అవుతుందని లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డీఎస్ఎన్‌వీ. వర్మ అన్నారు. లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ కమిటీ ఆధ్వర్యంలో హోటల్ రాక్‌డేల్‌లో జరిగిన సభ్యుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరి సహకారంతో ఆరునెలల్లో రూ.10లక్షలు వెచ్చింది నగరంలో పలుప్రాంతా ల్లో సేవకార్యక్రమాలు నిర్వహించడం ప్రశంసనీయ మన్నారు. భవిష్యత్‌లో ఇదే తరహాలో మరిన్ని సేవాకార్యక్రమాలు చేపట్టాలని ఆయన సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ నార్త్ ఈస్ట్ ప్రొగ్రామ్ చైర్‌పర్సన్ లయన్ కె.టి. సుబ్రహ్మణ్యం గుప్తా, సర్వీసెస్ చైర్‌పర్సన్ లయన్ సోమరాజు, లయన్ నరసింహారాజు , అధ్యక్షులు కడిమిశెట్టి గాంధీ, కోశాధికారి కె.రాధ, అసోసియేషన్ మెంబర్ ఎంవీ.రాజశేఖర్, క్లబ్ ప్రతినిధులు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లయన్ డీఎస్ఎన్‌వీ.వర్మ

ఫలించిన ఇండోర్ స్టేడియం కల

నరసన్నపేట, న్యూస్‌లీడర్ ఇండోర్ స్టేడియం ఇక వచ్చినట్లేనని సర్పంచ్ గొద్దు చిట్టిబాబు అన్నారు. ఇండోర్ స్టేడియం కోసం గత 2 దశాబ్దల నుంచి ఇండోర్ స్టేడియం నిర్మించాలని క్రీడాకారులు అనేక సందర్భంలలో మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు, ధర్మాన క్రిష్ణ దాస్ ఇదిగో అదిగో అంటు కాలయా పన చేసారని చివరకు టీడీపీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు,ఎంపి కింజరాపు అచ్చెయన్నాయుడు కృషి ఫలితంగా నరసన్నపేటకు ఇండోర్ స్టేడియం మంజూరు కోసం పట్టుదల కృషితో క్రీడాకారులు ఆశయం ఫలించిందని చిట్టిబాబు తెలిపారు. స్టేడియంకు 5 ఎకరాలు ,పెట్రోల్ బంకు 50 సెంట్లు,రైతు బజారకు ఎకర కేటాయించగ మిగిత ఎకర 50 సెంట్లు ఇతర



అవసరాలుకు వినియోగించుటకు కేటాయించడం జరిగిందని చిట్టిబాబు తెలిపారు. జూలైనాటికి స్టేడియం పూర్తి చేయాలని నిర్ణయించినట్లు చిట్టిబాబు తెలిపారు. ఈ సందర్భంగా చేరువు పనులను ఆయన పరిశీలించారు.

సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

టెక్కలి న్యూస్‌లీడర్: టెక్కలి లో స్థానిక భవాని నాగర్ ఎన్నోఏళ్లగా భవానీ నగర్ అభివృద్ధికి నోచుకోని భవానీ నగర్ వాసుల కల నెరవేరింది మంత్రి అచ్చెనాయుడు అదేశాలు మేరకు సుమారు ఇరవై లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శంకుస్థాపన చేపట్టిన సర్పంచ్ బెహారా కృష్ణవేణి, స్థానిక ఎంపీటీసీలు మమిడి రాము, ఇంగుడ సోమేశ్వరరావు, వార్డు మెంబర్లు దోని కొండలరావు ,దళ్లి ప్రసాద్ ,మామిడి నారాయణ, పేర మురళి ధర్ ,ఎస్ జే రామ్ ప్రసాద్, గున్న రమణ,పి గిరిశ్వర్, జిరు వెంకటరెడ్డి పలువురు నాయకులు.కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు.

ఘనంగా బల్లల పండుగ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : కొండయ్యవలస గ్రామంలో బొడ్రమాంబ రజక వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చాకలి రేవు వద్ద గ్రామ రజకులు బల్లల పండుగ ఘనంగా నిర్వహించారు. వారి దైవమైన వీరభద్రస్వామి, ముడివేల మాచాయ్యలకు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో 56వ వార్డు బీసీ సెల్ అధ్యక్షుడు సింగిడి సింహాచలం, బీజేపీ అధ్యక్షుడు తాతారావు, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ రజక సంఘం నాయకులు సత్యనారాయణ, సంతోషి, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

సెమీస్‌కు చేరుకున్న ఫుట్‌బాల్ టోర్నీ

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఈ నెల రెండవ తేదీ నుంచి ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ మైదానంలో జరుగుతున్న జి. సత్యనారాయణ మెమోరి యల్ ఉత్తరాంధ్ర ఆహ్వాన ఫుట్‌బాల్ టోర్నమెంట్ సెమీస్‌కు చేరుకొంది. నిర్విరామంగా మొత్తం ఏడు జట్లు తలపడగా నాలుగు జట్లు సెమీ ఫైనల్స్‌కు చేరుకున్నాయి ఎస్‌కేఎంఎల్ సీసీ చినవాల్తేరు, శ్రీకాకుళం జిల్లా, కోటపాడి ఫుట్‌బాల్ క్లబ్ జట్లు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో సెమీస్‌లో తలబడతాయి. అనంతరం ఫైనల్స్ వుంటుంది. అరుణామెమోరియల్ (కోట వీధి) ఆంధ్రాయూనివర్సిటీ స్టాఫ్ మ్యాచ్‌కు వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు, గంట్ల శ్రీనుబాబు, కార్యదర్శి సోడిశెట్టి దుర్గారావు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాలిఎన్ ఫుట్‌బాల్‌క్లబ్ ఈ టోర్నీని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కొనియాడారు. ప్రపంచంలోనే ఫుట్‌బాల్‌కు మంచి క్రేజీ వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో



వీజేఎఫ్ ఉపాధ్యక్షుడు టి. నానాజీ ఆర్గనైజర్స్ మారుతీ శ్రీధర్, మారుతీ శ్రీనివాస్, డి. రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఐరా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపులు



టెక్కలి న్యూస్ లీడర్: శ్రీకాకుళం జిల్లా టెక్కలి డివిజన్ పరిధిలో ఐరా (ఆలిండియా రిపోర్టర్స్ అసోసియేషన్) పలాసలో ఐరా పాత్రికేయ మిత్రులతో మాట్లాడుతున్న శ్రీకాకుళం జిల్లా ఐరా ఇన్‌చార్జి అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ ఆనందరావు మాట్లాడుతూ. ఐరా ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించాలని నిర్ణయించారు. పాత్రికేయుల సమస్యలపై సభ్యులతో మాట్లాడి డివిజన్ కమిటి, జిల్లా, రాష్ట్ర కమిటీల దృష్టిలో ఉంచి వాటిని దక్షిణ భారతదేశం అధ్యక్షుడు బి.వి బాబుకు తెలిపారు. ఈ మధ్యకాలంలో పలాస మండలంలో ప్రజాశక్తి విలేకరిగా పనిచేస్తు మృతి చెందిన రామారావు కుటుంబానికి ఐరా తరుపున ఆర్థిక సాయం చేయాలని కమిటి అంగీకరించింది. పాత్రికేయుల కోసం ఐరా ముందుండాలనేది అందరి కోరిక. ఈకార్యక్రమంలో ఐరా ఉత్తరాంధ్ర పాత్రికేయులు హాజరయ్యారు.

క్యాన్సర్‌పై అవగాహన అవసరం

గాజువాక, న్యూస్‌లీడర్: ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా అగనంపూడి హెూమి బాబా క్యాన్సర్ హాస్పటల్ ఆవరణలో పూలకుండీలను ఏర్పాటు చేశారు. ఫార్మాసిటీ కాలనీ దీపవానిపాలెం గ్రామ ఆరాధ్యదేవత శ్రీశ్రీశ్రీ పెంటమాంబ ఆలయ వ్యవస్థాపకులు దిప్పచిన వెంకటరణ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ క్యాన్సర్‌పై జనాలుకు పూర్తి అవగాహన కలిగించేందుకు క్యాన్సర్ డేను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నారని, ధూమపానం, మద్యపానం, పోగాకు పోగాకు నమలడం వతన క్యాన్సర్‌కు గురి అవుతున్నారని ముఖ్యంగా అవగాహన లేక మహిళలు రొమ్ము క్యాన్సర్ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఇటువంటి వ్యాధి సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ఎస్సీ టీడీపీ బీసీ సెల్ సింగడి సింహాచలం ఎస్‌సీ సెల్ కార్యదర్శి కసిపల్లి శ్రీనివాసరావు, దొప్ప వెంకటరమణ, దొప్ప కొండమ్మ, దొప్ప దేముడు, దొప్ప నానాజీ, దొప్ప శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



పూలకుండీలు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

చైల్డ్‌లైన్ సేవలు విస్తృత పరచాలి



డాక్టర్ అనితను అభినందిస్తున్న గొండుశీతారం తదితరులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : జిల్లా వ్యాప్తంగా 24గంటలు 1098 సేవలను నిలిపివేసిన చైల్డ్‌లైన్ సేవలను పునరుద్ధరించడానికి చర్యలు చేపట్టడం హర్షణీయమని రాష్ట్ర చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ చర్యలు చేపట్టిందని ఆసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారం అన్నారు.అల్లిపురంలో సీడ్ సంస్థ బాలల సేవలను ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన సీడ్ నిర్వాహకుడువి సూర్యనారాయణరాజ్, డాక్టర్ అనిత, సిబ్బందికి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు. ఈసందర్భంగా సీఆర్‌పీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శీతారాం మాట్లాడుతూ 24గంటలు ప్రభుత్వం తరుపున కంటికి రెప్పలా బాలలను, వారి హక్కుల రక్షణకు అలుపెరగని విధులు నిర్వర్తించాలని కోరారు. ఈ అభినందన కార్యక్రమంలో చైల్డ్‌లైన్ 1098(కొలాబ్) నిర్వాహకులు రాజు, డాక్టర్ అనిత, ప్రతినిధి డేవిడ్‌రాజు, ఏపీసీఆర్ పీఎఫ్ కార్యదర్శ సభ్యురాలు శకుంతల, జిల్లా ఫోరం అధ్యక్షుడు సత్యకుమార్ ఉపాధ్యక్షుడు తిర్లంగి హరి, ప్రధాన కార్యదర్శి జి.వి.కుమార్, సభ్యులు ఎల్లయ్య, హేమసుందర్, బీఎస్.రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి జాతరకు వాకర్స్ క్లబ్ ఏర్పాట్లు

శృంగవరపుకోట,న్యూస్‌లీడర్ : పుణ్యగిరి మహాశివరాత్రి జాతరలో పుణ్యగిరి వాకర్సుక్లబ్ ఆధ్వర్యంలో పులిహెూరా, మజ్జిగ పంపిణీ చేయాలని స్థానిక పుణ్యగిరి వాకర్సు క్లబ్ నిర్ణయించింది. స్థానిక కోర్టు ఎదురుగా ఉన్న పుణ్యగిరి వాకర్సు క్లబ్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో క్లబ్ అధ్యక్షులు బుగత వేంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ ఏటా లాగే ఈసారి కూడా మహాశివరాత్రి మరునాడు ఉదయం పుణ్యగిరి రోడ్డులో సేవా శిబిరం ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. 200 కిలోల పులిహెూరా, 200 లీటర్లు పెరుగు పంపిణీ చేయాలని నిర్ణయించారు. సభ్యులందరూ ఈ కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. వాకర్సు క్రమం తప్పకుండా నడక చేయాలన్నారు. ఎంపీపీ రెడ్డి వెంకన్న మాట్లాడుతూ క్లబ్ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. సామాజికాసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు ఆర్.త్రినాథవు మాట్లాడుతూ ఫాస్టుఫుడ్స్ వల్ల చిన్నవయసుల వారికి సైతం వివిధ రకాల వ్యాధులు వస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా రెండు నెలలుగా ప్రతి ఆదివారం మొలకెత్తిన విత్తనాలతో కూడిన పౌష్టికాహారం వాకర్సుకు పంపిణీ చేస్తున్న గనివాడ సింహాచలాన్ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎస్ నాయుడు, ఆర్.అప్పలనాయుడు, మల్లా రామకృష్ణ, ఎ.మల్లేశ్వరరావు, చీపురుపల్లి వెంకట్రావు, డబ్ల్యు.ఎస్.శర్మ, సిహెచ్.సుబ్బారావు, జి.కృష్ణారావు, పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



ప్రమాదంలో మృతి చెందిన నరసమ్మ

టెక్కలి న్యూస్‌లీడర్: శీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం దండు గోపాలపురం గ్రామంలో ఆర్టీసీ బస్సు ఢీకొని అప్పల నరసమ్మ(45) మహిళ మృతి చెందింది రోడ్డు కి ఇరువైపులా షాపులు ముందుకి రావడంతో పాదచారలకు నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నారని రోడ్డును షాపుల ఆక్రమించుకోవడంతోనే ఈ ప్రమాదం జరిగింది అని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక సేవలో వాకర్స్ ముందజంలో ఉండాలి : డీపీఆర్వో



శ్రీకాకుళం, న్యూస్‌లీడర్ : వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు ఇతోధికంగా చేపట్టాలని తద్వారా పరిశుభ్రమైన సమాజ ఏర్పాటుకు కృషి చేసిన వారమవుతమని శ్రీకాకుళం జిల్లా సమాచార పౌర సం బంధాల శాఖ అధికారి ఎల్. రమేష్ అన్నారు. నగరంలో ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో స్టార్ వాకర్స్ క్లబ్ నూతనకమిటీ సర్వసభ్య సమా వేశం జరిగింది. ఈ కార్యక్రమానికి స్టార్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్. వి.వి.ప్రసాద్ అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి బి.వి.వి.రవిశంకర్ స్వాగతం పలి కారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా డీపీఆర్వో రమేష్ మాట్లా డుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న పిలుపు మేరకు స్వచ్ఛతే సేవ, సం పూర్ణ పారిశుద్ధ్యం, స్వచ్ఛభారత్, పచ్చదనం పరిశుభ్రత, వనం-మనం వంటి కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టి రాష్ట్రంలోనే సేవారంగంలో నెంబర్ వన్ క్లబ్‌గా స్టార్ వాకర్స్ నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్టార్ వా కర్స్ క్లబ్ సమన్వయ కర్త శాసపు జోగినాయుడు, జిల్లా కలెక్టర్ కె.ధ నుంజయరెడ్డి, ప్రతినిధులు కూన వెంకటరమణ మూర్తి, ఎన్. ఉపేంద్ర, జి. ఆనందరావు, ఎస్. సంజీవరావు, డా॥ కె. పాండు రంగారావు, ఐకె రావు, ఊన్న కామేశ్వరరావు, జి. నారాయణరావు, జి. వాసుదేవరావు, గుప్తా, మల్లిబాబు, శాసపు అప్పల నాయుడు, సోమేశ్వరరావు, బరాటం వెంకటరావు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆస్పత్రులకు 'సింగిల్ విండో'తో అనుమతులివ్వాలి

విజయనగరం, న్యూస్‌లీడర్ : సింగిల్ విండో విధానం ద్వారా రాష్ట్రంలోని ప్రైవేట్ ఆస్పత్రు లకు అనుమతులు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ హాస్పటల్ (అప్నా) నర్సింగ్ హెూమ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీహరిరావు కోరారు. విజయనగరంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణపై ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు తమ ఉనికికే ముప్పు తెస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆస్ప త్రి నిర్వహణ అంటే ఈ రోజుల్లో ఆర్థిక భారమేనని ఆయన అన్నారు. ముఖ్యంగా 5 నుండి 50 పడకలు వరకు ఉన్న చిన్న చిన్న ఆస్పత్రులు ప్రభు త్వం నిబంధనల వల్ల మూత పడే దిశగా ఉన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ , పొల్యూషన్ కంట్రోల్‌మెంట్, అగ్నిమాపక విధాన నుండి అను మ తులు పొందడం కష్టంగా మారుతోందన్నారు. సమావేశంలో అప్నా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జయచంద్రనాయుడు , అప్నా రాష్ట్ర కార్యదర్శి అను ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ సురేష్, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ ముత్యంజయరావు, అప్నా జోన్-1 కార్యదర్శి డాక్టర్ వి.ఎస్.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహరిరావు

అనుమానాస్పద మృతి కేసు నమోదు

పూసపాటిరేగ, న్యూస్‌లీడర్ : మండలంలోని చింతపల్లి తీరగ్రామంలో చోటు చేసుకున్న ఘర్షణలో వృద్ధురాలు మేడ పోలమ్మ(68) మృతి చెందింది. దీనిపై అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కళాధర్ తెలిపారు. పోలీసులు అందించిన వివరాల ప్రకారం.. ఈ గ్రామంలో పోలమ్మ మనుమరాలు దానయ్యమ్మకు చిల్లంగి గుణం ఉందంటూ మైలపల్లి తాత కుటుంబీకులు ఆరోపించడంతో గతంలో గొడవపడ్డారు. ఇదే విషయమై అడగడానికి దాన్యయ్యమ్మ భర్త లచ్చన్న వారి ఇంటికి వెళ్లాడు. లేనిపోని అనుమానాలు వ్యక్తం చేసి ఇబ్బందులకు గురిచేయడం తగదంటూ వారిని నిలదీసి తిరిగి ఇంటికి వచ్చేశాడు. ఆ తర్వాత లచ్చన్న వద్దకు మైలపల్లి తాత కుటుంబీకులు వచ్చి గొడవకు వచ్చారు. ఆ సమయంలో ఇంటి వద్ద పోలమ్మ కుమార్తె బెవర నర్సమ్మ ఉంది. ఇరువర్గాల వారు కేకలు వేసుకుంటూ తోసుకున్నారు. ఈ పెనుగులాటలో పోలమ్మ గుండెనొప్పి వచ్చి పడిపోయింది. వెంటనే వైద్యుని పిలిచి పరీక్షించగా అప్పటికే ఆమె మృతి చెందింది. మైలపల్లి తాత కుటుంబీకులు కాశోదుతో పాటు మరికొందరు తోపులాటకు దిగడం వల్లే పోలమ్మ మృతి చెందినట్లు ఆమె కుమార్తె నర్సమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు అనుమానాస్పద మృతిగాకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కళాధర్ చెప్పారు.

ఇక కస్తూర్బాల్లో ఇంటర్ విద్యాబోధన

చీపురుపల్లి, న్యూస్‌లీడర్ : గ్రామీణ ప్రాంత విద్యార్థినులకు సకల సౌకర్యాలతో కూడిన ఇంటర్ విద్యను అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా జిల్లాలో మూడు కేజీబీవీలను ఎంపిక చేసింది. దీనికి సంబంధించి ఉత్తర్వులను జారీ చేసింది. పేదరికంతో చదువును మధ్యలో మానేసిన ఆడపిల్లలను చేర్పించి అన్ని సౌకర్యాలతో కూడిన విద్యను అందించడానికి కేజీబీవీలను నిర్వహిస్తోంది. వీటిని మరింత బలోపేతం చేసేందుకు మరో అడుగు ముందుకు వేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి పైలట్ ప్రాజెక్టుగా కొన్ని కేజీబీవీల్లో బాలికలకు ఇంటర్ విద్యను అందించాలని నిర్ణయించింది. దీనికి జిల్లాలో చీపురుపల్లి, విజయనగరం, గజపతినగరం విద్యాలయాలు ఎంపికయ్యాయి. 2018-19 విద్యా సంవత్సరంలో ఇంటర్ ప్రవేశాలు జరగున్నాయి. దీంతో గ్రామీణ ప్రాంత, పేద విద్యార్థినులు ఇంటర్ చదువుకోవడానికి అవకాశం ఏర్పడనుంది. ఈ విద్యా సంవత్సరమే ఇంటర్ విద్యను ప్రవేశపెట్టాలని గత ఏడాది ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు జిల్లాకో కేజీబీవీ ఎంపికైంది. ఆ తరువాత మరి కొన్నింటిని ఎంపిక చేసినా.. పలు కారణాల నేపథ్యంలో రాష్ట్రమంతా ఎక్కడా అమలు కాలేదు. తాజాగా రాష్ట్ర మానవ వనరులశాఖ తుది నిర?యం తీసుకుంది. ఈమేరకు వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీబీవీల్లో ఇంటర్ విద్య అమలుకు ఎస్ఎస్ఏ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలోని మూడు చోట్ల ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. కేజీబీవీల్లో ప్రవేశాలు ఎలా కల్పిస్తారు, ఏఏ గ్రూపులు ఉంటాయి, ఎంత మంది విద్యార్థినులకు అవకాశం కల్పిస్తారు.. వంటి అంశాలపై ఇంకా మార్గదర్శకాలు విడుదల కావలసి ఉంది. ప్రస్తుతం కేజీబీవీల్లో ఆరు నుంచి పదో తరగతి వరకు బోధిస్తున్నారు. ఒక్కో తరగతికి 40 మంది విద్యార్థినులు ఉంటున్నారు. ఒక్కో విద్యాలయంలో దాదాపు 200 మంది బాలికలు విద్య అభ్యసిస్తున్నారు.

గిరిజన బాలింత మృతిపై అనుమానాలు..!

పాచిపెంట, న్యూస్‌లీడర్ : పాచిపెంట మండలం ఆజూరు పంచాయతీ చాకిరేవువలస గ్రామానికి చెందిన గిరిజన బాలింత, గ్రామ అంగన్‌వాడీ కార్యకర్త బద్నాన పార్వతి(24) మృతిపై అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి.చాకిరేవువలస మండలం సరిహద్దు ఒడిశాకు దగ్గరగా ఉండటంతో బాలింత మృతిని అధికారులు గోప్యంగా ఉంచారని విమర్శలు విన్పిస్తున్నాయి. పార్వతి మృతికికారణాలు అన్వేషించాల్సి ఉందని పలువురు అభిప్రాయాలు వ్యక్తం చేశారు వివరాలులోకి వెళ్తే.. గత నెల 29 అర్ధరాత్రి దాటిన సమయంలో పార్వతి పురిటినొప్పిలతో బాధపడుతూ చనిపోయిన మగ బిడ్డకు జన్మనిచ్చిందని, ఇది ఆమెకు నాలుగో సంతానమని, ప్రసవించిన కొన్ని నిముషాలకే పార్వతి కన్ను మూసిందని గ్రామస్థులు చెబుతున్నారు. బాలింత పార్వతి మృతిచెందినట్లు సమాచారం రావడంతో అదే నెల 31న ఐసీడీఎస్, వైద్యశాఖలకు చెందిన అధికారులు గ్రామానికి వెళ్లి పార్వతి మృతిపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. పార్వతిమృతిపై గ్రామంలో మరో సారి విచారణ జరిపినట్లు తెలుస్తోంది. పార్వతి ప్రసవ తేదిని ముందస్తుగా వైద్య సిబ్బంది తెలియజేయక పోవడంతో మృతికి కారణమని ఆరోపణ లు విన్పిస్తున్నాయి. పార్వతి మృతిపై పాచిపెంట పీహెచ్‌సీ ఇన్‌ఛార్జి వైద్యులు సంతోషరూపను చరవాణిలో సంప్రదించగా గత నెలలో జరిగిందని, ఈనెల ఒకటో తేది నుంచి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారని, పార్వతి మృతిపై జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు సిబ్బందిని అడిగి తెలుసుకున్నానని, సోమవారం నివేదిక సమర్పించనున్నట్లు తెలిపారు.

20 నుంచి విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

విజయనగరం, న్యూస్‌లీడర్ : విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యల పరిష్కారం పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని ఏపీ విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ఐక్య కార్యచరణ కమిటీ చైర్మన్ పి.కాళి మధుబాబు, ప్రధాన కార్యదర్శి ఎం. బాలకాశీ అన్నారు. హామీలు అమలు చేయని ప్రభుత్వ తీరుకు నిరసనగా ఫిబ్రవరి 20 నుంచి నిరవధిక సమ్మె చేస్తామని తెలిపారు. స్థానిక విటి అగ్రహారం సబ్‌స్టేషన్ వద్ద జిల్లా జేఏసీ ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహించారు. జెఎసి జిల్లా నాయకులు బి.గోవిందరావు, సంతోష్‌కుమార్, ఎం. వెంకటప్పారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కాళి మధుబాబు, బాలకాశీ మాట్లాడారు. ఎన్నికల సందర్భంగా కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యుల రైజ్ చేస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు నాలుగేళ్లయినా పట్టించు కోలేదన్నారు. గడువు ముగిసినా స్పందన లేకపోవడంతో నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని తెలిపారు.సభలో కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతుగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూ నియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.అప్పలసూరి, వైసిపి విద్యుత్ కాంట్రాక్టు కార్మికసంఘం నాయకులు బివికె ప్రసాదరావు, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు వి.కృష్ణరాజు తదితరులు కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అధిక సంఖ్యలో కాంట్రాక్టు ఉద్యోగులు హాజరయ్యారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్

ఏడేళ్ల చిన్నారి ఉత్తరానికి.. ట్రంప్ సమాధానం



వాషింగ్టన్:

తుపాకీ కాల్పుల్లో ప్రాణ స్నేహితుడిని కోల్పోయిన ఓ చిన్నారి.. పిల్లల రక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అని ప్రశ్నిస్తూ ఏకంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఉత్తరం రాసింది. దానికి ట్రంప్ సమాధానం పంపించారు. సౌత్ కరొలినాలోని టౌన్‌విల్లే పట్టణంలో ఎవా ఓస్లేన్ అనే చిన్నారి.. ఓ వ్యక్తి తుపాకీతో కాల్పులు జరపడం చూసింది. ఆమె చదువుకునే పాఠశాల వద్ద 14ఏళ్ల అబ్బాయి జరిపిన కాల్పుల్లో ఎవా స్నేహితుడు జాకోబ్ సహా ముగ్గురు మరణించారు. పాఠశాల ఆటస్థలంలో ఆడుకుంటున్న జాకోబ్ తీవ్రంగా గాయపడి మూడు రోజుల తర్వాత మరణించాడు. ఈ ఘటన 2016 సెప్టెంబరులో జరిగింది. ఆ ఘటన తర్వాత ఎవా మానసికంగా బాగా కుంగిపోయింది. పాఠశాలకు కూడా పోలేని పరిస్థితి. వైద్యులు ఆమెకు ఇంటి వద్దే చదువు చెప్పించమని సూచించారు. స్నేహితుడి మరణాన్ని మర్చిపోలేని ఎవా 2017 ఆగస్టులో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లేఖ రాసింది. 'డియర్ మిస్టర్ ప్రెసిడెంట్, నా పేరు ఎవా రోస్ ఓస్లేన్. నాకు ఏడేళ్లు. రెండో తరగతి చదువుతున్నాను. గత ఏడాది టౌన్‌విల్లే ఎలిమెంటరీ స్కూల్ దగ్గర జరిగిన కాల్పుల్లో నా స్నేహితుడు జాకోబ్ ప్రాణాలు కోల్పోయాడు. అది చూసి నేను చాలా భయపడ్డాను. జాకోబ్ అంటే నాకు చాలా ఇష్టం. మీరు చిన్నారులకు రక్షణ కల్పిస్తారా? మమ్మల్ని ఎలా కాపాడుతారు? దయచేసి ఇలాంటిది ఎప్పటికీ జరగనివ్వకండి' అంటూ లేఖలో పేర్కొంది.

ఎవా ఉత్తరాన్ని చూసి చలించిపోయిన అధ్యక్షుడు ట్రంప్ ఆమెకు సమాధానం పంపించారు. 'డియర్ ఎవా, నీ స్నేహితుడు జాకోబ్ మరణం గురించి నేను, మిసెస్ ట్రంప్ చాలా బాధపడుతున్నాం. నీ గురించి, నీ కుటుంబం గురించి, జాకోబ్ కుటుంబం గురించి మేము ప్రార్థిస్తున్నాం. చిన్నారులు అన్ని విషయాలు నేర్చుకునేది, స్నేహితులతో కలిసి పెరిగేది పాఠశాలలోనే. ఇక్కడ భయం ఉండకూడదు. అమెరికన్ల రక్షణ గురించి, దేశాన్ని సురక్షితంగా ఉంచడానికి మరింత కృషి చేస్తాను. ఏదైమైనప్పటికీ.. నీ జీవితంలో ఎంతో మంది నిన్ను ప్రేమించేవారు ఉన్నారు. నీకు సపోర్ట్ చేసే వారు ఉన్నారు. నీ కలలు సాకారమైతే చూడాలనుకునే వారు ఉన్నారు.' అని ట్రంప్ ఆ చిన్నారికి ఉత్తరం రాసి సంతకం చేసి పంపించారు.

బీహార్‌లో జోరుగా మాస్ కాపీయింగ్



చూచి రాతలు, అడ్డుకుంటే ప్రతాపం చూపడం కామన్
వినూత్న మార్గాల్లో చీటీలను తీసుకెళ్లే విద్యార్థులు

బీహార్:

పరీక్షల్లో పాస్ కావడానికి కాపీలు కొట్టే వారు ఎంతో మంది ఉంటారన్న సంగతి అందరికీ తెలిసిందే. వీరంతా చాలా గుట్టుగా చీటీలను దాచుకుని వెళ్లి, ఆ ప్రశ్నలే రావాలని దేవుళ్లకు దండం పెడుతూ, వస్తే ఆనందిస్తూ చూసి రాసి పారేస్తుంటారు. ఈ క్రమంలో కొంతమంది దొరికిపోయి, తమ విద్యా జీవితాన్ని నాశనం చేసుకుంటారు కూడా. ఇక కాపీలు కొట్టాలంటే బీహార్ విద్యార్థులు ముందుంటారన్న సంగతి తెలిసిందే. గతంలో ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులకు చీటీలను అందిస్తున్న పెద్దల ఫోటో ఒకటి దేశవ్యాప్తంగా సంచలనాన్నే కలిగించింది. కాపీ కొట్టే మార్గాలను నేర్చుకోవాలంటే బీహారోళ్ల దగ్గరే నేర్చుకోవాలని అంటున్నారు నెటిజన్లు. వారు కాపీయింగ్‌కు ఎంచుకునే మార్గాలను గమనిస్తే 'వారా' అనాల్సిందే. ఓ తండ్రి తన కుమార్తె పరీక్ష రాస్తుంటే, ఎగ్జామ్ హాల్ పక్కనున్న ఇంటికి వెళ్లి, అక్కడి నుంచి పెద్ద కర్ర సాయంతో చీటీలను ఆమెకు అందించాడు. అరచేతిపై ప్రశ్నలకు సమాధానాలు రాసుకుని రావడం అందరికీ తెలిసిందే. అయితే, బీహార్ అమ్మాయిలు తమ గోర్లను పొడవుగా పెంచుకుని, వాటిపైనా సన్నని అక్షరాలు రాసుకుని పరీక్షలకు వస్తారట. ఇక చీరలు కట్టుకుని వచ్చే అమ్మాయిలైతే, తమ లోపలి దుస్తుల్లో లెక్కలేనన్ని చీటీలు దాచుకు వచ్చి పరీక్షల్లో తమ సత్తా చూపిస్తారట. చేతులపై సమాధానాలు రాసి ఫుల్ హ్యాండ్ షర్టులు వేసుకు వచ్చేవారు, కాళ్లపై సమాధానాలు రాసుకుని వచ్చేవారూ బీహార్‌లో లెక్కకు మించే కనిపిస్తారు. ఇంకొందరు, పరీక్షలకు రెండు రిజిస్ట్రేషన్లు చేయించుకుని బురిడీ కొట్టిస్తుంటారట. ఇక తమను ఎవరైనా ఇన్విజిలేటర్ పట్టుకుంటే, వారిపై పూలను విసిరి, పాటలు పాడుతూ హేళన చేసే అలవాటు బీహార్ విద్యార్థులకు ఉందట. తమ పిల్లలు పరీక్షలు రాస్తుంటే, వారి తల్లిదండ్రులు, అన్నదమ్ములే దగ్గరుండి చీటీలను అందిస్తుండే సంప్రదాయం బీహార్‌లో చాలా ఎక్కువ. ఇక అందరూ ఒకే చోట కూర్చుని చూసి రాసుకోవడం, పుస్తకాలు పక్కన పెట్టుకుని మరీ రాస్తుండటం అక్కడ తరచూ కనిపిస్తూనే ఉంటుంది. ఎవరైనా గట్టిగా అడ్డుకుంటే వారిపై బీహార్ ప్రతాపం చూపిస్తారట.

దయ్యాలతో ఉండలేను.. జైలుకు వెళ్తా..

ఉత్తరాఖండ్ :

దయ్యాలతో ఉండలేను.. జైలుకు వెళ్తాను.. అనుమతించండి అంటూ ఓ మాజీ ఖైదీ అధికారులకు మొరపెట్టుకుంటున్నారు. భార్య, కూతురు హత్య కేసులో 20 ఏళ్ల జైలు జీవితం గడిపిన ఆ ఖైదీ.. మళ్లీ జైలుకే వెళ్లాలని అనుకుంటున్నాడు. ఎందుకంటే.. ఫితోఘర్ జిల్లా బస్తాడి గ్రామానికి చెందిన పుష్కర్ దత్ భట్ భార్య, కుమార్తె హత్య కేసులో జైలు జీవితం గడిపి 2016లో స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. ఆ తర్వాత అదే ఏడాది జులైలో బస్తాడి గ్రామంలో వరదలు వచ్చాయి. భారీ వరదలకు 21 మంది మృతి చెందారు. పలు ఇండ్లు నేలమట్టం అయ్యాయి. అక్కడ ఆత్మలు తప్ప ఏమీ లేవు. అన్ని ఇండ్లు ధ్వంసమై ఉన్నాయి.

ఈ క్రమంలో పుష్కర్ దత్ ఒక్కడే ఉంటున్నారు. ఈ సందర్భంగా పుష్కర్ మాట్లాడుతూ.. ఇక్కడ తాను ఒక్కడినే ఉంటున్నానని.. ఇది దయ్యాల గ్రామంగా మారిందని చెప్పాడు. దయ్యాలతో తాను ఉండలేను..



తనను మళ్లీ జైలుకు పంపండి అంటూ అధికారులకు విన్నవించుకున్నానని ఆయన పేర్కొన్నాడు. పోనీ.. వరదలకు తీవ్రంగా నష్టపోయిన బస్తాడి గ్రామాన్ని బాగు చేయండి అని అధికారులకు ఎన్నోసార్లు విజ్ఞప్తులు చేశానని తెలిపాడు. ఒక వేళ గ్రామాన్ని బాగు చేయకపోతే.. తాను తప్పకుండా జైలుకు వెళ్తానని పుష్కర్ స్పష్టం చేశాడు.

అదే మా కొంప ముంచింది : పాక్ మేనేజర్

ఇస్లామాబాద్ :

అండర్ 19 వరల్డ్ కప్ సెమీ ఫైనల్‌లో భారత్ చేతిలో పాకిస్థాన్ ఘోర పరాజయం పాలైన సంగతి తెలిసిందే. చిత్తుగా 69 పరుగులకే ఆలౌట్ చేసి 203 పరుగుల తేడాతో భారత్ ఎదురులేని విజయాన్ని సాధించింది. అయితే ఈ ఓటమిపై పాక్‌లో జట్టుపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతుండగా.. టీమిండియాను పొగుడుతూ జట్టు మేనేజర్ నాదిమ్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి.

"273 పరుగుల లక్ష్య చేధన పెద్ద విషయం ఏం కాదు. పైగా పాక్ జట్టు చాలా బలంగా ఉంది. ఈ క్రమంలో ఇంత తక్కువ స్కోర్‌కు ఆవుట్ కావటం నమ్మశక్యం కావటం లేదు. ఆట జరిగిన తీరును గమనిస్తే పాక్ ప్లేయర్లపై 'మ్యాజిక్ స్పెల్' బాగా పని చేసిందనిపిస్తోంది. ఆ ఓవర్లలో భారత బౌలర్లు వేసిన బంతులు టర్న్ కావటంతో ఏం జరుగుతుందో అర్థంకాక ఆటగాళ్లు గందరగోళానికి గురయ్యారు. ఈ క్రమంలోనే ఒత్తిడికి గురై వికెట్లను జారవిడుచుకున్నారు"అని వ్యాఖ్యానించాడు. దీంతోపాటు టీమిండియా కోచ్ రాహుల్ ద్రవిడ్‌పై నాదిమ్ ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించాడు. అయితే నాదిమ్ ప్రకటనపై పీసీబీ అసహనం వ్యక్తం చేసింది. దీంతో వెనక్కి తగ్గిన ఆయన ఈసారి ఆటగాళ్ల వైఫల్యాన్ని ఎండగట్టారు. పాక్ చరిత్రలో ఇంత చెత్త అండర్ 19 టీమ్‌ను చూడలేదని.. వారంతా చాలా అంశాల్లో వెనకబడి ఉన్నారని వ్యాఖ్యానించి ఈసారి ఆటగాళ్ల నుంచి ఆయన వ్యతిరేకతను ఎదుర్కుంటున్నారు.



రాజౌరీ సెక్టార్‌లో పాక్ కాల్పులు

కెప్టెన్ సహా అమరులైన నలుగురు జవాన్లు

జమ్ము :

పాకిస్తాన్ మరోసారి భారత ఆర్మీ సెక్టార్‌పై విరుచుకుపడింది. ఈ ఘటనలో ఓ ఆర్మీ అధికారి సహా నలుగురు జవాన్లు మృతిచెందినట్లు అధికారులు పేర్కొన్నారు. జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరీ సెక్టార్‌లో ఆదివారం సాయంత్రం ఈ ఘటన చోటుచేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పాక్ కాల్పుల్లో ఆర్మీ కెప్టెన్ కపిల్ కుందుతో పాటు, జవాన్లు రామ్ అవతార్, శుభం సింగ్, రోషన్ లాల్, నియాక్ ఇక్బాల్ అహ్మద్‌లు మృతి చెందినట్లు అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ఘటలో బీఎస్‌ఎఫ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ గాయపడగా, ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు. పాక్ కాల్పులు కొనసాగిస్తుండటంతో రాజౌరీ సెక్టార్ సరిహద్దుకు సమీపంలో ఉన్న 84 పాఠశాలలను మూసివేయించారు. మూడు రోజుల వరకు సెలవులు ప్రకటించారు. అలాగే సమీప గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. పాక్ కాల్పులకు భారత దళాలు దీటుగా బదులిస్తున్నట్లు ఆర్మీ అధికారిక ప్రతినిధి తెలిపారు.



ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో హైఅలర్ట్
బీఎస్‌ఎన్‌ఎల్ టవర్‌ను పేల్చేసిన మావోయిస్టులు



ఛత్తీస్‌గఢ్ :


దంతెవాడ జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. భరేలి - భాన్సీ మధ్యలో మావోయిస్టులు.. రైలు పట్టాలను తొలగించారు. దీంతో 6 గూడ్స్ బోగీలు పట్టాలు తప్పాయి. కిరండోల్‌లో సాగునీటి ప్రాజెక్టుల కోసం పనులు చేస్తున్న ఓ ప్రొక్లెయిన్‌తో పాటు పలు వాహనాలకు నిప్పు పెట్టారు. ఇవాళ్టి బంద్‌ను విజయవంతం చేయాలని పోస్టర్లు అంటించారు. జయశంకర్ భూపాలపల్లిలోని వెంకటాపురం మండలం ఎదిర వద్ద బీఎస్ఎన్ఎల్ టవర్‌ను మావోయిస్టులు పేల్చివేశారు. మావోయిస్టుల బంద్ నేపథ్యంలో భద్రాచలం ఏజెన్సీలోని ఛత్తీస్‌గఢ్ సరిహద్దు ప్రాంతాల్లో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఏజెన్సీ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. పోలీసులు కూంబింగ్ నిర్వహిస్తూ.. వాహనాలను తనిఖీలు చేస్తున్నారు. మావోయిస్టుల కదలికలపై పోలీసులు నిఘా పెట్టారు.

ప్రత్యేక హోదాపై లోక్ సభలో వైఎస్ఆర్ సీపీ నోటీసు

న్యూఢిల్లీ :

ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదాపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోమవారం లోక్‌సభలో నోటీసు ఇచ్చింది. నాటి ప్రధానమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలంటూ రూల్ 184వ నిబంధన కింద చర్చకు అనుమతించాలని నోటీసులో కోరింది. ఏపీకి ప్రత్యేక హోదా అంశంపై చర్చకు అనుమతి ఇవ్వాలని కోరుతూ లోక్సభ స్పీకర్ సుమిత్రా మహాజనుకు వైఎస్ఆర్ సీపీ ఎంపీలు నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా వైఎస్ఆర్ సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు రాయలసీమ, ఉత్తరాంధ్రకు స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజీ, పోలవరం, రామయపట్నం



ఓడరేవు పూర్తి చేయాలన్నారు. కాగా పార్లమెంట్లో 184 వ నిబంధన కింద ఏ పార్టీ అయినా ఒక అంశంపై చర్చకు పట్టుబట్టి ఓటింగ్ సైతం కోరవచ్చు.

లోక్‌సభ స్పీకర్‌కు తెదేపా ఎంపీల నోటీసు


ఢిల్లీ:

బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటు వేదికగా పోరాడేందుకు తెలుగుదేశం పార్టీ ఎంపీలు సిద్ధమయ్యారు. పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఆ దిశగా కార్యాచరణ చేపట్టారు. విభజన హామీలు నెరవేర్చేలా చర్యలు చేపట్టాలని లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్‌కు ఎంపీలు తోట నరసింహం, కేశినేని నాని, నిమ్మల కిష్టప్ప నోటీసు ఇచ్చారు. విభజన హామీల అమలుపై 193వ నిబంధన కింద చర్చ చేపట్టాలని నోటీసులో పేర్కొన్నారు.

ఆస్పత్రి నుంచి బాలకృష్ణ డిశ్చార్జ

హైదరాబాద్ :

సినీనటుడు, టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సోమవారం ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. ఆయనకు శనివారం కాంటినెంటల్ ఆస్పత్రిలో కుడిభుజానికి శస్త్రచికిత్స జరిగిన విషయం తెలిసిందే. గౌతమిపుత్ర శాతకర్ణి సినిమా షూటింగ్ సమయంలో బాలకృష్ణ కుడిచేతికి గాయమైంది. అప్పటి నుంచి ఆయన 'రొటేటర్ కఫ్ టియర్స్ ఆఫ్ షోల్డర్ పెయిన్'తో సతమతమవుతున్నారు. అప్పట్లో ఆయన ప్రాథమిక చికిత్స చేయించుకున్నారు. అయితే నొప్పి అధికం కావడంతో సర్జరీ చేయించుకున్నారు. డిశ్చార్జ్ సందర్భంగా బాలయ్య...ఆర్థోపెడిక్ సర్జన్‌తో కలిసి దిగిన ఫోటోను సౌత్ ఇండియన్ మూవీస్ పీఆర్‌వో బీఏ రాజు ట్విటర్‌లో షేర్ చేశారు.



భారత ఆర్మీపై శివసేన నేత సంచలన వ్యాఖ్యలు

ముంబై:

భారత ఆర్మీపై, ఆయుధ సంపత్తిపై శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నియంత్రణ రేఖ వద్ద పాకిస్తాన్ సైన్యం మరోసారి దురాగతానికి తెగబడి కాల్పులు జరపగా ఆర్మీ లెఫ్టినెంట్ అధికారి, ముగ్గురు జవాన్లు అమరులయ్యారు. మరో ముగ్గురు జవాన్లు పాక్ కాల్పుల్లో గాయపడ్డారు. దీనిపై శివసేన నేత సంజయ్ రౌత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. పాకిస్తాన్ వద్ద ఆయుధాలున్నాయి. భారత్ వద్ద కూడా ఆయుధాలున్నాయి. అదే పాక్ అయితే ఆ తుపాకులు, ఆయుధాలతో దాడులకు పాల్పడి భారత్ జవాన్లను హత్యచేస్తుంది. భారత్ మాత్రం తమ ఆయుధ సంపత్తిని, ఇతరత్రా సమాగ్రిని కేవలం



ప్రదర్శన కోసం ఉంచుతోందని, రాజ్‌పథ్‌లో ప్రశంసలు పొందేందుకు వాటిని ప్రదర్శిస్తారని సంజయ్ రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు విదేశాల నుంచి ఇక్కడికి వచ్చే అధినేతలు, ప్రతినిధులకు భారత ఆర్మీ ఆయుధాలను ప్రదర్శించి ప్రశంసలు పొందడానికే కదా మన తుపాకులు, ఆయుధాలు అని ప్రశ్నించారు. పాక్ దురాగతాలకు పాల్పడిన సందర్భంలో భారత ఆర్మీ సైతం అదే స్థాయిలో దాయాదికి బుద్ధి చెప్పాలని అభిప్రాయపడ్డారు. కాగా, ఆదివారం పూంచ్‌లోని షాపూర్ సెక్టార్‌లో, రాజౌరీ జిల్లాలోని భీంభేర్ గలీ సెక్టార్‌లో పాక్ సైనికులు తుపాకులు, మోర్టార్లతో విరుచుకుపడ్డ ఘటనలో నలుగురు అమరులైన విషయం తెలిసిందే.

ఒడిశాలో భారీ అగ్నిప్రమాదం



భువనేశ్వర్:

ఒడిశాలోని కటక్‌లోని బాదంబాడి ప్రాంతంలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకొంది. రెండు హోటళ్లు, దుకాణ సముదాయంలో అగ్ని ప్రమాదం జరిగింది. అక్కడ ఉన్న వస్తు సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి. సమాచారం అందుకున్న వెంటనే అక్కడకు చేరుకున్న 10 అగ్నిమాపక యంత్రాలు మంటలను అదుపులోకి తీసుకొచ్చాయి. చుట్టుపక్కల ఉన్న భవనాలకు మంటలు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది నిరోధించారు.

ఫుట్‌బాల్ టోర్నీ ఫైనల్‌ల్లో విశాఖ జట్లు


విశాఖసిటీ,న్యూస్‌లీడర్:

డాల్ఫిన్ ఫుట్‌బాల్ కప్ ఆధ్వర్యంలో జరుగుతకున్న సత్యన్నారాయణ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో సోమవారం సెమీఫైనల్స్, ఫైనల్స్ పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో శ్రీకాకుళం, విజయనగరం జట్లు ఓటమికాగా, విశాఖ కోటవీదికి చెందిన అరుణ్ మెమోరియల్, ఎస్‌కేఎంఎల్ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి. ఈపోటీలకు ఏపీ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు జి.సాంభశివరావు, కళా ఆసుపత్రి ఎండీ డాక్టర్ పీవీ రమణమూర్తి ముఖ్యఅతిథులుగా విచ్చేసారు. అసందర్భంగా వారు మాట్లాడుతూ ఈపోటీలను ఉత్తరాంధ్రా స్థాయిలో నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమానికి సహకరిస్తున్న వీజేఎఫ్ అధ్యక్ష,కార్యదర్శులు గంట్ల.శ్రీనుబాబు, సోడిశెట్టి.దుర్గారావులను అభినందించారు. ఈకార్యక్రమంలో డాల్ఫిన్ ఫుట్‌బాల్ కప్ సభ్యులు శ్రీధర్, శ్రీనివాస్, రవికాంత్‌లు పాల్గొన్నారు.



పాక్ వ్యక్తికి ఆధార్ ఐడీ

న్యూఢిల్లీ :



యూఐడీఏ నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఓ పాకిస్థానీ ఆధార్ కార్డుతో పట్టుబడటం కలకలం రేపింది. భారత పౌరసత్వం లేకపోయినా ఆధార్ కార్డు ఎలా జారీ చేశారన్న అంశంపై పోలీసులు ఇప్పుడు ఆరా తీస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే... పాకిస్థాన్‌కు చెందిన పుర్ఖా రామ్ 2000 సంవత్సరంలో పాక్ నుంచి రాజస్థాన్‌కు వచ్చి స్థిరపడ్డాడు. కూలీ పనులు చేసుకునే రామ్.. భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ, అది ఇంకా పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలో గత నెలలో జైసల్మేర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్ వద్ద అతను తచ్చాడుతుండగా భద్రతా సిబ్బంది గమనించారు. అనుమానంతో అతని బ్యాగ్ తనిఖీ చేయగా వారికి అందులో పాకిస్థాన్ పాస్‌పోర్టు, ఆధార్ కార్డు దర్శనమిచ్చాయి. వెంటనే అప్రమత్తమై అతని అరెస్ట్ చేశారు. పోలీసులతోపాటు పలు భద్రతా ఏజెన్సీలు అతన్ని సుదీర్ఘంగా ప్రశ్నించాయి. కానీ, విచారణలో ఎలాంటి విషయాలు వెలుగు చూడకపోవటంతో చివరకు అతన్ని వదిలేశారు. అయినప్పటికీ పౌరసత్వం లేకపోయినా ఆధార్ కార్డును కలిగి ఉండటంతో అతనిపై విజయ్‌నగర్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. రామ్‌కు ఆధార్ కార్డు ఎలా మంజూరు అయ్యింది? అన్న విషయంపై అధికారులు దర్యాప్తు చేపట్టారు. జాతీయత, వ్యక్తిగత వివరాలు తదితర అంశాలను తగిన పత్రాలతో ధృవీకరించుకున్నాకే ఆధార్ కార్డును యూఐడీఏ మంజూరు చేయాల్సి ఉంటుంది. కానీ, అందుకు విరుద్ధంగా ఏజెంట్లు అతనికి కార్డు ఎలా ఇచ్చారన్నదే ఇక్కడ అసలు ప్రశ్న.

రూ.1.43కోట్ల విలువైన బంగారం పట్టివేత

నెల్లూరు:



గౌహతి నుంచి చెన్నై వెళ్తున్న రైలులో రూ.కోటి 43 లక్షల విలువైన బంగారాన్ని ఆంధ్ర ప్రదేశ్‌లోని నెల్లూరులో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు స్వాధీనం చేసుకు న్నారు. విజయవాడ ప్రాంతీయ డిప్యూటీ డైరెక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో చేపట్టిన తనిఖీల్లో భాగంగా నెల్లూరు రైల్వేస్టేషన్‌లో ఈ బంగా రం దొరికింది. విశ్వసనీయ సమాచారం మేరకు నెల్లూరు వద్ద సోదాలు నిర్వహించిన డీఆర్ఐ అధికారులు... గ్యాస్ స్టౌ బర్నర్ లో బంగారం నింపి తరలిస్తుండటాన్ని గుర్తించారు. మొత్తం 4.658 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఆ బంగారాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని విజయవాడ డీఆర్ఐ కార్యాలయానికి తరలించి విచారిస్తున్నారు.



నవ్వులే ..నవ్వులు

అలరించిన ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ కార్యక్రమాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్:

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ ఆధ్వర్యంలో తొలి ఆదివారం సందర్భంగా నిర్వహించిన హాస్య కార్యక్రమాలు వేదిక వద్ద నవ్వుల పంట పండించాయి.ప్రత్యేక వినోదాల విందు పేరిట నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆ పని ఎవడు చేస్తాడు, సైకిల్ పోయింది, తిరుగు ప్రయాణం,రేబిస్, మంత్రి గారి సన్మానం వంటి స్కిట్‌లు ప్రదర్శించారు. అలాగే ఆర్‌వీవీ సత్యనారాయణ ఆలపించిన మెలోడీ గీతాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కిరణ్మయి డ్యాన్స్ స్కూల్ విద్యార్థులు శాస్త్రీయ నృత్యంతో మెప్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ హాజరయ్యారు.అలాగే జీవీ త్రినాద్ వక్తగా వ్యవహరించారు. రిపబ్లిక్‌డే అవార్డు గ్రహీత కోరుకొండ రాఘవను నగర ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి. చిట్టిబాబు, ఎక్స్‌లెంట్ ఉమెన్ అవార్డు గ్రహీత లక్ష్మిభార్గవి, స్టార్ మేకర్ సత్యానంద్, తిలక్ పట్నాయక్, నందూరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సంచలన వార్తా పత్రిక
లీడర్
విశాఖపట్నం | మంగళవారం 6-2-2018

సెయింట్ ఆంథోని పూర్వ విద్యార్థుల
ఆత్మీయ సమ్మేళనం

ఫాదర్ జోలిబాబుకు ఘన సత్కారం





విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : నగరంలోని సెయింట్ ఆంథోని స్కూల్లో 1985 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఫాదర్ జోలిబాబుతో పాటుగా మరో 12మంది ఉపాధ్యాయులు అతిథులుగా హాజరయ్యారు. పూర్వ విద్యార్థులంతా ఆటపాటలు,విందు వినోదాలతో ఎంతో ఆనందంగా గడాపారు. కార్యక్రమ అనంతరం కేవీఆర్ చారిట బుల్ ట్రస్టు చైర్మన్ నాగేశ్వరరావు, యసీన్ ఆధ్వర్యంలో ఫాదర్ జోలిబాబును ఘనంగా సత్కరించారు. అలాగే 8,9,10వ తరగతిలో గల మెరిట్ విద్యార్థులకు ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థి సంఘం తరపున నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. మొత్తం 120మంది పూర్వపు విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావడం విశేషం.

ఘనంగా వంశీకృష్ణ జన్మదిన వేడుకలు







వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తూర్పు నియోకవర్గం సమన్వయ కర్త వంశీకృష్ణ శ్రీనివాస్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. శివాజీపాలెంలో గల ఆయన నివాసం వద్ద అభిమానులు, నియోజకవర్గం ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ బారీ కేక్‌ను కట్‌చేసారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొయ్య ప్రసాదరెడ్డి, ఎన్. కృష్ణంరాజు, ఫరూకి, బిసి సెల్ అధ్యక్షులు కె.ఆర్. పాత్రుడు, సునీల్, ఎస్వీకె కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

14న సైనికుడి రొమాన్స్



నా పేరు సూర్య అంటూ అల్లు అర్జున్ చేస్తున్న హంగామా అదిరిపోతోంది. ఫస్ట్ ఇంపాక్ట్ అంటూ న్యూ ఇయర్ రోజున ఇచ్చిన టీజర్ తోనే.. సినిమాలో కంటెంట్ ఏ రేంజ్ లో ఉంటుందో.. ఏ యాంగిల్ లో ఉంటుందో చెప్పేశాడు బన్నీ. ఆ తర్వాత రిపబ్లిక్ డే రోజున విడుదల చేసిన సైనిక సాంగ్ తో.. నా పేరు సూర్య ఇలా ఉండబోతోందంటూ అభిమానుల్లోను ఆడియన్స్ లోను ఓ నిర్ణయం ఏర్పడిపోయింది. దేశభక్తి నేపథ్యమే ఈ చిత్రంలో కీలకం అనే సంగతి ఫిక్స్ అయిపోయారు. ప్రమోషనల్ కంటెంట్ ను చూసి ఇప్పటివరకు ఇది సీరియస్ సినిమా అందరికీ ఫీలింగ్ ఏర్పడిపోయింది. ఇది కొన్ని వర్గాల ఆడియన్స్ ను దూరం చేస్తుందనే ఆలోచన కలిగిందట మేకర్స్ కి. అందుకే ఇప్పుడు ప్రచార పర్వంలో మరో స్టెప్ ముందుకు వేస్తున్నారు. ఫిబ్రవరి 14న వేలంటైన్స్ డే సందర్భంగా ఈ సినిమాలోని రెండో పాటను విడుదల చేయనున్నారట. ఈ సినిమాలో ఉన్న రొమాన్స్ చూపిస్తారట మూవీ యూనిట్. అల్లు అర్జున్- అను ఇమాన్యుయేల్ లపై చిత్రీకరించిన రొమాంటిక్ సాంగ్ ఇది అని తెలుస్తోంది. అందుకే వేలంటైన్స్ డేను ఎంచుకున్నారట. అలా లవర్స్ తో పాటు కుర్రాళ్లను సూర్యకు కనెక్ట్ చేయబోతున్నారట. ఒక్కో ప్రమోషనల్ మెటీరియల్ ను.. ఒకో సెగ్మెంట్ ను టార్గెట్ చేసేలా ప్లాన్ చేశారని తెలుస్తోంది. నా పేరు సూర్య రిలీజ్ డేట్ వచ్చేనాటికి.. ప్రతీ ఒక్కరినీ టార్గెట్ చేసిన ప్రమోషనల్ మెటీరియల్ బయటకు వస్తుందట. అదీ బన్నీ అండ్ వక్కంతం వంశీ ప్లాన్.

అల్లరి నరేష్-సునీల్ హీరోలుగా
మరో మల్టీసార్టర్





అల్లరి నరేష్.. సునీల్ ఇద్దరూ మంచి కామెడీ టైమింగ్ ఉన్న హీరోలు. కేవలం హాస్యంతోనే హీరోలుగా స్టార్ పొజిషన్ కు చేరుకున్నారు. కానీ వీళ్లిద్దరికీ ఈ మధ్య టైం అస్సలు కలిసిరావడం లేదు. హిట్ అన్నది అందని ద్రాక్షలా మారింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా కెరీర్ లో అంకె మారుతోందే అదృష్టం కలిసిరావట్లేదు. ప్రస్తుతం కెరీర్ లో హిట్ అత్యంత కీలకమైన ఈ తరుణంలో వీళ్లిద్దరూ కలిసి ఓ సినిమా చేస్తున్నారు. ఈ సినిమాను భీమినేని శ్రీనివాసరావు డైరెక్ట్ చేయబోతున్నాడు. ఇందులో ఇద్దరు హీరోయిన్లు ఉండగా.. ఇప్పటికే ఒక హీరోయిన్ నందినిరాయ్ ని కన్ఫర్మ్ చేశారు. రెండో హీరోయిన్ గా కాస్త నటనతో మెప్పించగలిగే సొగసరి కోసం వెతుకుతున్నారు. చివరకు రంగులరాట్నం ఫేం చిత్ర శుక్లాను ఓకే చేశారు. రంగులరాట్నంలో లైఫ్ పై క్లారిటీ ఉన్న నేటితరం యువతిగా చిత్ర శుక్ల బాగానే ఆకట్టుకుంది. నటనపరంగా ఆమెకు మంచి మార్కులే పడ్డాయి. చిత్ర శుక్ల నాచురల్ గా ఉంటూ అందంగా కనిపించడంతోపాటు ముఖంలో భావాలు పలికే నటి కావడంతోనే భీమినేని ఆమెను ఎంపిక చేసుకున్నాడని సినిమా యూనిట్ సభ్యుడొకరు తెలిపారు. మధ్య ప్రదేశ్ కు చెందిన చిత్ర శుక్ల రంగులరాట్నం సినిమాపై చాలా ఆశలే పెట్టుకుంది. పెద్ద బ్యానర్ లో సినిమా కావడంతో ఆ సినిమా హిట్టయితే టాలీవుడ్ లో గుర్తింపు వస్తుందని ఆశించింది. కానీ రంగులరాట్నం బాక్సాఫీసు వద్ద బోల్తా కొట్టింది. కానీ చిత్రకు మాత్రం ఇంకో అవకాశం తెచ్చి పెట్టింది.

Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660599, 98488 49832

సంచలన వార్తాపత్రిక

లీడర్ విశాఖ రూరల్

విశాఖపట్నం

మంగళవారం 6-2-2018

బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న వారిపై కేసు

లీడర్ వార్తకు స్పందన

చీడికాడ, న్యూస్‌లీడర్: మండలంలో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 13మందిపై కేసులు నమోదు చేశారు. మండలంలో బెల్టుషాపులు జోరు అంటూ లీడర్ పత్రికలో ప్రచురించిన కథనానికి మాడుగుల ఎక్సైజ్ సీఐ టి.నాగేశ్వరరావు స్పందించి మండలంలోని దాడులు నిర్వహించి 13మందిని అదుపులోకి తీసుకున్నారు. మండల మెజిస్ట్రేట్ ఎదుట వారిని హాజరుపరచి మొదటి తప్పు హెచ్చరించి విడిపెట్టారు. మళ్లీ బెల్టుషాపులు నిర్వహిస్తే లక్ష రూపాయల వరకు జరిమానా వేస్తామని హెచ్చరించారు.

కార్మికుల గృహ నిర్మాణానికి ప్రభుత్వం రుణాలు మంజూరు చేయాలి

సంఘం అధ్యక్షుడు భీశెట్టి శుభ సత్యనారాయణ

భవన నిర్మాణ కార్మికుల సమావేశం

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
కార్మికులు గృహాలు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రుణాలు మంజూరు చేయడంలో జాప్యం చేస్తుందని శారదా గృహ నిర్మాణ కార్మికుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు భీశెట్టి శుభ సత్యనారాయణ ఆరోపించారు. మండలంలోని తుమ్మపాల గ్రామంలో సంఘ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఏళ్లు గడుస్తున్నా గృహ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో జాప్యం చేయడం తగదన్నారు. కార్మికుడు నిర్మాణ పనుల్లో ఉన్నప్పుడు ప్రమాదవశాత్తూ చనిపోయినా,అంగ వైకల్యం ఏర్పడినా ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న సభ్యుడు సంఘానికి దరఖాస్తు చేసుకుంటే వారికి సంఘం తరపున వైద్యఖర్చులు నిమిత్తం వెయ్యి రూపాయలు ఇస్తామన్నారు. అనంతరం సంతోషిమాత సిమెంట్ అండ్ ఐరన్ ట్రేడర్స్ యజమాని గొల్లపూడి చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తన వ్యాపారాభివృద్ధికి సహకరిస్తున్నందున సంఘానికి ఐదు వేల రూపాయలు విరాళంగా ఇవ్వనున్నామన్నారు. ప్రతి ఏటా ఉగాదికి సంఘానికి ఈ విధంగా విరాళాన్ని అందజేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి తాసుబిల్లి నూకరాజు, కోశాధికారి పంచదార్ల వెంకునాయుడు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ

లాఫింగ్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా సురేంద్ర



అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్:
లాఫింగ్‌క్లబ్ నిర్వహిస్తున్న హాస్యవల్లరి కార్యక్రమాలు మరింత ప్రజలు మన్ననలను పొందే విధంగా నిర్వహించాలని స్థానిక శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని గవరపాలెం మళ్ల జగన్నాథం కల్యాణ మండపంలో లాఫింగ్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ లాఫింగ్‌క్లబ్ ద్వారా నిర్వహిస్తున్న నాటిక, నాటక పోటీలకు ప్రభుత్వం నుంచి కూడా ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్యే పీలా క్లబ్ సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. క్లబ్ గౌరవాధ్యక్షుడు దాడి త్రినాథస్వామి, అధ్యక్షుడుగా మళ్ల సురేంద్ర, ఉపాధ్యక్షుడు బుద్ద శ్రీనివాసరావు, కార్యదర్శిగా గొల్లపూడి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిగా కొమ్మోజు రామకృష్ణ, కోశాధికారిగా మళ్ల సూరిబాబు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా ఇప్పటి వరకు బాధ్యతలు నిర్వహిస్తున్న లాఫింగ్‌క్లబ్ అధ్యక్షుడు బుద్ద సత్యనారాయణ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మళ్ల సురేంద్రకు బాధ్యతలను చేతిలో చెయ్యేసి అప్పగించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన క్లబ్ అధ్యక్షుడు మళ్ల సురేంద్ర పదివేల 116 రూపాయలు విరాళంగా చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన కళాకారులు నటించిన నాటకం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో క్లబ్ గౌరవాధ్యక్షుడు దాడి త్రినాథస్వామి, ఉపాధ్యక్షుడుగా బుద్ద సత్యనారాయణ, కార్యదర్శిగా గొల్లపూడి చంద్రశేఖర్, సహాయ కార్యదర్శి కొమ్మోజు రామకృష్ణ, కోశాధికారిగా మళ్ల సూరిబాబు తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకుడు డాక్టర్ కెకెవివి నారాయణరావు, సినీ దర్శకుడు సునీల్‌కుమార్‌రెడ్డి, నటుడు రాజా, జార్జిక్లబ్ అధ్యక్షుడు కొణతాల మురళీకృష్ణ, రోటరీ క్లబ్ అధ్యక్షుడు బుద్ద రమణాజీ, హెల్ప్‌లైన్ ఛారిటీస్ అధ్యక్షుడు బొడ్డేడ ఆదిబాబు, కొణతాల శ్రీనివాసరావు, కొణతాల రత్నకుమారి పాల్గొన్నారు.

రాష్ట్ర బంద్‌ను అందరూ జయప్రదం చేయాలి

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: ఆంధ్రరాష్ట్రానికి మొండి చేయి చూపించిన కేంద్ర ప్రభుత్వ చర్యను నిరశిస్తూ ఈ నెల 8వ రాష్ట్ర బంద్‌ను అందరూ విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు డి.సత్తిబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తల పెదబుజ్జి అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ 10 వామపక్ష పార్టీలు పిలుపుమేరకు ఈ బంద్ నిర్ణయించామన్నారు. ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రంకు ఏ మాత్రం నిధులు కేటాయించలేదన్నారు. విభజన సమయంలో ఇచ్చిన హామీలు తుంగలోనికి తొక్కారన్నారు. రాష్ట్రం విడిపోయినప్పుడు ఇచ్చిన హామీలు అన్ని గాలిమూటలుగా మారాయన్నారు. బంద్‌కు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఎం.అప్పలరాజు, సిపిఎం నాయకులు ఈరెల్లి చిరంజీవి, కెవిఎస్.ప్రభ పాల్గొన్నారు.



జనరాజదాసుకు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

జనరాజదాసుకు ఘన నివాళులు

మునగపాక, న్యూస్‌లీడర్: ఆర్‌ఈసీఎస్ మాజీ చైర్మన్ పెంటకోట జనరాజదాసు వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం మునగపాకలో నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామీణ యువజన మందిరంవద్ద జనరాజదాసు చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలను, అభివృద్ధి కార్యక్రమాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఈసీఎస్ మాజీ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, మళ్ల సంజీవరావు, మళ్ల కృష్ణ, పెంటకోట సత్యనారాయణ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దక్షిణేశ్వరస్వామిని దర్శించుకున్న న్యాయమూర్తి సత్యనారాయణ

వాడ్రాపల్లి ఆవలో కుటుంబ సభ్యులతో కలిసి విహారం

మునగపాక, న్యూస్‌లీడర్:
అనకాపల్లి సబ్‌కోర్టు న్యాయమూర్తి కేవీవీఎస్ సత్యనారాయణ మండలంలోని వాడ్రాపల్లి గ్రామంలో కుటుంబ సమేతంగా పర్యటించారు. దీనిలో భాగంగా ముందుగా ప్రఖ్యాతిగాంచిన శ్రీ దక్షిణేశ్వరస్వామిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం ఇక్కడగల ఆవలో కుటుంబ సభ్యులతో కలిసి విహారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలోనే ఇక్కడి దక్షిణేశ్వరస్వామికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. స్వామిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అలాగే ఇక్కడగల ఆవ ప్రాంతంలో ఎంతో ఆహ్లాదకరంగా ఉందన్నారు. ఈ ఆవలో విహారం చెప్పలేని అనుభూతిని కలిగించిందన్నారు. ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరంత అభివృద్ధి చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. ముందుగా గ్రామానికి విచ్చేసి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మాజీ సర్పంచ్ కాండ్రేగుల నూకరాజు, గ్రామపెద్దలు ఘన స్వాగతం పలికారు. దక్షిణేశ్వరుని దర్శనం అనంతరం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునగపాక ఎస్‌ఐ అల్లు స్వామినాయుడు, గ్రామస్థులు పాల్గొన్నారు.



దక్షిణేశ్వరస్వామిని దర్శించుకుంటున్న సత్యనారాయణ

కూలీలకు ఉపాధిహామీ పనులు ఎంతో ఉపయోగకరం



ఉపాధి పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ ధనలక్ష్మి

మునగపాక, న్యూస్‌లీడర్:
జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు కూలీలకు ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని గ్రామ సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి చెప్పారు. మండలంలోని టి.సిరసపల్లి గ్రామంలో సోమవారం ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు

తుమ్మపాల (అనకాపల్లి), న్యూస్‌లీడర్:
మండలంలోని తుమ్మపాల పంచాయతీ కార్యాలయంలో సోమవారం కుష్టువ్యాధి పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వ్యాధి యొక్క లక్షణాలు గురించి, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సుజాత వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించి డాక్టర్‌ను సంప్రదిస్తే వ్యాధిని నివారించుకోవచ్చు నన్నారు. కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకోవాల్సిన ఆవశ్యకతను విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చదరం మహలక్ష్మినాయుడు, పంచాయతీ కార్యదర్శి వి. ప్రసాద్, పంచాయతీ గుమస్తా కె. ప్రతాప్‌సాహు, వార్డు సభ్యుడు దేవర వెంకటఅప్పారావు, జడ్పీహెచ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు, ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు, కంకణాల ఆదిమూర్తి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

దళితుల సమస్యల పరిష్కారానికే దళితతేజం

మాడుగుల, న్యూస్‌లీడర్:
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన దళిత తేజం కార్యక్రమం దళితులు ఎదుర్కొనే సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని మాడుగుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గవిరెడ్డి రామానాయుడు అన్నారు. సోమవారం అవురువాడ, తిరువాడ, ఎల్.పొన్నవోలు, జాలంపల్లి, కింతలి వల్లాపురం గ్రామాలలో దళితతేజం కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం గవిరెడ్డి రామానాయుడు తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన చీరలను దళిత మహిళలకు పంపిణీ చేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరించే విధంగా ప్రభుత్వానికి తెలియజేసి సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ జిల్లా ఉపాధ్యక్షుడు పుప్పాల అప్పలరాజు, ఎంపీపీ ఓండ్రు గంగమ్మ, సీడీసీ చైర్మన్ మజ్జి తాతబాబు, ఎంపీటీసీలు ఉండూరు దేముడు, నందారపు సన్యాసిరావు, ఎంఎం దాస్, మరువాడ ఈశ్వరరావు, రేఖా వెంకటరమణ, నేమాని మహాలక్ష్మి పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న రామానాయుడు

విస్తరణ వ్యర్థాలతో రైతుల్లో ఆందోళన

నివారించాలని పోలీసులకు ఫిర్యాదు

రావికమతం, న్యూస్‌లీడర్: కొత్తకోటలో కుటీర పరిశ్రమగా వెలుగొందుతున్న విస్తర్ల వ్యర్థాలు తీవ్ర అనర్థాలు జరుగుతున్నాయని గ్రామానికి చెందిన దుప్పట్ల సూరిబాబు, కొసిరెడ్డి రాజుబాబు, అద్దూరి రామారావు, సోమిరెడ్డి కన్నంనాయుడు తదితరులు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్తకోటలో సుమారు 50 మంది పెద్ద, చిన్న వ్యాపారులు ఉన్నారన్నారు. లక్షలాది రూపాయలు విలువ చేసే విస్తర్లు, క్రయవిక్రయాలు జరుపుతుంటారన్నారు. ఇక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు విస్తర్ల సరఫరా కూడా చేస్తుంటారన్నారు. అయితే విస్తర్ల తయారీలో ప్లాస్టిక్ వాడకం అధికంగా ఉంటుందన్నారు. వీటి వ్యర్థాలను గ్రామ శివార్లలో రోడ్డుకు ఇరువైపులా వేయడంతో పాటు కొన్ని చోట్ల తగులబెడుతున్నారన్నారు. ఈ మంటలు వ్యాపించి కొన్ని చోట్ల పచ్చని చెట్లు అగ్నికి ఆహుతవుతున్నాయన్నారు. అంతేకాకుండా చుట్టు పక్కల ఉన్న చెరకు, సరుగుడు తోటలు మంటలు వ్యాపిస్తుండటంతో వాటికి కాపలా కాయాల్సి వస్తుందన్నారు. ఈ వ్యర్థాలు తగులబెడుతుండటంతో వాతావరణం కలుషితమవుతుందన్నారు. ప్లాస్టిక్‌లో ఉన్న చెత్తను పశువులు తినడం వల్ల రోగాల బారిన పడుతు న్నాయని, ఒక పక్క ప్రభుత్వాలు ప్లాస్టిక్‌ని నిషేధించి నప్పటికీ ఆ అధికారులు వీటిపై దృష్టిపెట్టకపోవడంపై వారు అగ్రహించారు. దీనిపై పోలీసులతో పాటు పొల్యూషన్ కంట్రోల్‌బోర్డుకు ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కాసుబాబు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
ఈనెల 9,10,11తేదీల్లో పాడేరులో నిర్వహించనున్న భారత కమ్యూనిస్ట్ పార్టీ (సి.పి.ఐ) జిల్లా 26వ మహాసభలు ను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా సమితిసభ్యుడు వేచలపు వెంకటరమణ (కాసుబాబు) కోరారు. మండల పరిధి మర్రివలస గ్రామంలో ఆదివారం మహాసభల గోడపత్రికలను కార్యకర్తలు, అభిమానులతో కలిసి కాసుబాబు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడురోజులపాటు నిర్వహించనున్న మహాసభలు జిల్లా సమితి కార్యదర్శి ఎ.జె.స్టాలిన్ అధ్యక్షతన జరగనున్నాయన్నారు. ఈసభల్లో ప్రధాన వక్తగా పార్టీ రాష్ట్ర సమితి కార్యదర్శి మాజీ శాసనసభ్యుడు కె.రామకృష్ణ, వక్తలుగా పార్టీ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణ, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్సీ పి.జె.చంద్రశేఖరరావులు పాల్గొంటారని కాసుబాబు తెలిపారు. గోడపత్రికల ఆవిష్కరణలో మండల సీపీఐ నాయకులు గొర్లి దేముళ్లు, పొంతపల్లి రామారావు, వర్రి చినరమణ, సీమునూరు సూర్యనారాయణ, రెడ్డి అప్పలనాయుడు, దమ్ము ముత్యాలనాయుడు, సీమునురు రామునాయుడు, చుక్క సన్యాసిరావు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి 'చంద్రన్న బీమా' అందజేత

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
మండల పరిధి కింతాడ పంచాయతీ శివారు బత్తివానిపాలెం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బత్తి శ్రీకృష్ణ కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సాయంగా శనివారం సర్పంచ్ బండారు అరుణ నరసింహనాయుడు 'చంద్రన్నబీమా' పథకంలో భాగంగా రూ.5,000ల నగదును అందచేశారు. వెలుగు బీమామిత్ర శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు బత్తి సింహాద్రప్పడు, వెలుగు సీఏ కణితి వెంకన్న పాల్గొన్నారు.



నగదు అందిస్తున్న నరసింహనాయుడు తదితర్లు

పంచాయతీ నిధులు దుర్వినియోగంపై ప్రజావాణిలో ఫిర్యాదు



తహశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రుద్రయ్య

చీడికాడ, న్యూస్‌లీడర్:
మండలంలోని చుక్కపల్లి గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతిపై చర్యలు తీసుకోవాలంటూ జిల్లా వైఎస్సార్ సీపీ రైతు సంఘం అధ్యక్షులు సుంకర రుద్రయ్య ప్రజావాణిలో తహశీల్దార్ పి.భాగ్యవతికి సోమవారం ఫిర్యాదు చేశారు. సర్పంచ్ మజ్జి అమ్మలు పంచాయతీ నిధులు దుర్వినియోగం చేసి స్వాహా చేశారని అధికారులు నిర్ధారించినా నేటికీ చర్యలు తీసుకోలేదని, ఆమెపై క్రిమినల్ చర్యలు తీసుకొని నిధులు రికవరీ చేయాలంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. తహశీల్దార్ పి.భాగ్యవతి మాట్లా డుతూ ఈ విషయం స్వయంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

9న రెండు గ్రామాల్లో దళిత తేజం

మునగపాక, న్యూస్‌లీడర్:
ఈ నెల 9వ తేదీని మండలంలోని వాడ్రాపల్లి, నాగవరం గ్రామాల్లో తెలుగుదేశం ఆధ్వర్యంలో దళిత తేజం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎంపీపీ ఆడారి మంజు అన్నారు. మునగపాక టీడీపీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు వాడ్రాపల్లి, 11 గంటలకు నాగవరం గ్రామాల్లో దళిత కాలనీల్లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు పాల్గొంటారన్నారు. దళితలతో కలిసి మధ్యాహ్న భోజనం కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నాయకులు పాల్గొనాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టీడీపీ గ్రామ అధ్యక్షులు బోడకుర్తి గణేష్, పెంటకోట నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంజు

శ్రీవీరబహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఏర్పాటు

మాడుగుల, న్యూస్‌లీడర్:
మండల కేంద్రం మాడుగుల నూకాలమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీవీరబహ్మేంద్రస్వామి ఆలయానికి నూతన కమిటీ ఏర్పాటయింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు సోమవారం మాట్లాడుతూ ఆలయం ప్రెసిడెంట్‌గా దార్ల పెద్దబాబు, వైస్ ప్రెసిడెంట్‌గా పొన్నాడ నాగేశ్వరరావు, కార్యదర్శిగా శీలామంచుల వాసు, ఉప కార్యదర్శి మునగపాక సన్యాసిరావు, కోశాధికారిగా శ్రీశైలపు భద్రరావు, ఉప కోశాధికారిగా వైదాసుల ఘాటీలను ఎన్నుకోవడం జరిగిందని కమిటీ సభ్యులు తెలిపారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందేవిధంగా కృషి చేస్తున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పెదపల్లి రామచంద్రరావు, నవర బ్రహ్మాజీ, గౌరీపట్టపు కిశోర్‌కుమార్, నాగోజీ శ్రీను, వైదాసుల శ్రీను, జి.సత్యనారాయణ, కందాలం భీమరాజు, తాళాబత్తుల రాంబాబు పాల్గొన్నారు.

చీటీ డబ్బులతో ఉడాయించిన మహిళ


పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట గవరపేటకి చెందిన మహిళ రూ.30లక్షల పప్పుల చీటీ నగదుతో ఉడాయించిందని స్థానిక పోలీసుస్టేషన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం స్థానిక గవరపేటకి చెందిన వేగి పార్వతమ్మ అనే మహిళా గత కొన్నేళ్లు పప్పులు చీటీలు నిర్వహిస్తుంది. ఈ విధంగా నమ్మకంగా ఉండి సభ్యులకు వరలక్ష్మిదేవి కాసు, పప్పులు తదితర వస్తువులు ఇచ్చేది. ఈ ఏడాది వరలక్ష్మిదేవి కాసులిస్తామని చెప్పి ఇవ్వకపోవడంతో ఆమెపై ఒత్తిడి తీసుకురావడంతో గత వారం రోజులుగా ఇంటికి తాళం వేయడంతో బాధితులు పార్వతమ్మపై పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శారదానదిపై రూ.2.80లక్షలతో పుట్‌పాత్ బ్రిడ్జి

కశింకోట, న్యూస్‌లీడర్:
కశింకోట గవరపేట పెదగుమ్మం రామాలయం వద్ద ఏటవతలకు నిత్యం దోనెలపై రాకపోకలు సాగిస్తున్న రైతులకు పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో రూ. 2.80లక్షలు మంజూరైనట్లు ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. కశింకోట ఐసీడీఎస్ ఆరు అంగన్వాడీ భవనాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఎంతో కాలంగా పెండింగులో ఉన్న ఈ బ్రిడ్జి నిర్మాణానికి ఈ వేసవిలో పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంచదార్ల లక్ష్మి, ఆర్‌ఈసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి మలసాల రమణారావు, డీసీసీబీ డైరెక్టర్ సిదిరెడ్డి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ కాయల మురళీ, వేగి గోపీకృష్ణ, పెంటకోట రాము, పంచదార్ల సూరిబాబు, మళ్ల లోవకృష్ణ పాల్గొన్నారు.

పట్టపగలే విద్యుత్ కాంతులు



చీడికాడ, న్యూస్‌లీడర్:
జాతీయ స్థాయిలో మూడు, రాష్ట్ర స్థాయిలో రెండు ర్యాంకులు సాధించిన చీడికాడ పంచాయతీలో పాలకవర్గం నిర్లక్ష్యం కొట్టొచినట్టు కనిపిస్తుంది. పంచాయతీ పారిశుద్ధ్యం, తడి, పొడి చెత్త సేకరణ, వీధుల పరిశుభ్రత, విద్యుత్ ఆదాయం, సాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులు కల్పించడంలో ముందు వరుసలో ఉందంటూ ర్యాంకింగ్ సాధించిన ఈ పంచాయతీ పట్టపగలు 12గంటలు దాటినా వీధి దీపాలు వెలుగుతున్నా సిబ్బంది కాని, సర్పంచ్ కాని, పంచాయతీ అధికారులు అభివృద్ధికి ఏ విధంగా కృషి చేస్తున్నారో అర్థమవుతుంది. ఇకనైన విద్యుత్ వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహనా కార్యక్రమం



కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేస్తున్న సిబ్బంది

మాడుగుల, న్యూస్‌లీడర్:
మాడుగుల పంచాయతీ సామాజిక భవనంలో సోమవారం ఉదయం కేజేపురం వైద్యాధికారి బి.ఈశ్వరప్రసాద్ ఆదేశాల మేరకు డీపీఎంవో నర్సింహారావు అధ్వర్యంలో పంచాయతీ సర్పంచి దంగేటి వెంకటలక్ష్మి, సూర్యారావు అధ్యక్షతన కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముందుగా వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో కలిసి కుష్టు వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేశారు. అనంతరం డీపీఎంవో నర్సింహారావు మాట్లాడుతూ కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నప్పుడు అనుమానం వస్తే వెంటనే సమీపంలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి వెళ్లి చూపించుకోవాలని కోరారు. శరీరంపై రాగి, ఎరుపు రంగు మచ్చలున్నప్పుడు ఆ మచ్చలపై స్పర్శ లేనప్పుడు, నొప్పి తెలియనప్పుడు వెంటనే చికిత్స చేయించుకోవాలన్నారు. వ్యాధి తీవ్రత ఆరు నెలలు లేదా రెండు నెలలు మందులు వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమం జనవరి 30తేదీ నుంచి మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా ఈ నెల 13వ తేదీ వరకు ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చదరం రామ సత్యనారాయణ పాల్గొన్నారు.

శృంగవరంలో తీర్థమహోత్సవాలు

కె.కోటపాడు, న్యూస్‌లీడర్:
మండలంలో నేడు మర్రివలస గ్రామంలో దుర్గాంబ తీర్థమహోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉదయం 5గంటలనుండి అమ్మవారికి ధూప,దీప నైవేద్యములు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు మొక్కులు తీర్చుకునేందుకు పలు గ్రామాల నుండి వచ్చిన భక్తులు బారులు తీరారు. ఈ తీర్థమహోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలో పలు క్రీడాపోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటుచేశారు. అలాగే శృంగవరం గ్రామంలో ఆదివారం అభయాంజనేయస్వామి, శ్రీరామభక్తుడుతీర్థంలు ఘనంగా నిర్వహించారు. ఈమూడు తీర్థమహోత్సవాలు సందర్భంగా ఉదయం నుంచి శ్రీరామ అభయాంజనేయస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. పూజల్లోను,అన్నసమారాధనల్లోనూ కొత్తభూమి, మర్రివలస, గొట్లాం, పాతవలస తదితర గ్రామాల భక్తులు పాల్గొన్నారు. శ్రీరామ అభయాంజనేయస్వామి వారిని దర్శించుకున్నవారిలో సర్పంచ్ సిరపరపు నాయుడుబాబు, తెలుగుదేశంపార్టీ బీసీసెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొట్టాన ఈశ్వరరావు తదితర్లు ఉన్నారు. సాయంత్రం 4గంటలకు నుండి బాలనాగమ్మ, సీతారామకల్యాణం బుర్రకథలు, డాన్స్‌బేబీడాన్స్, డాన్స్‌మస్తీ తదితర వినోద కార్యక్రమాలు ప్రదర్శించారు.



ఆంజనేయస్వామివారిని దర్శించుకున్న భక్తులు